రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
పాట్టిమర్రి కట్టు కాలువను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 4

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

ఆంధ్రాయూనివర్సిటీ దూరవిద్యా డైరెక్టర్ విజయ మోహన్ కి మోడరన్ ప్రజాహిత పురస్కారం 5

సూర్యాపేట | బుధవారం | 17-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 143 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## కేంద్ర బడ్జెట్ కార్యక్రమాలు షురూ

### హల్వా తయారీలో పాల్గొన్న నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,జూలై16(( నిజం చెపుతాం న్యూస్ )

ఏటా కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టేందుకు ముందు జరిగే హల్వా వేడుక నేడు జరిగింది. కేంద్ర బడ్జెట్ 2024 రూపకల్పన ఆఖరు దశకు రావడంతో ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని బడ్జెట్ ప్రెస్ వద్ద హల్వా వేడుకను ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్వహించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు సహాయ మంత్రి పంకజ్ చౌధురి ఈ వేడుకలో పాల్గొన్నారు. కేంద్ర బ్జడెట్ 2024ను జూలై 23న ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. గత మూడు కేంద్ర బడ్జెట్ ల తరహాలోనే ఈసారి ప్రవేశపెట్టబోతున్న మధ్యంతర బడ్జెట్ 2024ను కూడా పేపర్ లెస్ గానే ప్రవేశపెట్టనున్నారు.

➤ మిగతా 2వ పేజిలో..

## సమస్యలను పార్లమెంటులో లేవనెత్తుతాం

- వివిధ శాఖలకు చెందిన 31అంశాలు పెండింగ్
- భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై16( నిజం చెపుతాం న్యూస్ )తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి వివిధ శాఖలకు చెందిన 31అంశాలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇటీవల ఢిల్లీ

➤ మిగతా 2వ పేజిలో..

# పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణమాఫీ

- ఈ నెల18న రూ.లక్ష లోపు రుణాలకు ముందు చెల్లింపు
- రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు ఆదేశాలు
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి




హైదరాబాద్,జూలై16 ( నిజం చెపుతాం న్యూస్ )

పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడించారు. కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఎల్లుండి సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ల సమావేశంలో రుణమాఫీ మార్గదర్శకాలపై సీఎం వివరించారు. రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాల ను విడుదల చేసింది. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం జీవో ఆర్టీ నంబరు 567 ఉత్తర్వులు జారీ చేసింది. ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయనుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డు(ఆహారభద్రత కార్డు)ను ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. అయితే తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్టు ప్రకటించటంతో విపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు నిబంధనపై సీఎం స్పష్టత ఇచ్చారు. రూ.2లక్షల రుణమాఫీకి సంబంధించి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది.. కొన్ని వివరణాత్మక అంశాలతో రుణమాఫీ చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించింది.. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించి.

## ఉచిత ఇసుకలో వేలు పెట్టొద్దు

### చెడ్డపేరు తేవద్దు..తెచ్చుకోవద్దు

### మంత్రులకు సిఎం చంద్రబాబు సూచన




అమరావతి,జూలై16నిజం చెపుతాం న్యూస్ )

ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయి. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నాం. డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉంది. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం. నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు.

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత బిఆర్‌ఎస్‌కు లేదు

- కొందరు ప్రోటోకాల్ లేకుండా బతకలేక పోతున్నారు
- పార్టీలు మారడం అన్నది చాలా కామన్
- కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య



## బాలిక హత్య కేసులో సంచలన విషయాలు

- శవాన్ని రాయికట్టి నదిలో పడేసినట్లు గుర్తింపు
- బాలురు సాయం అందించిన తల్లిదండ్రులు
- నంద్యాల ఎస్పీ ఆదిరాజ్ సింగ్ వెల్లడి

నంద్యాల,జూలై16(నిజం చెపుతాం న్యూస్ )

ఏపీలో సంచలనం రేపిన బాలిక సామూహిక హత్యాచారం ఘటనపై పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో 8 ఏళ్ల బాలికపై ముగ్గురు మైనర్ బాలురు అఘాయిత్యానికి పాల్పడి హత్య చేయడం తెలిసిందే. బాలురు సెల్‌ఫోన్లో అశ్లీల వీడియోలు చూసేవారని, ఈ క్రమంలో అఘాయిత్యం చేసి ఉంటారని నంద్యాల ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, మాజీ ఎస్పీ రఘువీరా రెడ్డి తెలిపారు. చాక్లెట్ ఇచ్చి బయటకు తీసుకెళ్లి బాలికపై మైనర్ బాలురు లైంగిక దాడికి పాల్పడి దారుణం చేసినట్లు వెల్లడించారు. మొదట బాలిక మృతదేహాన్ని ఆ బాలుర తండ్రి మరొకరి సాయంతో గడ్డిలో పెట్టి వనమలపాడుకు బైకు మీద తీసుకెళ్లారు... అక్కడి నుంచి పుట్టిలో తీసుకెళ్లి బాలిక మృతదేహానికి రాయి కట్టి కృష్ణా నదిలో పడేశారని సంచలన విషయాలు వెల్లడించారు. పిల్లలు కేసుల్లో ఇరుక్కుంటారని అఘాయిత్యానికి పాల్పడిన ఓ బాలుడి తండ్రి, పెదనాన్న బాలిక డెడ్ బాడీని మాయం చేశారు. వారిని కేసులో ఏ4, ఏ5గా చేర్చనున్నారు. ముచ్చుమర్రి బాలిక కేసు ఇంకా విచారణ దశలోనే ఉందని, మృతదేహం కోసం అన్ని ప్రయత్నాలు చేశామన్నారు. సాక్ష్యాలు సేకరించిన తరువాత కేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మొదట బాలిక మిస్సింగ్ 69/21 సెక్షన్ నుంచి 70/2, 103/1, 238ఏ గా కేసును మార్చినట్లు నంద్యాల ఎస్పీ మంగళవారం మీడియాకు తెలిపారు. పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. మొదట బాలిక మిస్సింగ్ కేసు నమోదు

➤ మిగతా 2వ పేజిలో..

## ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

### ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ: రాజ్‌నాథ్



శ్రీనగర్,జూలై16(నిజం చెపుతాం న్యూస్ )

జమ్మూ-కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు స్వేచ్ఛ ఇస్తున్నట్టు ఆర్మీ చీఫ్‌కు రక్షణమంత్రి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌కు సంబంధించి దోడాలో పరిస్థితులు, కొనసాగుతున్న ఆపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు.కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున సాయుధ ఉగ్రవాదులతో భారత ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేశారు. అయితే ఈ ఆపరేషన్‌లో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు అసువులు బాశారు. పలువురికి గాయాలు అయినట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైంది. అయితే ఉగ్రవాదులు దొంగదెబ్బ తీయడంతో నలుగురు జవాన్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. జమ్మూ ప్రాంతంలో ఇటీవల జరిగి రెండో అతిపెద్ద దాడి ఇదేనని అధికారులు చెబుతున్నారు. గతవారం కథువాలో ఐదుగురు సైనికులు మరణించారని, ఆ తర్వాత ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ అని చెప్పారు. కాగా జమ్మూ ప్రాంతంలో తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ఆర్మీని కోరారు. దీంతో బలగాలు రంగంలోకి దిగి జల్లెడ పడుతూ ఉగ్రమూకలను ఏరివేస్తున్నాయి.



## రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా జేమ్స్ డేవిడ్ వాన్స్

అధికారికంగా ప్రకటించిన అధ్యక్ష అబ్యర్థి ట్రంప్

వాన్స్ భార్య ఉషా చిలుకూరి..ఎపి మూలాలనున్న వ్యక్తి

వాషింగ్టన్,జూలై16(నిజం చెపుతాం న్యూస్ )

అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్‌లో జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరును రిపబ్లికన్ పార్టీ అధికారికంగా ఖరారు చేసింది. మిల్వాకీలో సోమవారం జరిగిన సదస్సులో ట్రంప్‌కు నామినేషన్‌ను కూడా అందజేసింది. దీంతో ట్రంప్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా అత్యంత విధేయుడైన జేమ్స్ డేవిడ్ వాన్స్ పేరును ప్రకటించారు. కాగా

డేవిడ్ వాన్స్ భార్య భారతీయ-అమెరికన్. ఆమె పేరు ఉషా చిలుకూరి వాన్స్. ఆమె మూలాలు మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నాయి. ఆమె తల్లిదండ్రులు భారతీయ వలసదారులుగా శాన్ ఫ్రాన్సిస్కోలో స్థిరపడ్డారు. ఉషా 1986లో పుట్టారు. ఆమె ఉన్నత విద్య అభ్యసించారు. ప్రస్తుతం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఒక ప్రతిష్టాత్మక సంస్థలో కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. న్యూయార్క్ టైమ్స్ ప్రకారం.. ఆమె యేల్ విశ్వవిద్యాలయం నుంచి హిస్టరీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని పొందారు. ఉషా వాన్స్ వృత్తిపరంగా కూడా మంచి ట్రాక్ రికార్డును కలిగివున్నారు. న్యాయవాదిగా నామినేట్ అవ్వడానికి ముందు ఆమె సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జాన్ రాబర్ట్స్, బ్రెట్ కవనాగ్ వద్ద సహాయకురాలిగా పనిచేశారు.

# వైద్యశాలలో పండ్లు పంపిణి చేసిన కాళింగరాజు



వినుకొండ రూరల్ జూలై 16 (నిజం చెపుతాం ప్రతినిధి) వినుకొండ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మరియు శాసనసభ్యులు జీవి ఆంజనేయులు జన్మదినం వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు గుంజికాలింగరాజు ఆధ్వర్యంలో హాస్పటల్ నందు రోగులకు కాయలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా జరుపు కొనే పండుగ తొలి ఏకాదశి పర్వదినం మన వినుకొండ నియోజకవర్గం ప్రజలకు ఎంతో ఇష్టమైన పండుగని అలానే ఈ సందర్భంగా మూడవసారి దిగ్విజయంగా 30 వేల పై మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే జీవి ఆంజనేయులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వడ్డెర సంఘం నాయకులు సెక్రెటరీ పల్లపు పున్నయ్య, వినుకొండ ఇందిరానగర్ వడ్డెర సంఘం అధ్యక్షులు చల్ల కుమార్, వల్లెపు సుబ్బారావు, గుంజి వెంకటేశ్వర్లు, ఎస్ నరసింహారావు పల్లపు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణమాఫీ

➤ మొదటి పేజి తరువాయి

నోడల్ అధికారి నేతృత్వంలో రూ.2లక్షల రుణమాఫీ అర్హులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించింది. రేషన్ కార్డు ప్రమాణికంగా ముందుగా స్వల్పకాలిక రుణాలను మాఫీ చేస్తామని చెప్పింది.. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే..రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ .. ఇటు బీజేపీ .. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి.. రుణమాఫీ మార్గదర్శకాలతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తే.. రేషన్ కార్డు ప్రామాణికతపై ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొడుతున్నాయని.. అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. జూలై 18న సాయంత్రంలోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి.. అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడిచింది. ఇదిలావుంటే రుణమాఫీ మార్గదర్శకాలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఆంక్షల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని.. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం సరికాదంటూ పేర్కొన్నారు. రేషన్ కార్డ్ తప్పనిసరి నిబంధనతో రైతులకు అన్యాయం జరుగుతుందని.. బీఆర్ఎస్ హయాంలో ఆంక్షల్లేకుండానే రుణమాఫీ చేసినట్లు తెలిపారు. షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. పీఎం కిసాన్ నిబంధనలు వర్తింపుతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ రూల్స్‌తో సగం మంది రైతులకే మాఫీ జరుగుతుందన్నారు. రైతుల సంఖ్యను కుదించడమే..ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు అన్నారు.

# కేంద్ర బడ్జెట్ కార్యక్రమాలు షురూ

➤ మొదటి పేజి తరువాయి

అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు, వార్షిక ఆర్థిక నివేదిక, డిమాండ్ గ్రాంట్స్, ÷నాన్స్ బిల్స్ వంటి అన్ని 'యూనియన్ బ్జడెట్ మొబైల్ యాప్'లో చాలా సులభంగా వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. సాధారణ ప్రజలకు కూడా ఈ యాప్ ద్వారా బ్జడెట్ చూసే వీలుంటుంది. ఇంగ్లీష్, హిందీలో ఉన్న ఈ యాప్‌ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వెబ్ పోర్టల్ నుంచి కూడా యాప్ డౌన్ లోడ్ చేసుకునే వీలుంది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

## సిఎం రేవంత్‌తో భూపేశ్ భగేల్ భేటీ

హైదరాబాద్,జూలై16 నిజం చెపుతాం న్యూస్ )

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నేత, ఛత్తీస్ గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇరువురు నేతలు పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా రైతురుణమాఫీపై సిఎం రేవంత్ రెడ్డి మాజీ సిఎం భగేల్‌కు వివరించినట్లు తెలుస్తోంది. అలాగే చత్తీగడ్‌లో ధాన్యం సేకరణ, రైతులకు సాయం తదితర అంశాలను అడగి తెలుసుకున్నట్లు సమాచారం.

# మహిళలు వ్యాపార దిగ్గజాలు కావాలి



పార్వతీపురం, జూలై 16(నిజం చెపుతాం ప్రతినిధి) : స్వయం సహాయక సంఘాల్లో గల మహిళలు వ్యాపార దిగ్గజాలు కావాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ అన్నారు. జిల్లా మహిళా సమాఖ్య 22వ సర్వసభ్య సమావేశం మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు వ్యాపారరీత్యా మరింత అభివృద్ధి సాధించడమే కాకుండా జిల్లాకు ఒక గుర్తింపును తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రతి వస్తువును మహిళా సంఘాలు మార్కెట్ చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుతం మహిళలు ఆర్జిస్తున్న లాభాలు రెండింతలు పెరగాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలు సివిల్ పనుల కాంట్రాక్టుల్లో సైతం ప్రవేశం చేయవచ్చని సూచించారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రవేశించే శక్తియుక్తులు ఉన్నాయని వాటిని గ్రహించాలని ఆయన సూచించారు సమాజాన్ని మహిళలే నడిపిస్తున్నారని, స్వయం సహాయక సంఘ సభ్యులు బ్యాంకులకు దీటుగా వ్యవహారాలను నడిపిస్తున్నారని ఆయన కితాబ్బి ఇచ్చారు. తాము నిర్వహిస్తున్న వ్యాపార కార్యకలాపాలను సైతం అద్భుతంగా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, ప్రతి ఒక్కరూ ఆర్థిక సుస్థిరత సాధించాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు సంఘాలుగా, వ్యక్తిగతంగా ఆర్థికంగా బలోపేతం కావలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్, కోళ్ల పెంపకం, కూరగాయల పెంపకం, డ్రాగన్ ఫ్రూట్ పెంపకం వంటి వ్యవసాయ కార్యకలాపాలతో పాటు ఊదొత్తుల తయారీ, టైలరింగ్ బ్యూటీషియన్ వంటి వ్యవసాయేతర రంగాల్లోనూ అందె వేసిన చేయిగా ఎదగవచ్చని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాల ద్వారా పెట్టుబడులు పెట్టవచ్చని తద్వారా మంచి లాభాలు సాధించవచ్చని సూచించారు. ప్రతి మహిళ ఏడాదికి కనీసం రెండు మూడు లక్షల రూపాయల ఆదాయం ఆర్జించాలని అన్నారు. సభ్యులుగా లేని వారికి కూడా అవగాహన కల్పించి ఆర్థిక ఉన్నతికి పాటుపడాలని చెప్పారు.

## సామాజిక బాధ్యత వహించాలి

సమాజంలో వివిధ రంగాల్లో సమష్టిగా కృషి చేయడం వల్ల సమాజంలోని అనర్థాలను పారదోలవచ్చని కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. ఇందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులు సామాజిక బాధ్యతతో పనిచేసి సహకరించాలని సూచించారు. బాల్యవివాహాలు ఎక్కడ జరగకుండా చూడాలని కోరారు. 18 సంవత్సరాల లోపు వయస్సులో గర్భం దాల్చడం వలన అనేక అనర్థాలు సంభవిస్తాయని, అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. జిల్లాలో రక్తహీనత కనిపిస్తుందని దీనిని పారదోలాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రామంలో గర్భిణీ స్త్రీని గ్రామంలోని మహిళలు దత్తత తీసుకోవాలని తద్వారా ఆమెను నిరంతరం పర్యవేక్షణ చేసి రక్తహీనత లేకుండా చేయడం మాత్రమే కాకుండా పౌష్టికాహారం, ఆరోగ్యం వంటి అంశాలను పరిశీలించవచ్చని చెప్పారు. ప్రతి మహిళ ఆసుపత్రిలో మాత్రమే ప్రసవం కావడానికి ప్రతి ఒక్కరు దోహదం చేయాలని అన్నారు. ముగ్గురు, నలుగురు పిల్లలను కనడం కూడా కొన్ని ప్రాంతాల్లో చూస్తున్నామని, అటువంటి పరిస్థితులపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పిల్లల్ని చదివించాలని సూచించారు. గ్రామంలో ఆహ్లాదకర వాతావరణం ఉండాలని అందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీనికి అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక హత్య హత్య కేసులో సంచలన విషయాలు

➤ మొదటి పేజి తరువాయి

చేయగా, అనంతరం కేసును అత్యాచారం, హత్య సెక్షన్లు జత చేసినట్లు ఆయన వెల్లడించారు. బాలికలు, యువతులు, మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండేందుకు తరచూ కౌన్సెలింగ్ ఇస్తున్నాం, చట్టాలపై అవగాహనా కల్పిస్తున్నా ఇలాంటివి జరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాలిక మిస్సింగ్ ఫిర్యాదు వచ్చిన వెంటనే యాక్షన్ తీసుకుని గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆడుకుంటున్న ఓ చిన్నారి చెప్పిన సమాచారంతో దర్యాప్తు ముమ్మరం చేసి ముగ్గురు మైనర్ బాలుర్ని గుర్తించినట్లు చెప్పారు. నంద్యాల జిల్లాలోని పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో కొన్ని రోజుల కిందట ముగ్గురు బాలురు ఓ 8 ఎనిమిదేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి, అత్యాచారం చేశారు. విషయం ఎవరికైనా చెబుతుందని బాలికను హత్య చేశారు బాలురు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన ముగ్గురు 14 నుంచి 16 ఏళ్ల వయసున్న ముగ్గురు బాలురను

అదుపులోకి తీసుకున్నారు. రోజులు గడుస్తున్నా, బాలిక మృతదేహం లభ్యం కావడం లేదు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, గజ ఈతగాళ్లు రోజుల తరబడి కృష్ణా నదిలో వెతికినా ప్రయోజనం లేకపోయింది. పోలీసులు బాలురు చెప్పిన చోట తవ్వి చూసినా బాలిక డెడ్ బాడీ దొరకలేదు. మరోసారి విచారించగా శవాన్ని నదిలో పడేశామని చెప్పగా ఆకోణంలో విచారణ చేపట్టి, గజ ఈతగాళ్లు కాలువలో గాలించినా డెడ్ బాడీ దొరకలేదు. తల్లిదండ్రులు పనుల్లో బిజీగా ఉండటం, ఇద్దరి పర్యవేక్షణ లేకపోవడం, కొందరు తల్లిదండ్రులు కూలీ పనికి వెళ్తూ పిల్లల్ని గ్రాండ్ పేరెంట్స్ వద్ద వదిలి వెళు న్నారు. పిల్లలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, కొందరి ఇళ్లల్లో తాగడం లాంటి పెద్దల వ్యసనాల కారణంగా బాలురు, యువత లైంగిక దాడులకు పాల్పడే అవకాశం ఉందన్నారు.

# ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

- కొందరు ప్రోటోకాల్ లేకుండా బతకలేక పోతున్నారు
- పార్టీలు మారడం అన్నది చాలా కామన్
- కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,జూలై16( నిజం చెపుతాం న్యూస్ )

బీఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి సబితారెడ్డికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చామని.. ఆమెకు గౌరవం ఇవ్వకపోతే అడగాలని.. మర్యాద లోపం ఉంటే తప్పు పట్టాలని అన్నారు. మల్కాజ్‌గిరి ఈటల కార్యక్రమానికి వెళ్లకుండా ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమానికి ఈటల తెరలేపారని చెప్పారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రోటోకాల్ లేకుండా కొందరు బతకలేకపోతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టెన్షన్ లేకుండా పని చేస్తున్నామని సెక్రటేరియట్ ఉద్యోగులు చెబుతున్నారని అన్నారు. పదేళ్లలో రేషన్ కార్డే దిక్కు లేదని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చానని కాలర్ ఎగరేసి చెప్పగలరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చాకే రేషన్ కార్డులు ఇస్తున్నాం. పార్టీలు మారడం కామన్. ఇది సీరియస్ మ్యాటర్ కాదు. పాలిటిక్స్‌లో రాజకీయ పార్టీలు అత్తగారిల్లు, తల్లి గారిల్లు లాగా అయిపోయాయి. ఎమ్మెల్యేలు పార్టీ మారడాన్ని ప్రజలు కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. పార్టీ మార్పుపై మాట్లాడడం అవసరమే లేదు.

# సమస్యలను పార్లమెంటులో లేవనెత్తుతాం

➤ మొదటి పేజి తరువాయి

పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో మాట్లాడారని ఎంపీ చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చేతగాని తనం వల్లే ఇప్పటివరకూ సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలుగా పార్లమెంట్‌లో రాష్ట్ర సమస్యలపై గళమెత్తుతామని ఆయన చెప్పుకొచ్చారు. బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలు కూడా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. 'బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ సమస్య చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది. విభజన హామీల్లో మొదటగా ఇచ్చిన హామీ ఇది. తెలంగాణకు సైనిక్ స్కూల్ కేటాయించాలి. వరంగల్, కరీంనగర్‌లను స్మార్ట్ సిటీలుగా చేస్తామని కేంద్రం ప్రకటించింది, కానీ ఆ విషయాన్ని కన్ఫార్మ్ చేయడం లేదు. వెనకబడిన జిల్లాలకు స్పెషల్ అలవెన్స్ కింద రూ.450కోట్లు కేటాయిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ఆ నిధులను తెలంగాణకు ఇవ్వాలి. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ అంశాన్ని కూడా పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలని కేంద్రం చూస్తోంది. దాన్ని అడ్డుకుంటాం. హైదరాబాద్‌లో ఎ÷ఎఖీ ఏర్పాటు చేయాలి. దీని కోసం 49వేల ఎకరాల భూమి ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి చెప్పింది. భువనగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాష్ట్రంలో ఎఎఓఏర్పాటు చేయాలి. గత ఆరు నెలలుగా తెలంగాణలో స్వేచ్ఛ పాలన సాగుతోంది. మేము ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం' అని అన్నారు. రుణమాఫీపై విపక్షాలు విమర్శలు చేస్తున్నారని, నిజమైన రైతుకి మాత్రమే మాఫీ అందించేందుకు కొన్ని షరతులు పెట్టినట్లు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గుండు సున్నాగా మారుతోందని ఎద్దేవా చేశారు. బీజేపీ వాళ్లు కూడా ఇతర రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులు కట్టబెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా వారంతటికి వారే వచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలను బెదిరించి పార్టీలో చేర్చుకున్నట్లు గులాబీ నేతలు ఆరోపిస్తున్నారు. దానికి సంబంధించిన ఆధారాలు ఉంటే చూపించాలి. ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ పూర్తిగా సహకరించిందని ఎంపీ కిరణ్ కుమార్ ఆరోపించారు.

# ఉచిత ఇసుకలో వేలు పెట్టొద్దు

➤ మొదటి పేజి తరువాయి

లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలన్నారు. శాఖల సంబంధిత అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలి. మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్తున్నాం. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ

సమావేశాలు ఉంటాయి. పంటలబీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసిందని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఛైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశంనాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు.

## కార్మికులతో కలసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 16 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి లి .. లినేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పట్టణ పారిశుధ్య స్వచ్ఛంద కార్యక్రమం 5వ రోజు పట్టణంలోని వినోబా నగర్ 38వ వార్డ్ లో పాల్గొని పారిశుధ్య కార్మికులతో కలసి అల్పాహారం చేశారు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కార్మికులతో కలసి మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయవంతం చేసిన ప్రతిఒక్క పారిశుధ్య కార్మికుడికి మా ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.. మీరు ఇలాగే బాధ్యతగా ప్రజలకోసం, మన పట్టణ పరిశుభ్రత కోసం పనిచేస్తే ప్రజలు మరియు మేము ఎల్లపుడూ మీకు తోడుగా ఉంటామని అన్నారు.... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

## నల్లగొండ జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా పసుపులేటి కృష్ణ ఏకగ్రీవ ఎన్నిక.



తిరుమలగిరి (సాగర్ )జూలై 16 (నిజం చెప్తాం న్యూస్)

నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగినజిల్లా ఫోటోగ్రాఫర్ల నామినేషన్ల కార్యక్రమంలో పసుపులేటి కృష్ణ ప్యానల్కు ఎదురుగా ఒక నామినేషన్ రా నందున సాయంత్రం 6 గంటలకు జిల్లా ఎన్నికల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల కమిటి చైర్మన్ గా మద్రి ఎలియాస్, రాష్ట్ర గౌరవ సలహాదారులు పున్న రామకృష్ణ, వేణు మాధవ్ జయరాములు, గుమ్మడవెల్లి శ్రీను, అస్లాం,బయ్యాన్న ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎలక్షన్లలో నియమితకాల పరిధిలో ఎవరు రానందున ఏకగ్రీవంగా ప్రకటించారు. పసుపులేటి కృష్ణ ప్యానల్ లో అధ్యక్షులుగా పసుపులేటి కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా గుత్తా మోహన్ రెడ్డి, కోశాధికారి గా మేదరిభాస్కర్, నల్గొండ నుండి ఫోటోగ్రాఫర్లు అత్యధికంగా పాల్గొని నామినేషన్ వేశారు. జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ,కోశాధికారి సంజీవ్, ప్రతిపాదకులుగా మిర్యాలగూడ అధ్యక్షులు గంధం నాగరాజు, నిడమానూరు అధ్యక్షులు జానయ్యా, ఉమ్మడి అనుముల మండల అధ్యక్షులు నడ్డి మల్లేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లాలోని మండల అధ్యక్షులు, సభ్యులు, సభ్యత్వం ఉన్న సభ్యులు,జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీదేవి , విజయలక్ష్మి మహిళ ఫోటోగ్రాఫర్లు పాల్గొని విజయవంతం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



జులై 16 నకిరేకల్ ( నిజం చెప్తాం )అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అన్నారు మంగళవారం నాడు పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియెజకవర్గ పరిధిలోని 72 మందికి 22,లక్షల 84 వేల,500 వందల రూపాయలు సీఎం సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే వేముల వీరేశం గారు లబ్ధిదారులకు అందజేశారు..ఈ కార్యక్రమంలో %ూజజ% మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, నకిరేకల్ %ూూజూ% చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల అధ్యక్షులు, ఆయ గ్రామాల్ల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## టి ఎస్ సి వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్ ని నియమించిన హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ



నారాయణపురం జూలై 16(నిజం చెపుతాం):తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెండ్ ఎంపీ అభ్యర్థి, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు ద్వారా అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కుర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలందరూ అనేక చట్టాల మీద ఆర్టిఏ చట్టాన్ని ఉపయోగించి సమాచారాన్ని సేకరించి గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ నిధులు అందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్యక రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సూర్యాపేట జిల్లాకు చెందిన ముషాం చంద్రశేఖర్ ని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చంద్రశేఖర్ మాట్లాడుతూ నా శక్తి వంచన లేకుండా ఈ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నాకు ఈ బాధితులు అప్పచెప్పిన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి కుర్మ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు కొలను ఈశ్వర్,చైతన్య, వీరస్వామి,జగన్,నరసింహ రవి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్ కాలువ రీఅలైట్మెంట్ కోసం ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు..



తుర్కపల్లి, జులై 17(నిజం చెపుతాం) కాలేశ్వరం ప్రాజెక్టులో ప్యాకేజీ నెంబర్ 14 లో భాగంగా ఎం తుర్కపల్లి కెనాల్ నుండి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ మల్కాపురం నుండి చిన్న లక్ష్మాపురం వరకు గతంలో సర్వే చేయడం జరిగింది.కానీ ఆ కెనాల్ గ్రామ రైతులకు ఎంతవరకు ఉపయోగం లేకుండా ఉంది కావున అలైన్మెంట్ మార్చాలని రీ అలైన్మెంట్ కు అవకాశం ఇవ్వాలని గ్రామస్తులు మరియు రైతులతో కలిసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి వినతి పత్రం అందించారు.ఈ విషయంపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోమటి రెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, తాజా మాజా సర్పంచ్ దూబల శ్రీనివాస్ రెడ్డి గ్రామస్థులు తది తరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి



-24 గంటలు వైద్య సేవలు అందించాలి

-సిపిఎం డిమాండ్

వలిగొండ జూలై 16 (నిజం చెపుతాం)

వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు అన్నిటిని భర్తీ చేయాలని 24 గంటలు వైద్య సేవలు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాటలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ మండల కేంద్రమైన వలిగొండ పట్టణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు అవసరం ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని ఖాళీగా ఉన్న రెండు డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో మూడు మొదటి ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని స్వీపర్లు కేవలం ఒక్కరే ఉన్నారని నూతనంగా నిర్మించిన భవనంలో అదనంగా మరొక స్వీపర్ అవసరం ఉందని అదేవిధంగా మేల్ సూపర్వైజర్ ఖాళీగా ఉందని వెంటనే ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం వందలాది మంది ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని నూతనంగా నిర్మించిన భవనంలో ప్రభుత్వం వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సిపిఎం నాయకులు రాధారపు మల్లేశం, వేముల లక్ష్మయ్య, దేశపాక యాదయ్య, పోలేపాక గణేష్, స్థానికులు ఎదురుగట్ల యాదగిరి, పోలేపాక శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పోరుబాట




సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.ఏ.ఇక్బాల్

ఆలేరు జులై 16 (నిజం చెపుతాం)

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న పోరుబాట సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాటమయ్య నగర్ ద్వారకా నగర్ లలో ఇంటింటికి తిరిగి సమస్యలపై అధ్యయనం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ లోని ద్వారకా నగర్ కాటమయ్య బస్తీ కాలనీలలో ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని,వర్షాకాలంలో మురుగు కాలువ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన ఇండ్ల మధ్యన కాళీ ప్లాట్లు మురుగు నీరు నిలిచి దోమలతో అనేక అవస్థలు పడుతున్నారని,అదేవిధంగా ఈ ప్రాంతంలో పలు కాలనీలు ఏర్పడి దాదాపుగా 30 సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు సిసి రోడ్ల నిర్మాణం జరగలేదని మురుగు కాలువలు నిర్మించలేదని దీనివల్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని వర్షాకాలంలో మురుగునీటి వల్ల డెంగ్యూ లాంటి రోగాల బారిన పడి అప్పుల పాలవుతున్నారని అన్నారు.రోజువారీ కూలిలు పనులు చేసుకునే మధ్యతరగతి ప్రజలు నివాసం ఉండడం వలన పాలకవర్గాలు ఈ వీధులను నిర్లక్ష్యం చేస్తున్నారని,రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తుల ఇంటి ముందు మోరీలు వస్తున్నప్పటికీ పేద మద్దతు ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారని, మున్సిపల్ పాలకవర్గం వర్షాకాలంలో విష జ్వరాలు సోకకుండా కనీసం దోమలకు ఫాగింగ్ చేయడం బురద గుంటలపై బ్లీచింగ్ చల్లడం కూడా చేయడం లేదని ప్రజా సమస్యలపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి అదనపు సిబ్బందితో మురికి కాలువలు శుభ్రం చేయడంతో పాటు దోమలకు పిచికారి చేయడం బ్లీచింగ్ చల్లడం లాంటి కనీస పనులైన వారు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్,మురిగాడి అశోక్,మోరి గాడి అంజయ్య,చెన్న రాజేష్,ఘనగాని మల్లేష్,మాదాని నవీన్,ఎండి.మతిన్,ఎండి.ఖలీల్,ఘనగాని రాజు,చెక్క పరశురాములు,రాంచర్ల సిద్ధులు,ఐలి అంజమ్మ,చంద్రకళ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ చేయాలి



ఆలేరు జులై 16 (నిజం చెపుతాం)

రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో పంట రుణమాఫీ చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో మంగళవారం నాడు జాతీయ రహదారిపై కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు రాష్ట్రంలో బడ్జెట్ లేదని అంటున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల పంట రుణమాఫీ చేస్తానని ఇప్పుడు రేషన్ కార్డు ఉండాలని రైతులను ఇబ్బందులకు చేస్తున్నారన్నారు.బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యపరిచి ప్రభుత్వంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జాంగిర్,జిల్లా అధికార ప్రతినిధి,తునికి దశరథ,కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్,పట్టణం మండల ప్రధాన కార్యదర్శులు వడ్డేమాన్ నరేందర్,కళ్లెం రాజు,అంకిరెడ్డి శీను,కార్యదర్శులు సుంకరి సృజన్,రమణ,కిషోర్ మోర్చా మండల అధ్యక్షులు ఆంజనేయులు కిషోర్ మోర్చా జిల్లా కార్యదర్శిలు సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు రాజు,మురళి సందీప్ మాస పేట రాజు,వడ్డేపల్లి కిషన్, మధు, పత్తి రాములు,కట్ట అమరేందర్ రెడ్డి రాజిరెడ్డి,మల్లేష్ పాల్గొన్నారు.

## రాచకొండ ఫిలిం సిటీ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ

సంస్థాన్ నారాయణపురం జూలై 16(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం రాచకొండను ఫిలిం సిటీగా ఏర్పాటు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ కి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజు ఏలిన కొండ- రాచకొండ కొండను ఫిలిం సిటీ గా చేయటం చాలా సంతోషం ఒకప్పుడు రాచరిక పాలనకు కేంద్ర బిందువైన కొండలు రాచకొండలు ఈ గుట్టలు నల్లగొండ రంగారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతాలలో వేలాది ఎకరాలలో విస్తరించి ఉన్నాయి.రాచకొండల్లో పచ్చగా కనిపించే గుట్టలు అరకులోయను మించిన అందాలు కలిగి ఉన్నాయి,ఎత్తైన కొండలు గుట్టలు ప్రాచీన దేవాలయాలు అద్భుతమైన శిలా కళా సంపద కనులకు కనువిందు చేసే విధముగా ప్రకృతి అందాలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోపరాజుపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బాట



వలిగొండ జూలై 16 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని గోపరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని వెలువర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల వయసున్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి, వారికి ఆహ్లాదకర వాతావరణంలో పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడి కేంద్రంలో చేర్పించి వారి ఆరోగ్యం ,విద్యపై దృష్టి సారించాలని కోరారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపరాజుపల్లి అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ, చిత్తాపురం అంగన్వాడి టీచర్ ఆర్ మంజుల, ముద్దాపురం అంగన్వాడి టీచర్ పి సునిత, ఆశా వర్కర్లు కవిత, నీరజ ఆయా దేవేంద్ర, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మునుగోడు నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా బండారు యాదయ్య (బొబ్బిలి)



మునుగోడు జులై 16 (నిజం చెబుతాం): బిజెపి మునుగోడు నియోజకవర్గ ప్రచార కార్యదర్శి గా మునుగోడు మండలలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన బండారు యాదయ్య ( బొబ్బిలి ) కి నియామక పత్రం అందజేశాన బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నాకు బిజెపి నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి గంగిడి మనోహర్ రెడ్డికి నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ దళిత మోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

## భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం



విద్యార్థినీ విద్యార్థులు మీ ఇంటి వద్ద ఉన్నా ఖాళీ స్థలంలో మొక్కలు నాటి వృక్ష సంపదని పెంచాలి. కాలుష్యాన్ని నిర్మూలించాలి

ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 16(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు, చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో వన మహోత్సవం సంధర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వా జూనియర్ కళాశాలలో మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాలన్ని నిర్వచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి శాసనసభ్యులు కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులకు తెలిపారు. అంతేకాకుండా ఇది మన జీవిత కాలం ఒక పండుగ లాగా అందరూ భావించి రాష్ట్ర ప్రభుత్వం ఈ వన మహోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. మొక్కలు నాటడం వల్ల ప్రజా ఆరోగ్యానికి అభివృద్ధి కలుగుతుంది భువనగిరి ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో పచ్చని చెట్లతో సశశ్యామైన మంచి వాతావరణం ఉంటుంది. పర్యావరణాన్ని నివారించవచ్చు విద్యార్థి విద్యార్థినీలు అందరూ కూడా మీ యొక్క ఇంటి దగ్గర ఖాళీ స్థలంలో మొక్కలు నాటి వృక్ష సంపదను పెంచాలని తెలిపారు. అనంతరం కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ గ్రౌండ్ ప్రాంగణం చుట్టూ చెట్లను నాటించడం జరుగుతుంది.ఈ యొక్క చెట్లను ప్రతి ఒక్క చెట్టుని ఒక వృక్షం కావాలంటే బాధ్యతగా వాటిని కాపాడుకోవడం జరుగుతుంది అందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రౌండ్ చుట్టూ నాటిన చెట్లను విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్క చెట్టుని వారి పేరు రాసి వాటిని ప్రతిరోజు ఆ చెట్లకు నీరు పోసి ఆ మొక్కలను రక్షించే విధంగా బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు, భువనగిరి మున్సిపాలిటీ కౌన్సిలర్లు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్,జులై16 (నిజంచెపుతాం):



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ మరియు మండల శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేష్ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్ బస్టాండ్ కూడలిలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగౌని శంకర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల ముందు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని, ఎన్నికల తర్వాత 2 లక్షల రుణమాఫీకి అనేక కొర్రీలు పెట్టడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలే నాగరాజు,గుజ్జుల సురేందర్ రెడ్డి, పాలకూరల జంగయ్య గౌడ్,ముత్యాల భూపాల్ రెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్,ఉడుగు వెంకటేశం గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,కట్ట కృష్ణ,రాధారపు సత్తయ్య,మిరియాల రవి,వనం ధనంజయ, కడారి ఐలయ్య,లగోని పాండు గౌడ్,తేలుకుంట్ల శ్రీధర్,దిండు భాస్కర్, కంచర్ల వెంకట్ రెడ్డి, పోలోజు భాస్కర్, కడవేరు పాండు, మునగాల అమరేందర్ రెడ్డి,పర్ని శ్రీనివాసరెడ్డి,కాయితి ముత్యాలు,వనం సత్యనారాయణ, అమృతం దశరథ,గోశిక నరహరి,బొలెమోని శ్రీశైలం,బడుగు ధనుంజయ,ఇటికాల దామోదర్ రెడ్డి,మునగాల జైపాల్ రెడ్డి,కందగట్ల నర్సిరెడ్డి,వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ సివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూశం చంద్రశేఖర్ ను నియమించిన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు నర్రి స్వామి కురుమ

చౌటుప్పల్,జులై16 (నిజం చెపుతాం):

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెండ్ ఎంపీ అభ్యర్థి, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు ద్వారా అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కుర్మ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలందరూ అనేక చట్టాల మీద ఆర్టిఏ చట్టాన్ని ఉపయోగించి సమాచారాన్ని సేకరించి గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ నిధులు అందే విధంగా కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్యక రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సూర్యాపేట జిల్లాకు చెందిన ముషాం చంద్రశేఖర్ ని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చంద్రశేఖర్ మాట్లాడుతూ నా శక్తి వంచన లేకుండా ఈ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు నాకు ఈ బాధితులు అప్పచెప్పిన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి కుర్మ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు కొలను ఈశ్వర్,చైతన్య, వీరస్వామి,జగన్, నరసింహ,రవి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం

నిద్రావస్థలో ప్రభుత్వ అధికారులు

చింతపల్లి . జులై 16 నిజం చెపుతాం.



ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోయి ప్రత్యేక అధికారులకు దర్శనమిస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అందులో భాగంగానే చింతపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గత మూడు నెలల నుండి ఏ ఒక్క అధికారి కూడా ఆ కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడంతో డ్రైనేజీలన్నీ కూడుకుపోయి వర్షాకాలంలో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోవడంతో దోమలు చేరి కాలనీ వాసులు విష జ్వరాలకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొంది. చింతపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పూడిపోయిన మోరీలు,12 వ వార్డులో వీధి దీపాలు వెలుగక, చింతపల్లి పాత గ్రామంలో ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏరియాలో రోజువారి వాడుకునే నీరు రాక రెండు రోజులకు ఒకసారి వచ్చే మిషన్ భగీరథ వాటర్ తో కాలం వెళ్లబుచ్చుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బీసీ కాలనీలోని ఆదర్శ పాఠశాలకు వెళ్లే దారిలో మురుగు కాలువలు పూడిపోయి ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచి చెత్తాచెదారంతో దుర్గంధం వెదజల్లి చెడువాసనతో ముక్కుపుటలు అదిరిపోతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. వర్షాకాలం గనుక దోమల,ఈగల బెడద పెరిగిపోయి మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రభలుతున్నాయని స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని పంచాయతీ సెక్రెటరీకి పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడం హాస్యాస్పదమని బీసీ కాలనీ ప్రజలు వాపోతున్నారు. మోడల్ స్కూల్ ముందు రెండు చోట్ల మోరీల నుండి వచ్చే మురుగునీరు వెళ్లకుండా చెత్తాచెదారం మట్టితో కూరుకుపోయి ఇరువైపులా ఉన్న మోరీలు స్తంభించాయి. కాలువలోని మట్టితీస్తేనే మురుగునీరు సాఫీగా వెళుతుంది. వర్షం వచ్చినప్పుడు కాలువలోని మురుగునీరు రోడ్డుమీదకు వచ్చి డబుల్ బెడ్ రూమ్ లో నివసిస్తున్న ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మురుగునీరు, వర్షపు నీరు వెంట వెంటనే వెళ్లిపోయేట్లు ఏర్పాటు చేయాల్సిన సంబంధిత అధికారులు, సిబ్బంది మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీంతో ఒక మోస్తరువర్షాలు కురిస్తే దారుణ పరిస్థితులు పొంచి ఉన్నాయి. మోరీవ్యవస్థను వెంటనే బాగు చేయించాలని, శివర్ల రమేష్, గజ్జఅభినవ్, చీమల వెంకటేష్ బీసీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి తెలుగుదేశం నేతల శ్రీకారం

చౌటుప్పల్,జూలై16 (నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నటరత్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు కాస్య విగ్రహ ఏర్పాటులో భాగంగా స్థానిక సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పూజ నిర్వహించి భారీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.ఈ బృహత్తర కార్యక్రమం మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్,చౌటుప్పల్ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య నాయకత్వంలో జరిపారు. ప్రదమంగా ఎన్టీఆర్ క్యాంస్య విగ్రహానికి డాకోజు లక్ష్మీనారాయణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తమ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,ఎడ్ల రామ్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలువేరు రాజు,మండల రైతు అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి,మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి,మండల కార్యనిర్వాహణ కార్యదర్శి తడక కోటేశ్వర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మందూరి రాములు,మున్సిపల్ ఉపాధ్యక్షులు బోసి నరసింహ,గోశిక పాండు,మండల ప్రచార కార్యదర్శి గోకినేని కృష్ణ తేజ,సీనియర్ నాయకులు యాట వెంకటేశం,అలిసేరు రాజు,దేవాలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ,కిషోర్ శర్మ ల సమక్షంలో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



పొట్టిమర్రి కట్టు కాలువను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

10 రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

రాజాపేట, జూలై 16 (నిజంచెపుతాం)

రాజపేట మండలం పొట్టిమర్రి వద్ద కట్టుకాలువను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రైతుల విజ్ఞప్తి మేరకు మంగళవారం పరిశీలించారు. యాదగిరిగుట్ట,రాజాపేట మండలాల మధ్య ఉన్నటువంటి కట్టు కాలువ మట్టి తో పూడ్చుకోవటంతో మీరు రాపాడడం లేదని కల్వాపల్లి వాగులో చెక్ డ్యామ్ వద్ద కల్వర్టు నిర్మాణం చేసి ఒక గెట్ పెట్టడం ద్వారా వృధాగా వెళ్తున్న నీటిని మళ్లించడం ద్వారా మూడు గ్రామాల చెరువులు నుండి రైతులకు లాభదాయకం ఉంటుందని.మరమ్మతులు చేయాలని రైతులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరగా వెంటనే స్పందించి ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి, కాలువను పరిశీలించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,పది రోజుల్లో కాలువ పనిని పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు,10లక్షల రూపాయల నిధులను కూడా మంజూరి చేస్తున్నట్లు తెలిపారు.దీని ద్వారా యాదగిరిగుట్ట,రాజపేట మండలాల మధ్య మరో మూడు నాలుగు గ్రామాల రైతులకు ఈ నీరు ఉపయోగపడుతుందన్నారు.కావున వెంటనే ఈ పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు,కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శిబుడిగే పెంటయ్య గౌడ్,యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, సాదువెల్లి మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డి,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ వినియోగదారుపై చర్యలు తీసుకోవాలి.

తుర్కపల్లి, జులై16(నిజం చెపుతాం) :




యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 69 లో అక్రమంగా వెలిసిన వెంచర్ లో దత్తాయపల్లి మాజీ ఎంపీటీసీ కొండం రఘురాములు గౌడ్,గత ప్రభుత్వ అండదండలతో కంటైనర్ రూమును ను ఏర్పాటు చేసి,వాటర్ ఫిల్టర్, ఎలాంటి అనుమతులు లేకుండా బెల్టుషాపును నడిపిస్తూ,గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోకుండా విద్యుత్ మీటరుతో విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని అదే గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు ఆదిమూలం నాగరాజు జిల్లా విద్యుత్తు అధికారులకు,మండల అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ సామాన్యులకు ఒక న్యాయం,పలుకుబడి ఉన్న వాళ్లకు ఒక న్యాయమా అని మండిపడుతూ విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడే వ్యక్తులపై అనేకసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని, కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దత్తాయపల్లి వెంచర్లో చట్టవ్యతిరేకమైన చర్యలు జరుగుతున్నాయని వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన దబ్బటి శేఖర్ కు ఘన సన్మానం

చౌటుప్పల్,జులై16 (నిజంచెపుతాం):



సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గా దబ్బటి శేఖర్ ఎన్నికైన సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బియస్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దబ్బటి శేఖర్ కు బియస్ఎన్ ఫౌండేషన్ చైర్మన్ భానవత్ సుధాకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ భానవత్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉన్నతమైన పదవులు ఎదగాలనిఫౌండేషన్ తరపున తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మంచికంటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆందోల్ మైసమ్మ మినీ గూడ్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం

చౌటుప్పల్,జులై16 (నిజంచెపుతాం):




చౌటుప్పల్ మండలం కేంద్రంలో శ్రీ ఆందోల్ మైసమ్మ మినీ గూడ్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జొన్న కంటి దేవయ్య అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి పాషా ముఖ్య అతిథి గాహాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటారు కార్మిక వర్గం ఒక వర్గంగా ఉండి తమల హక్కుల్ని సాధించాలని సంఘం సంఘటితంగా ఉండి కేంద్రం తీసుకొచ్చేటువంటి నూతన కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. 2019 రోడ్ సేఫ్టీ చట్టాన్ని రద్దు చేయాలని,వెహికల్ ఇన్సూరెన్స్ రేట్లు కేంద్ర ప్రభుత్వం అదుపులో పెట్టాలని, టోల్ గేట్ల వద్ద రెస్ట్ రూమ్ లో ఏర్పాటు చేయాలని,ప్రతి 100 కిలోమీటర్లకు రెస్ట్ రూమ్ లు కార్మిక వర్గానికి అందుబాటులో ఉండాలని ప్రభుత్వానికి వేలకు వేలు వెహికల్ ట్యాక్స్ లు కడుతున్నటువంటి తరుణంలో టోల్ గేట్ల బాదుడుకు వెహికల్ యజమాన్యం తట్టుకోలేనటువంటి పరిస్థితి ఏర్పడతా ఉందన్నారు.కేరళ రాష్ట్రం లాగా 58 సంవత్సరాలు పైబడిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 7000/-వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,పిల్లలకు స్కాలర్షిఫ్ లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 27,28 తేదీలలో రామన్నపేట పట్టణంలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్న తరుణంలో మోటార్ కార్మికులు జిల్లావ్యాప్తంగా ఉన్న డెలిగేషన్ తప్పనిసరిగా విచ్చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్,బత్తుల దాసు,బద్దుల వెంకటేశం,గుర్రం గురవయ్య,జొన్న కంటి సురేందర్, చిట్టెంపల్లి నరేందర్, సుక్క జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి ఫకీర్ రాజేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట, జూలై16( నిజంచెపుతాం)



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కొత్త షరతులు పెట్టడంపై బీజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దాహనం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని, పంట పెట్టుబడి సహాయం కింద 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పై తీసుకువచ్చిన షరతులను మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజెపి జిల్లా కార్యదర్శి అచ్చయ్య, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్,మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం,ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి,బీజేవైఎం అధ్యక్షులు బోడ బుచ్చిబాబు,కిసాన్ మోర్చా అధ్యక్షులు దొమ్మాట ప్రభాకర్,బీజేవైఎం మండల అధ్యక్షులు గుండ్లపల్లి మధు,బీసీ మోర్చా అధ్యక్షులు మెమోజు నరేష్,నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి,వాల్మీకి అజయ్,సురేష్,ఆలేటి కర్ణ,రాజిరెడ్డి,గంట నరేష్,దొమ్మాట నరేష్ ,గోపగాని ప్రసాద్,ప్రవీణ్ ,కర్రే శ్యామ్,ప్రవీణ్ చారి,రాము, శివ,వంశీ, విజయ్,ప్రవీణ్,సన్ని తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య...




తుర్కపల్లి, జులై 16(నిజం చెపుతాం):

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,నల్లగొండ, ఖమ్మం , వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం బద్దు తండ గ్రామపంచాయతీలో ప్రభుత్వ వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా తిరుమలాపూర్ గ్రామంలోని మోడీ కోలోని గుట్ట ఫారెస్ట్ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు .అనంతరం గంధముల గ్రామంలో ఆర్టీసీ బస్సును ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాల్లో గ్రామాల్లో ఫ్లోరిడ్ వాటర్ సమస్య తీర్చడానికి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్టు వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . గంధ మల్ల గ్రామంలో చాలా రోజుల నుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ప్రజల కోరిక మేరకు బస్సును ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, మండల ప్రత్యేక అధికారి గుర్రం సురేష్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏపీవో లింగంపల్లి నరసయ్య, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇంతియాజ్ అహ్మద్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి క్విజ్ పోటీలో ఘన విజయం సాధించిన పులిగిల్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

మోటకొండూరు: జూలై 16(నిజం చెపుతాం)




ప్రభుత్వ పాటశాలలకు దాతల సహకారం అవసరమని పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి అన్నారు. ఇటీవలి గూడూరు ప్రభుత్వ పాటశాలలో జి.సి.ఎన్.ఆర్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో పులిగిల్ల విద్యార్థులు అంజన్ కుమార్,స్పందన,వెన్నెల ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా చేయూత ఫౌండేషన్, కంది శశిందర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ..ప్రభుత్వ పాటశాలకు దాతల సహకారం అవసరమని అన్నారు. ఇప్పటి వరకు పులిగిల్ల ప్రభుత్వ పాటశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తూనే వస్తున్నాం అన్నారు. చేయూత ఫౌండేషన్ చెర్మెన్ వాకిటి రాంరెడ్డి మాట్లాడుతూ.. క్విజ్ పోటీలలో పులిగిల్ల గ్రామ పాటశాల జిల్లాలో ప్రథమ స్థానం రావడం చాలా గర్వంగా ఉందని అన్నారు తమతో పాటు విద్యార్థులకు సహకారం అందివ్వడానికి ముందుకు వచ్చిన కంది శశిందర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ రెడ్డి వెంకట్ రాంరెడ్డిలను అభినదించారు.కంది శశిందర్ రెడ్డి ఫౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ.. నాకు విద్యార్థులు అంటే చాలా ఇష్టం అని అన్నారు. మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు, విద్యార్థులకు, పేద వారికి బియ్యం, అనాధలకు అన్నదాన కార్యక్రమం నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం లాంటి సేవలు చేస్తూ ఉంటామని అన్నారు.అనంతరం చేయూత కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరూ చెర్మెన్ లు విద్యార్థులను సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రులు గుర్రాల నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు మండలంలోని కోమటిరెడ్డి సంకీర్త రెడ్డి జన్మదిన వేడుకలు

మునుగోడు జులై 16 (నిజం చెబుతాం):




మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర యువ నాయకులు కోమటిరెడ్డి సంకీర్త రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మునుగోడు పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి, మాజీ సర్పంచులు, నడ్డంపల్లి యాదగిరి ,నకరికంటి, యాదయ్య, పంతంగి స్వామి, జాజుల సత్యనారాయణ, మేడి యాదయ్య, వనం యాదయ్య, మాధగోని రాజేష్, పందుల భాస్కర్, ఎండి అన్వర్, భీమన గొని స్వామి, బేరి కృష్ణయ్య, మాధగోని దేవలోకం, కాటం వెంకన్న, బీసం గంగరాజు, బొల్లంమహేష్, ఈర్ల లింగస్వామి, జిట్టగోని సైదులు, తీగల స్వామి, ఈద పవన్, దోటి వెంకన్న, దాసరి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## దేవరకొండలో ఎంపీ రఘువీర్ రెడ్డికి ఘన సన్మానం...

చింతపల్లి. జులై 16 నిజం చెపుతాం.



దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని ఎంపీ రఘువీర్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ నియోజకవర్గం లోని చందంపేట మండల పరిధిలో గల చిత్రియాల గ్రామంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా వారిని చింతపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలుసుకొని వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్రంలో నే అత్యధిక మెజార్టీతో గెలిపించి తనను పార్లమెంటుకు పంపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి నక్కలగంటి డిండి ఎత్తిపోతల పథకాలను, శ్రీశైల స్వరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా ధ్యేయమన్నారు. వీరిని సన్మానించిన వారిలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చింతపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవరెడ్డి కొండూరు పవన్ కుమార్ ముచ్చర్ల యాదగిరి, దంతం వెంకట నరసింహారెడ్డి అంగిరేకుల గోవర్ధన్ గడ్డం పురుషోత్తం రెడ్డి యాచారం యాదగిరి గౌడ్ మాజీ ఎరుకల వెంకటయ్య గౌడ్ ,జెడ్పిటిసి జటావత్ హరి నాయక్, జిల్లా నాయకులు మాస భాస్కర్, సమ్మిడి రవిశంకర్ రెడ్డి,ఎల్లంకి కిషన్, వాంకుడవత్ శకృనాయక్ తదితరులు వీరిని సన్మానించిన వారిలో ఉన్నారు.

## మాదకద్రవ్యాలు సైబర్ నేరాలు బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 16 (నిజం చెబుతాం)

ఈరోజు మధ్యాహ్నం నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ చరత్ చంద్ర పవర్ ఐపీఎస్ గారి ఆదేశానుసారంగా మిర్యాలగూడ పట్టణంలోని బకల్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పోలీస్ కళా బృందం చేత మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, చైల్డ్ మ్యారేజెస్ నిర్మూలన గురించి మరియు షి టీం %డ% దయల్-100 యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మిర్యాలగూడ టూ టౌన్ ఎస్.ఐ., నల్లగొండ జిల్లా పోలీస్ కళాబృందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని %డ% ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## మిర్యాలగూడలో ట్రాఫిక్ కష్టాల గురించి వినతి పత్రం



మిర్యాలగూడ ప్రతినిధి జులై 16(నిజం చెపుతాం).

ఈరోజు మంగళవారం నాడు మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ గారికి వినతి పత్రం బీసీ సంగం ఆధ్వర్యంలోఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా మన మిర్యాలగూడ పట్టణంలో ంలో సాగర్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య ఉన్నది ముఖ్యంగా గణేష్ మార్కెట్ పెద్ద బజార్ ,డాక్టర్స్ కాలనీ కూరగాయల మార్కెట్ ముందు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర ట్రాఫిక్ సమస్య ఉన్నది ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ గారికి ఇట్టి విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, పెద్ద బజారు, రాఘవ థియేటర్ దగ్గర మరియు కుండల బజారులో రెండు రోజులు మాత్రమే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు మరల యధావిధిగా ట్రాఫిక్ మారిపోయింది డాక్టర్స్ కాలనీలో చిన్న అంబులెన్స్ కూడా పట్టక,, పోలేని పరిస్థితులు ఉన్నాయి, ద్విచక్ర వాహనదారులు హాస్పిటల్ ముందు కాకుండా రోడ్డుపై పార్కింగ్ చేయుచున్నారు చాలామంది ప్రజలు రోగులు ఇబ్బందులు పడుతున్నారు అలా అని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద బస్సు ఆగితే దాని వెనకాల వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య మరియు ట్రాఫిక్ జామ్ అవుతుంది, అదేవిధంగా రైతు బజార్ ముందర సాయంత్రం విపరీతమైన ట్రాఫిక్ తో వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది, రోడ్డుమీద తోపుడు బండ్లు రాకుండా చూడాలని విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం కన్వీనర్ చేగొండి మురళీ మోహన్, జిల్లా కార్యదర్శి బంటు కవిత, మిర్యాలగూడ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు, చిలుకల మురళీ యాదవ్,, సురేష్ యాదవ్ కిరణ్, బీరప్ప, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కేవీకే లో ఘనంగా 96వ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్ ) వ్యవస్థాపక దినోత్సవం



గరిడేపల్లి జూలై 16( నిజం చెపుతాం)

కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో మంగళవారం నాడు 96వ ఐకార్ వ్యవస్థాపక మరియు సాంకేతిక దినోత్సవం నిర్వహించినట్ల కేవీకే శాస్త్రవేత్త సి. హెచ్. నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి, నల్గొండ జిల్లా శ్రీ. ఏం.నాగరాజు మాట్లాడుతూ కేవికే సేవలు జిల్లా రైతగంకి చాల అవసరం అని, ఐకార్ ద్వారా రైతులకు ఎప్పటికీ అప్పుడు కొత్త వంగడాలు, సాంకేతికత రైతులకు ఇంక ఎక్కువ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 16 న జరుపుకుంటుంది. అయితే ఈ ఏడాది నుంచి ఫౌండేషన్ అండ్ టెక్నాలజీ డేగా పాటించాలని ఐకార్ నిర్ణయించిందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తి, నాణ్యత మరియు రైతుల ఆదాయాన్ని పెంచడానికి గాను వివిధ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పరిశోధన సంస్థలు అభివృద్ధి చేసిన అద్భుతమైన సాంకేతికతలను, రకాలను కేవీకే ల నుండి రైతులకు చేరవేయడం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. తదుపరి కేవీకే లో ని వివిధ ఉత్పత్తులను ప్రదర్శన లో ఏర్పాటు చేసి రైతులకు చూపించారు. ఇందులో వివిధ వరి విత్తనాలు, కురగాయల నారు, పండ్ల మొక్కలు, వర్మి కంపోస్ట్, అజోల్లా, జీవన ఎరువులు, పుట్టగొడుగులు, పట్టు పురుగులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సి హెచ్ నరేష్, ఎ.కిరణ్, టీ మాధురి, కె.వి.కె ఆఫీస్ సిబ్బంది ఏ నరేష్, మరియు వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొంపల్లి సరస్వతి అనుమానస్పద మృతి పై విచారణ జరిపించాలి



- %ూణూఖ % సూర్యాపేట జూలై 16 నిజం చెపుతా%శీ% న్యూస్ :

సూర్యాపేట జిల్లా పెనుపహాడు మండలం దోసపాడు %దీజ% గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కొంపల్లి సరస్వతి విద్యార్థిని అనుమానస్పద మృతి అనేక అనుమానాలకు తావు తీస్తుంది తక్షణమే తన మృతి పై విచారణ జరిపించాలిని, కారకులు అయినా వారిపై చర్యలు తీసుకొవాలిని మీడియాతో %ూణూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ లు మాట్లాడుతూ అన్నారు. విద్యార్థికి జ్వరం వచ్చిందని ఉదయం ఏడు గంటలకు సమాచారం ఇచ్చారంటూ తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జ్వరం వస్తే రెండు గంటల్లో చనిపోయింది అని చెప్పడం అంటే అనేక అనుమానాలకు తావుతీస్తుంది. ఆరోగ్యంగానే చనిపోయిందా లేదా అక్కడ ఉన్నటువంటి మరొక ఏదైనా కారణాలు ఉన్నాయో పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలి. నిర్లక్ష్యంగా ఉన్న ప్రిన్సిపాల్ ని, %+చీవీ% ని సస్పెండ్ చేసి,సరస్వతి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి,ఒక్కరి ఉద్యోగం ఇవ్వాలి. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఒక సంవత్సర కాలంలోనే సూర్యాపేట జిల్లాలో 8 మంది విద్యార్థులు సంక్షేమ, గురుకుల హాస్టల్ లో చనిపోయారు. జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేయకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి . గురుకుల పాఠశాలలో కళశాలలు మరణాలకి కేంద్రాలుగా తయారవుతున్నాయి. సూర్యాపేట జిల్లాలోని విద్యార్థుల వరస మరణాలపై అధికార యంత్రాంగం శ్రద్ధ చూపించి మరో సంఘటన జరగకుండా చూసుకోవాలని అన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు మొదటి మెట్టు అంగన్వాడి



అమ్మ మాట అంగన్వాడి బాట

-మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

ధ్వని న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలోని స్థానిక 9వ వార్డులోని అంగన్వాడి కేంద్రాలలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో పాల్గొన్న సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు వార్డులలోని ఇంటింటికి వెళ్లి రెండు సంవత్సరాలు దాటిన చిన్న పిల్లలను మొదటిగా అంగన్వాడి స్కూలుకు పంపియ్యాలి అని తల్లిదండ్రులు అవేర్నెస్ కలిగించాలి అని అన్నారు. అంగన్వాడికి పిల్లలు రావడం వలన చదువు పౌష్టికాహారం పెద్ద వాళ్ళతో ఎలా ఉండాలి అనే విధివిధానాలు నేర్చుకోగలుగుతారు అని అన్నారు. గర్భవతులు తమ పేరు అంగన్వాడిలో నమోదు చేసుకోవడం వలన మీయొక్క ఆరోగ్యము కడుపులోని పిల్లల ఆరోగ్యానికి సరి అగు పోషక ఆహారం అందుతుంది దానివలన మీ మీ కడుపులోని పిల్లల ఆరోగ్యం ఎదుగుదల బాగుంటుంది అని అన్నారు. అదేవిధంగా చిన్నారులతో కలిసి వీధి వీధి తిరిగి అవగాహన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ చైతన్య, అంగన్వాడి టీచర్లు గుండగాని జానకమ్మ,అనుములపురి పద్మ, ప్రభావతి, ఆయమ్మ శశిరేఖ, గర్భవతులు, బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి....



సూర్యాపేట జులై 16 నిజం చెపుతా%శీ% న్యూస్:

సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్ల

కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డులను మంజూరు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల సమస్య చాలా పెద్ద సమస్యగా మారిందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల నుండి రేషన్ కార్డులు జారీ చేయకపోవడం వల్ల లక్షలాది మంది పెళ్లైన దంపతులకు ఏ ప్రభుత్వం పథకం అందక చాలా దయనీయమైన పరిస్థితుల్లో బ్రతుకుతున్నారని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారని అయినా అర్హులకు నిరాశ మిగిలింది అన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరులో ప్రక్షాళన చేసి అర్హులకు అందేలా చేయాలని తెలిపారు. ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు అవుతున్న రేపు మాపని చెప్తుందే తప్ప ఇంతవరకు ముందుకు సాగలేదని అన్నారు. రేషన్ కార్డు జారీ చేయకుంటే దశలవారీగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు నిమ్మల ప్రభాకర్,కౌన్సిల్ సభ్యులు పెంద్ర కృష్ణ, కిట్టు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అన్నపర్తి రాజేష్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట



సూర్యాపేట జూలై 16 నిజం చెపుతా%శీ% న్యూస్ :

జమ్మిగడ్డ లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అని 20 వ వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం జమ్మిగడ్డ 20వ వార్డులో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ పాల్గొని మాట్లాడారు వార్డులోని ఇంటింటికి వెళ్లి ఐదు సంవత్సరాల లోపు పిల్లల్ని మొదటగా అంగన్వాడి స్కూలుకు పంపియాలని అన్నారు. ఆటపాటలతో విద్యను బోధించడం అంగన్వాడిలో జరుగుతుందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారాలతో కూడిన బాలమృతం, పౌష్టికాహారం, చిరుధాన్యాలు అందించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు తొలిమెట్టు అంగన్వాడి స్కూల్ అని ప్రతి ఒక్కరు తమ పిల్లలని అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు రెడ్డి భరణి, అనిలా, పద్మ ఆయాలు ఉపేంద్ర ,భద్రమ్మ ,నాగమ్మ .ఆర్పీలు లక్ష్మీ ప్రియా, వనజ ,రేణుక, ఆశ కార్యకర్త ఉమా, వెలుగు కలమ్మ , తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్ గారు స్పందించండి



సూర్యాపేట జూలై 16 నిజం చెపుతా%శీ% న్యూస్ :

సద్దలచెరువు మినీ ట్యాంక్ బండ్ పై (కట్ట మైసమ్మ గుడి వద్ద) సర్కార్ చెట్టు (కంపచెట్టు) కొమ్మలు రోడ్డుపై వ్యాపించడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో అటు వైపుగా వచ్చే వాకర్స్ కు ఇబ్బంది కలుగుతుంది కావున మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని సూర్యాపేట పట్టణ వాకర్స్ కోరుతున్నారు.

## ఆంధ్రాయూనివర్సిటీ దూరవిద్యా డైరెక్టర్ విజయ మోహన్ కి మోడరన్ ప్రజహిత పురస్కారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూలై 16..

నిజం చెపుతాం న్యూస్...

ప్రముఖ విశ్వావిద్యాలయం ఆంధ్రా యూనివర్సిటీ దూరవిద్య విభాగం డైరెక్టర్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఎన్.విజయ్ మోహన్ కి ప్రతిష్టాత్మక మోడరన్ ఫౌండేషన్ వారి ప్రజహిత పురస్కారాన్ని మంగళవారం మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు విశాఖపట్నంలో అందజేసారు.ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ... డైరెక్టర్ విజయమోహన్ నేతృతంలో ఆంధ్ర యూనివర్సిటీ దూర విద్యా విభాగం మరింత విశేషమైన సేవలు అందించాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు. డైరెక్టర్ విజయ మోహన్ మాట్లాడుతూ...గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు ఆలంబనగా నిలుస్తున్న మోడరన్ విద్యాసంస్థల నుండి పురస్కారం పొందటం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో -ఆర్డినేటర్ పి. రవికుమార్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నేషనల్ స్కాలర్ షిప్స్



పార్వతీపురం, జూలై 16(నిజం చెపుతాం ప్రతినిధి) : దివ్యాంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్ కు అక్టోబరు 31వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్ధులు శాఖ సహాయ సంచాలకులు కె కవిత తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారిత మత్రింత్వ శాఖ 2024-25 విద్యా సంవత్సరానికి నేషనల్ స్కాలర్ షిప్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని అన్నారు. ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, ఉన్నత చదువులకు ఉపకార వేతనాలకు దివ్యాంగ విద్యార్థులకు నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ లో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె చెప్పారు. పార్వతిపురం మన్యం జిల్లాలో గల దివ్యాంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ %ఆఆఆ.ఎఎష్ట్రశీశ్రీఖతీంప్త్రఱజూం.స్త్రశీఙ.ఱఅ% వెబ్ సైట్ లో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రి మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆగష్టు 31వ తేదీ లోగా ధరఖాస్తు చేయాలని ఆమె అన్నారు.

ఇంటర్మీడియట్ నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ చదువుతున్న విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు అక్టోబరు 31వ తేదీ లోగా ధరఖాస్తు చేయాలని ఆమె చెప్పారు. దివ్యాంగ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణ 14వ వర్ధంతి..

పోదూరు జులై 16,నిజం న్యూస్ ప్రతినిధి.



ప్రజల కోసం పనిచేసిన నాయకులు ప్రజా ప్రతినిధులు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు.వల్లూరు సెంటర్లో మంగళవారం మాజీ సర్పంచ్ కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణ 14వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సెంటర్లో ఆయన స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ కామ్రేడ్ చిట్టూరి రామకృష్ణ వల్లూరు గ్రామ సర్పంచ్ గా గ్రామానికి చేసిన సేవలు ఎనలేనివన్నీ కొనియాడారు. రామకృష్ణ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ తుది శ్వాస విడిచే వరకు సిపిఎం లోనే కొనసాగారని ఆయన హయాంలో వల్లూరులో జరిగిన అభివృద్ధి పనులు ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువలేనివని కొనియాడారు. ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు చిట్టూరి రాంబాబు, సిపిఎం నాయకులు బొర్రా ధర్మారావు,తాళం సుబ్బారావు, పి మోహన్ రావు, టిడిపి కూటమి నాయకులు దేవల రమేష్, నేలపూడి రామ్మోహన్రావు, గెద్దాడ శ్రీనివాసరావు, తాళం శ్రీను, ఆరుమిల్లి సుబ్బారావు, చిట్టూరి శ్రీనివాస్, తోట తాతాజీ, కడలి ఉమామహేశ్వరరావు, పంది సత్యనారాయణ, పెచ్చటి సత్యనారాయణ, బండి వెంకటేశ్వరరావు, గాజులపాటి వెంకట్రావు,బోనం సత్యనారాయణ, ఊడిమూడి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్ ......మా వీధికి రండి.





**డ్రైనేజీ నిర్మాణం లేక వీధిలో నిలుస్తున్న ..వర్షం నీరు. దోమలు పాములతో... బెంబేలు**

**రాత్రి వేళలో వీధిలైట్లు వెలుగక ప్రజల కష్టాలు... పట్టించుకోని అధికారులు.**

తుంగతుర్తి ప్రతినిధి జూలై 16 నిజం చెపుతాం

గత కొన్ని సంవత్సరాలుగా చిన్న వర్షానికి వీధిలో డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి, చెరువుగా మారి వీధివాసులకు, వీధి గుండా ప్రయాణించే ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తున్న సంఘటన తుంగతుర్తి మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద, మెయిన్ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్ వెళ్లే రహదారి, వర్షాకాలంలో బురద మయంగా మారడం వీధివాసులకు ప్రజలకు శాపంగా మారింది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన సాగుతుండడం, గ్రామపంచాయతీలో అరకొర నిధులు రావడంతో ప్రజలకు , అధికారులకు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు చందంగా మారింది. దీనికి తోడు గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో కనీసం వీధిలో రెండు స్తంభాలకు వీధి లైట్లు వేయలేని పరిస్థితి దాపురించింది. ఈ మధ్యకాలంలోనే గ్రామపంచాయతీకి సంత వేలంపాట డబ్బులు కూడా సమకూరినాయి. ఏది ఏమైనా గత కొంతకాలంగా వీధివాసులు, అధికార నిర్లక్ష్యము, నిధుల లేమితో ప్రజల ఇబ్బందులు గుర్తించి తక్షణమే జిల్లా కలెక్టర్, వీధి వాసుల సమస్యలను పరిశీలించి, తక్షణమే నూతన డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు.

## ఆరోగ్య సిబ్బంది ఇంటింటి పివర్ స్పెషల్ సర్వే రాగిరెడ్డి పద్మకుమారి



మోతె , జూలై 16 ( నిజం చెపుతాం )

మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటి పివర్ సర్వే నిర్వహించి పరిసరాలను గమనిస్తూ వీధులన్నీ తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ఇంటి యజమానులను ఒక చోటికి చేర్చి వారిని ఉద్దేశించి ఏ యన్ యం పద్మ కుమారి మాట్లాడుతూ మన గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పగిలిన పాత కుండలలో నీటిని నిల్వ లేకుండా చూడాలని పాత టైర్లు , తాగి పారేసిన కొబ్బరి బొండాలు , ప్లాస్టిక్ డబ్బాలు ,పగిలిన పాత జాడీలలో నీటిని నిల్వ ఉంచకుండా పారబొయాలని సూచించారు ఇంటిలో నీరు వాడుకునే నీటి గోళాలను , నీటి సంపులలో ఉన్న నీరు ప్రతి శుక్రవారం నీరును పారబోసి గోళలను , సంపులను ఆరబెట్టాలని చెప్పారు ఈ వర్ష కాలంలో కురిసే వర్షాలకు బజారులలో నీరు నిల్వ ఉండి మురికి గుంటగా ఏర్పడి అందులో దోమలు చేరి గుడ్లు పెట్టి విపరీతంగా దోమలు వృద్ధి చెంది రాత్రి వేళలో ఇండ్లల్లకు వచ్చి కుట్టటం ద్వారా అనేకమైన విష జ్వరాలు వస్తున్నాయని వాటినే డెంగ్యూ , మలేరియా , టైపాయిడ్ , మెదడు వాపు , బోధ వాపు , లాంటి జబ్బులు కారణం అవుతున్నాయని కనుక బజారులలో నీటిని నిల్వ లేకుండా ఇంకుడు గుంతలో నీరు ఇంకెటట్లు చేయాలని వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల ను పరిశుభ్రంగా ఉండే విధంగా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ దోసపాటి లక్ష్మి , అనంతుల నర్సమ్మ , పల్లెల అన్న పూర్ణ , అండెం రేణుక , అనంతుల నాగమణి , ఇతబోయిన, యమున అండెం నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం.



రెండవ , ఆరవ ,అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగింది.

నేరేడు చర్ల 16 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ రెండవ అంగన్వాడి సెంటర్ రామాపురం రోడ్డుఆరు అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట -అంగన్వాడి బాట ర్యాలీ జరిగింది. జూలై 15వ 20వ తారీకు వరకు ప్రతి అంగన్వాడి కేంద్రం పరిధిలో రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని పిల్లలకు ఆట-పాటలతో పూర్వ ప్రాథమిక విద్య నేర్పించడం జరుగుతుందని . వారి పూర్తి వికాసానికి అభివృద్ధి చెందడానికి అంగన్వాడీలు సహకరిస్తున్నాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ,వార్డ్ కౌన్సిలర్ సాయిరాం, ఏఎన్ఎం జి సరిత అంగన్వాడీ టీచర్ ఇంజమూరి ఉపేంద్ర బెల్లంకొండ సరితవార్డ్ ఆఫీసర్ గోపీనాథ్ విబికెలు నాగలక్ష్మి నాగమణి ఆశా కార్యకర్త గురువమ్మ, సునీత ఆయాలుపద్మ నాగమణి కమిటీ సభ్యులు ఆకాంక్ష పి నాగమణి అంగన్వాడి సెంటర్ లోని విద్యార్థులు తల్లిదండ్రులు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులుపాల్గొన్నారు.

## బొత్తలపాలెంలో అమ్మ మాటు అంగన్వాడి బడిబాట.



పాలక వీడు 16/ నిజం చెపుతాం న్యూస్::

పాలక వీడుమండలంలోని బొత్తల పాలెం గ్రామంలో అంగన్వాడి 1, 2 కేంద్రాల ఆధ్వర్యంలో జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ మాటు అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు కందగట్ల ప్రేమలత, దేవరకొండ జానకమ్మ లు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి 3ు 6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చినదని పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు ఎవరూ కూడా ఇట్టి పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపకుండా ప్రభుత్వం ఇస్తున్నటువంటి పౌష్టికాహారం ఫ్రీ స్కూల్ విద్యను ఉపయోగించుకోవాలని కోరారు అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ గణిత భావనలు ఆటపాటలతో మేధో వికాసం శారీరక అభివృద్ధి సృజనాత్మక మరియు మంచి అలవాట్లు మానస మానసిక వికాసంతో కండరాల అభివృద్ధి చిన్నారుల బరువుల పెరుగుదల అంగన్వాడీ టీచర్ల పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని వారు తెలిపారు ఇప్పటికే ప్రభుత్వం మెరుగైన పోషక ఆహారం గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కందగట్ల ప్రేమలత దేవరకొండ జానకమ్మ తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లి బాబు ఆశా కార్యకర్త నాగ సుకన్య సంఘ బంధ నాయకురాలు కందగట్ల భానుమతి దేవరకొండ మరియమ్మ రామినేని కనకమ్మవివోఏ సుందరి నాగమణి తల్లులు భోగాల పద్మ షేక్ మైబు కోన సంధ్య మట్టమ్మ వసంత తదితరులు పాల్గొన్నారు

## పరిశ్రమల స్థాపనతోనే ఉద్యోగ అవకాశాలు అభివృద్ధి సాధ్యం.



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి జులై 17 నిజం చెపుతాం

గ్రామాల్లో నూతన పరిశ్రమల స్థాపనతోనే ఉద్యోగ అవకాశాలు అభివృద్ధి సాధ్యపడుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగు పెల్లి శివారులో గల సుమారు 120 ఎకరాల ప్రభుత్వ భూమిని ,పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమి పక్కనే నీటి సదుపాయం కోసం రుద్రమ చెరువు ఉండడం, పక్కనే జాతీయ రహదారి కూడా అనుకోవడం నూతన పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు లభిస్తుందని అన్నారు. దీనితో ఈ ప్రాంతం అనుగుణంగా ఉంటున్నట్లు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుగ్గిల శ్రీధర్ బాబుకు వివరించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రితో మాట్లాడి, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగులకు మంచి అవకాశం లభించినట్లు తెలిపారు. తుంగతుర్తి లో డిగ్రీ కాలేజ్, తిరుమలగిరిలో జూనియర్ కాలేజీ మోత్కూరులో బస్సు డిపో, డిగ్రీ కాలేజీలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. రుద్రమ చెరువు రిజర్వాయర్ కోసం జిల్లా మంత్రి ఉత్త కుమార్ రెడ్డితో మాట్లాడినట్లు పేర్కొన్నారు. రానున్న సంస్థ కథ ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు ఐకమత్యంతో పనిచేసే అధిక స్థానాలు గెలుపొందించుటకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కంఠమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి సత్యనారాయణ నల్లు రామచంద్రారెడ్డి దాయం ఝాన్సీ రెడ్డి పెద్ద బోయిన అజయ్, కొండారాజు, వీరబోయిన రాములు యాదవ్, చింతకుంట్ల వెంకన్న తప్పట్ల శంకర్, శోభన్ బాబు, బొల్లం సైదులు, భాష బోయిన వెంకన్న ,మల్లేష్ నేత, స్వర్గం మల్లయ్య, మధు నాయక్, బొంకూరి నాగయ్య ,బొంకూర్ రంజిత్ తదితర నాయకులు పాల్గొన్నారు...

## ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన డాక్టర్ సుచిత



తుంగతుర్తి ప్రతినిధి జులై 16 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల పరిధిలోని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం నేరేడు, మామిడి, సపోటా, ఆయిల్ పామ్ తోటలను ఫల పరిశోధన స్థానం సంగారెడ్డి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుచిత్ర సందర్శించడం జరిగింది. కొంకన్ బహడోలి అనే నేరేడు రకంలో పండ్ల దిగుబడిని పెంచడానికి తీసుకోవలసిన ప్రూనింగ్ చర్యలు, రింగింగ్ టెక్నిక్ విధానం, సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం వివరించడం జరిగింది. రింగింగ్ పద్ధతిని పూత రావడానికి మూడు నెలలు ముందుగా సెప్టెంబర్ నెలలో మూడవ కొమ్మపైన రింగింగ్ పద్ధతిని ఆచరించాలని చెప్పారు. రింగింగ్ చేసిన 15 రోజుల వరకు నత్రజని ఎరువులను వేయరాదు. ప్రతి చెట్టుకి గాలి, వెలుతురు సమానంగా అందేలా గొడుగు కొమ్మను, బాగా అల్లుకుపోయిన కొమ్మలను జులై నెలలో ప్రూనింగ్ చేసుకోవాలి. పూత బాగా రావడానికి రింగింగ్ పద్ధతి తో పాటు లైట్ ప్రూనింగ్ చేసుకోవాలి. నిటారుగా పెరిగే నీటి కొమ్మలను తొలగించాలి చెట్టుకి 50 కిలోల పశువుల ఎరువు వేయాలి. మామిడిలో అధిక పూత రావడానికి ఆగస్టు నెలలో టిప్ ప్రూనింగ్ చేసుకోవాలి. లేత ఆకులు వస్తున్న దశలో సూక్ష్మ పోషకాలు మిశ్రమాన్ని ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పూత పిందె సమయంలో పొటాష్ ఎరువులు వాడుకోవాలి.ఆయిల్ పాములో సమతుల ఎరువుల యాజమాన్యాన్ని ఆచరించాలి. కొమ్ము పురుగు నివారణకు బకెట్ ట్రాప్స్ ఎకరానికి రెండు చొప్పున ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి నెల రోజులకు ఒకసారి లామ్డా సైహలోత్రిన్ 1 ఎం.ఎల్ మరియు భావిస్టిన్ ఒక గ్రా లీటర్ నీటి కలిపి ఆయిల్ ఫామ్ మొవ్వ బాగా తడిచేలాగా పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి స్రవంతి, సూర్యాపేట సాంకేతిక ఉద్యాన అధికారి కే జగన్, రైతులు రామ్మూర్తి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అమ్మ మాట అంగన్వాడి బాట



హుజూర్నగర్ జూలై 16 ( నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట- అంగన్వాడిబాట రెండో రోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం హుజూర్నగర్ ఐసిడిఎస్ అంగన్వాడి 3.5.7.10 కేంద్రాల పరిధిలోని టీచర్స్ కే సునీత.ఆకుల రజిని.రేణుక నాగమణి.ఆధ్వర్యంలో పీర్ల కొట్టం బజార్ నందు.కౌన్సిలర్ సంఘ బంధం సభ్యులు ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు ఆర్ పి లు తల్లులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో 16వ వార్డు కౌన్సిలర్ కారంగుల విజయ మాట్లాడుతూ అంగన్వాడి ముద్దు ప్రైవేట్ బడి వద్దు అంటూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని ఆటపాటలతో విద్యాబోధన ప్రైవేటు స్కూలుకు దీటుగా అంగన్వాడీ టీచర్లు అందించే పూర్వ ప్రాథమిక విద్య ఆంగ్ల బోధన మీ పిల్లలకు నేర్పుతారని తల్లులను ఉద్దేశించి ప్రసంగించినారు ఈ కార్యక్రమంలో ఆర్ పి లు సుధా సుజాత మారెమ్మ.సంఘ బంధం సభ్యులు నాగలక్ష్మి పద్మ కళావతి తల్లులు పద్మ తిరపమ్మ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకులంలో విద్యార్థిని అనుమానాస్పద మృతి



పెన్ పహాడ్, జూలై 16, నిజం చెప్తాం:

మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న సింగారెడ్డిపాలెం బీసీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న నూతనకల్ మండలం మాశినపల్లి గ్రామానికి చెందిన కొంపెల్లి సోమయ్య నవ్య దంపతుల కూతురు కొంపెల్లి సరస్వతి(10) మంగళవారం ఉదయం అనుమానాస్పద మృతి చెందింది. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం సరస్వతి సోమవారం రాత్రి నుండి జ్వరంతో బాధపడుతుంది. దాంతో జిఎన్ఎం జ్యోతి పర్యవేక్షించి మంగళవారం తెల్లవారు జామున జ్వరం ఎక్కువ అవుతుందని స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ ప్రణయ్ వద్దకు వద్దకు తీసుకొని వెళ్ళారు. ఆమెను పరీక్షించిన ఆర్ఎంపీ ప్రణయ్ బాలికను పర్యవేక్షించి ఫిట్స్ రావడంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్సులో తరలించగా డ్యూటీ డాక్టరు ఆమెను పరీక్షించి బాలిక అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తమ కుమార్తె మృతిపై పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సిబ్బందిపై అనుమానం ఉన్నట్లు బాలిక తండ్రి సోమయ్య చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపారు.

### పాఠశాలను సందర్శించిన అధికారులు

సంఘటన స్థలాన్ని డిఎస్పీ రవి, సీఐ సురేందర్ రెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ రావు, తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎస్సై బాలు నాయక తో కలిసి సందర్శించారు. మృతికి గల కారణాలను తోటి విద్యార్థులను అడిగి తెలుసుకునేందుకు రాగా మధ్యాహ్న భోజనం సమయం కావడంతో మరల సందర్శిస్తామని తెలిపారు.

### సమగ్ర విచారణ జరపాలి.. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

సరస్వతి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ గురుకులాలు మరణ కేంద్రాలుగా మారుతున్నాయన్నారు. పాఠశాలలో జిఎన్ఎమ్ ఉండగా ప్రైవేటు ఆర్ఎంపి డాక్టర్ దగ్గర చూపించడం ఏంటని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్, అక్కినపల్లి వినయ్, యాతాకుల ప్రవీణ్, వినయ్, అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉన్నత విద్యా మండలి కమిషనర్ శ్రీ దేవసేన మేడం తో ప్రిన్సిపాల్, అధ్యాపకులు



కోదాడ, జూలై 16 (నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడ పరిధిలోగల కె. ఆర్. ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఇటీవల అటాన్మస్ ( స్వయం ప్రతిపత్తి) లభించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎం. నాగు తమ అధ్యాపక బృందంతో కలిసి తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ శ్రీ దేవసేన గారిని హైదరాబాదులోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీ ఎం.నాగు గారిని అభినందించి సత్కరించారు.కమిషనర్ కార్యాలయ సిబ్బంది ఆర్ జేడీలు యాదగిరి, రాజేంద్ర సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.కమిషనర్, మరియు ఆర్ జేడీలు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పాత్రికేయులు, మరియు స్థానికులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం నాగు కళాశాల ప్రహరీ గోడ కోసం వ్రాతపూర్వకంగా వినతి పత్రాన్ని సమర్పించారు.వెంటనే కమిషనర్ మేడం స్పందించి, స్థానిక కోదాడ వివిధ పరిశ్రమ నుండి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధి ( సి ఎస్ ఆర్ ఫండ్స్ ) నుండి వారి యొక్క లెటర్ హెడ్ తో పరిశ్రమల నిర్వాహకులు తెలియజేసి కె. ఆర్. ఆర్. డిగ్రీ కళాశాల ప్రహరీ గోడకు నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అటాన్మస్ రావడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలకు అటానమస్ రావడం వలన జరిగే ప్రయోజనాలను వివరించడానికి పాత్రికేయులను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీ ఎం. నాగు మాట్లాడుతూ అటానమస్ వలన కళాశాలకు మంచి వసతులు గ్రంథాలయం, జుమ్ముజియా, 2000 మంది కూర్చునే ఆడిటోరియం,12 డిజిటల్ తరగతులు, ప్రయోగశాలలు ఉన్నాయని, అట్టాన్మస్ వలన. నిధులు,కొత్త కోర్సులు,సిబ్బంది, టీచింగ్ ఫ్యాకల్టీ పెరుగుతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## అమ్మ వంట అంగన్వాడి బాట



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ప్రతినిధి: జులై 16 నిజం చెబుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రాజెక్టు పరిధిలోని మణుగూరు ఒకటి నుండి ఐదు వరకు అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో నిర్వహించాము అంగన్వాడి పిల్లలను నమోదు చేయండి వారి భవితకు పునాది వేయండి అని అంగన్వాడీ టీచర్స్ కే సునిత డి మల్లేశ్వరి గ్రామ పెద్దలు ఏఎన్ఎం మాట్లాడుతూ మూడు సంవత్సరాల దాటిన ప్రతి పిల్ల వారిని అంగన్వాడీ స్కూల్లో జాయినింగ్ చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కే సుజాత డి మల్లేశ్వరి మరియు ఆయా ఎన్ సావిత్రి ఏఎన్ఎం రమాదేవి ఆశా వర్కర్స్ పద్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పోడు భూములకు అక్కుపత్రాలు ఇవ్వాలి

**- వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని**
**- చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి**
**- టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య గెలుపు**



చర్ల జూలై 16 (నిజం న్యూస్) మండలం లోని సత్యనారాయణపురం, బట్టి గూడెం, తిమ్మిరి గూడెం గ్రామాలలో ఈనెల 18వ తేదీన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ,తెలంగాణ రైతు సంఘం ,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య మంగళ మంగళ వారం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు అక్కుపత్రాలు మరియు త్రీఫేస్ విద్యుత్ సాగునీటి పోరాట సాధన కోసం జరుగుతున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేలాదిమంది పోడు సాగుదారులు కదిలి రావాలని గుర్తు చేశారు, వలస ఆదివాసీలు గత 40 సంవత్సరాల నుండి మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బతుకుతెరువు కోసం రావడం జరిగిందని వారికి ఎస్టి కులం సర్టిఫికెట్లు పోడు భూములకు అక్కుపత్రాలు ఇవ్వాలని వలస ఆదివాసి గ్రామాలకు కరెంటు సౌకర్యం సాగునీరు తాగునీరు విద్య వైద్యం అందించాలని కారం పుల్లయ్య మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు కారం నరేష్, మహిళా సంఘం నాయకురాలు తాటి నాగమణి, పుల్లయ్య, రాజు, నాగేశ్వరరావు ఇంకా తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి




**- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు డిమాండ్**

భద్రాచలం జూలై 16 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ నాయకులు సాధన పల్లి సతీష్ అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత వారం రోజులుగా వర్షాలు బాగా పడుతున్నాయని ముఖ్యంగా భద్రాచలంలో వర్షాల కారణంగా కాలనీలలో వర్షపు నీరు బాగా చేరి దోమలు స్వైర విహారం చేస్తున్నాయని దోమల వల్ల డెంగ్యూ అనేక విష జ్వరాలు వస్తాయని అధికారులు వెంటనే స్పందించి భద్రాచలం పట్టణంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రతి కాలనీలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు దృష్టి పెట్టి ప్రతి కాలనీలో దోమల పిచికారి చేయాలని తద్వారా విష జ్వరాలు రాకుండా ప్రజలను కాపాడొచ్చు అని అన్నారు. అదేవిధంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డెంగ్యూ మరియు విశదరాలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ పత్రికా ప్రకటన విడుదల చేసిన వారిలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనసే, కుక్కిరేణి అశోక్ కుమార్ ,కంభం మెట్టు శ్రీనివాస్ ,సాగర్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లంకపల్లిలా అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ




పెనుబల్లి, జులై 16(నిజం చెపుతాం )పెనుబల్లి మండలం లంకపల్లిలో లంకపల్లి సర్కిల్ అంగన్ వాడి టీచర్ల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మ మాట అంగన్వాడీ బాట అనే కార్యక్రమంలో భాగంగా లంకపల్లి, లంకపల్లి సర్కిల్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమంనిర్వాహించడం జరిగింది, ఈ శిక్షణా కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందేటటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది,రెండున్నర సంవత్సరాల నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడికి పంపించేలా వారిని తీసుకువచ్చే బాధ్యత అంగన్వాడీ టీచర్లు ఆయాలు తీసుకోవాలని సూపర్వైజర్ సుజాత అన్నారు, ఈ సందర్భంగా లంకపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో లంకపల్లి సర్కిల్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## రుణమాఫీ రైతులందరికీ వర్తింపచేయాలి

**- దమ్మపేట తెలుగుదేశం పార్టీ**

దమ్మపేట జులై 16(నిజం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ రైతులందరికీ వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పాత పహాణిల మీద,పాత పాస్ పుస్తకాల మీద తీసుకున్న రుణాలను రద్దు చేయాలని,రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణాలు రద్దు చేయాలని,అంతేకాక రెండు లక్షల 50 వేలు ఉంటే పై 50 వేల రూపాయలను బ్యాంకులకు చెల్లించాలనే నిబంధనను తీసివేయాలని,రైతు భరోసా నగదును వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలనీ,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ హర్షించదగ్గ విషయం కానీ ఒక ఇంట్లో ఇద్దరికీ ఉంటే ఇద్దరికీ రద్దు చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని దమ్మపేట మండలంలోని రైతులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ తరపున తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వలీ బాషా,తెలుగుదేశం పార్టీ రైతు మండల అధ్యక్షులు గడ్డిపాటి సత్యం,దమ్మపేట సొసైటీ ఉపాధ్యక్షులు కట్టం ఎర్రప్ప,కణతి లక్ష్మణుడు,సోనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రొటరీ క్లబ్ ప్రమాణోత్సవ వేడుక




భద్రాచలం, జూలై 16 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రొటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక భద్రాచలంలోని జూనియర్ కాలేజ్ సెంటర్లో గల గుప్తా కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం ఎం ఎల్ ఏ డాక్టర్ తెల్లం వెంకటరావుఇన్స్టాలేషన్ ఆఫీసర్గా రోటరీ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్లాది వాసుదేవరావు గెస్ట్ ఆఫ్ హానర్ రోటరీ డిప్యూటీ గవర్నర్ సాంబశివరావుఇన్స్టాలేషన్ ఆఫీసర్గా పాస్ట్ ప్రెసిడెంటు పలివెల భూషణ్ రావు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా దారా బాలాజీ రావు, కార్యదర్శిగా నూకల విద్యాసాగర్ ట్రెజరర్గా వందవాసు శ్రీనివాసరావు రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్లాది వాసుదేవరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు ప్రకటించబడ్డాయి. కార్యక్రమంలో ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీమహాలక్ష్మి నూతన అధ్యక్షుడు దారా బాలాజీ రావు బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా పూర్వ కార్యదర్శి నూతన కార్యదర్శికి చార్టర్ మరియూ బైలాస్ అందచేసారు.. అదేవిధంగా పాత కోశాధికారి నూతన కోశాధికారి ఆడిట్ చేసిన క్లబ్ అకౌంట్స్ అందచేయడం జరిగినదినూతన సభ్యులుగా పచ్చినీలం బాల కృష్ణ మహేంద్ర , తోటమల్ల బాలయోగి, డాక్టర్ సంతోష్, కొండవీటి సందీప్ పోకాల మోహన్ కృష్ణ మారం వెంకటేశ్వర రెడ్డి కొదమూరు రామకృష్ణారావు శేషు కుమార్ అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా క్లబ్ ప్రెసిడెంట్ ఎలక్ట్ పలివెల రవికుమార్ ఫాస్ట్ ప్రెసిడెంట్స్ మోతుకూరి వీరయ్య వాసిరెడ్డి అజయ్ కుమార్ యశోదా రామచందర్ రావు రాజా రెడ్డి ,బ్రహ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మధుసూదన్ రావు ప్రెసిడెంట్ నామ్ ని షేక్ అజీమ్ వైస్ ప్రెసిడెంట్ విష్ణుమొలకల వరలక్ష్మి క్లబ్ సభ్యులు, అతిథులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నూతన కార్యవర్గము ధన్యవాదాలు తెలపడం జరిగినది.

## గాంధీ బొమ్మ సెంటర్లో మొహరం వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జులై 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్ లో మొహరం వేడుకలు 10వ రోజుకు చేరుకున్నాయి. 10వ రోజునా పెద్ద సరిగెత్తు రోజు హిందూ, ముస్లిమ్ లు భక్తిశ్రద్ధలతో ఊరురా ఊరేగింపు నిర్వహించారు. రేపు చివరి రోజు మొహర్రం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటా 10వ రోజున పీర్లను పుర వీధుల్లో ఊరేగించారు. ప్రజలు గలీబులు అర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పీర్లు పట్టుకుని అగ్నిగుండంలో ప్రవేశించారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అలాయ్ బలాయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. భక్తులు పీర్లకు ముక్కుబడులు సమర్పించుకున్నారు.. నిర్వాహకులు దేశాబోయిన పెద్ద హుసేన్, చిన్న హుసేన్, దేశాబోయిన సైదులు, దేశాబోయిన రాములు దేశాబోయిన లాలయ్య, పులి వెంకటేశ్వర్లు, పులి కృష్ణ, పులి మల్లీస్, ముజావారీలు హుసేన్ ,అమిర్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- ఐఎఫ్టియు రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయండి**



టేకులపల్లి జూలై 16(నిజం చెబుతాం న్యూస్)జులై 21న ఇల్లెందులో జరుగుతెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ ఐఎఫ్టియు రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని ఆటో ,మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ కార్మికులకు పిలుపు నిచ్చారు. మంగళవారం టేకులపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇరవై లక్షలకు పైగా అనేక కేటగిరీలలో వాహనాలు నడుపుతున్న కార్మికులు ఆటో, మోటార్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని వీరికి నేటి వరకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ డీ యే నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం 2019 మోటారు వెహికల్ యాక్ట్ ను తెచ్చిందని, ఈ యాక్ట్ వల్ల యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదానికి డ్రైవరే కారణమని పది సంవత్సరాల వరకు జైలు శిక్ష,పది లక్షలు జరిమాన విధించడం,తదితర అనేక దుర్మార్గమైన శిక్షలకు మోడీ ప్రభుత్వం కారణమైందని, వెంటనే 2019 ఎం.వి యాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంస్థాగత కార్యక్రమాలను చర్చించి,నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొనుటకు జరుగుతున్న మోటారు రంగ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.నూనేశ్వర రావు, రేసు అంజయ్య, జగన్, మల్లేష్, శ్రీకాంత్, రమేష్, మధు, చంటి, సురేందర్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ ను చెల్లించాలి

**- ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూలై 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ ను చెల్లించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ విషయమై మున్సిపల్ కమిషనర్ ని కలిసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఆర్ సి నివేదిక ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికులకు 15,600 , సెమీస్కిల్డ్ కార్మికులకు 19,500, స్కిల్డ్ కార్మికులకు 22,750 రూపాయలు 2021 జూన్ నుండి అమలు కావలసి ఉండగా 2023 మే నుండి మణుగూరు మున్సిపల్ కార్మికులకు అమలు చేశారని అన్నారు. సుమారుగా రెండు సంవత్సరాల ఏరియర్స్ మున్సిపల్ కార్మికులకు రావాల్సి ఉందన్నారు. ఈ విషయం గురించి మున్సిపల్ కమిషనర్ గారితో మాట్లాడగా నిధుల కొరత వలన గతంలో ప్రతినెల జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి ఉండేదని, దానిని అధిగమించి కార్మికుల జీతాలు ప్రతినెల చెల్లిస్తున్నామని, ఏరియర్స్ కూడా నిధుల వెసులుబాటు చూసుకొని తప్పకుండా చెల్లిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం వీలైనంత త్వరగా ఏరియర్స్ చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా కార్యదర్శి బి. మల్సూర్, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎం. రాజేందర్, పీ. లక్ష్మీనారాయణ, ఆర్. వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు, త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది బదిలీలను నిలుపుదల చేయాలి



**- ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి**
**- ఐ.టీ.డీ.ఏ పీవో కు సిపిఎం వినతి**

భద్రాచలం జూలై 16( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని బదిలీ చేయడం సరికాదని తక్షణమే బదిలీలను నిలుపుదల చేయాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ,ఒరిస్సా, ఛత్తీస్గడ్ నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్నదని,భద్రాచలం ఏజెన్సీకి కేంద్రంగా ఉందని అన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆనాటి ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి సున్నం రాజయ్య కృషితో 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. 200 పడకల ఆసుపత్రిలో వైద్యులు, నర్సింగు, పారామెడికల్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో మొత్తం 207 పోస్టులు ఉండగా అందులో రెగ్యులర్, కాంట్రాక్టర్ ప్రాతిపదికన 117 మంది మాత్రమే పని చేస్తున్నారని అన్నారు. ఇంకా 90 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వైద్యులు 69 యోగాను 17 మంది రెగ్యులర్గా 23 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని ఇంకా 29 మంది డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, నర్సింగ్ పోస్టులు 53 మందికి 23 మంది మాత్రమే పనిచేస్తున్నారని మిగతా 39 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని బదిలీ చేయడం సరికాదని అన్నారు. తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల బదిలీలు నిలుపుదల చేసి ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, బండారు శరత్ బాబులు ఉన్నారు.

## రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ ని కలిసిన, పిసిసి సభ్యులు కిషోర్ కుమార్



బోనకల్ జూలై 16 నిజం చెపుతాం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించి మంగళవారం రోజు న మొదటిసారిగా ఖమ్మం జిల్లాకి విచ్చేసిన రాయల నాగేశ్వరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బోనకల్ మండలం సీనియర్ నాయకులు, పీసీసీ నంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల యువజన అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, వారు రాబోయే కాలంలో ఇంకెన్నో పదవులు చేపట్టాలని ప్రజలకు వారి సేవలను అందించాలని కోరారు

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

**- ఎం ఆర్ పి ఎస్ దుర్గ ప్రసాద్**



భద్రాచలం జులై 16 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్షాకాలం లో సీజనల్లో వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి తోకల దుర్గ ప్రసాద్ అన్నారు,నియోజకవర్గం లో ప్రజలకు వస్తున్న వ్యాధులు జలుబు దగ్గు జ్వరం డెంగ్యూ మలేరియా వస్తుంటే కనీసం బ్లీచింగ్ చల్లడం కూడా లేదు,భారీ వర్షాల నేపథ్యంలో స్లం ఏరియాలలో విపరీతమైన దోమలు కాటుకు గురై, విష జ్వరాలు వస్తుంటే వాటిని నివారించే అధికారులు కరువుఅయిపోయారు, అన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపులు పెట్టాలని, భద్రాచల ఏరియా హాస్పిటల్ నుండి డాక్టర్స్ ట్రాన్సస్ గా తరలి వెళ్లిపోవడం ఆపాలని, సీజనల్ వ్యాధులు పట్ల శ్రద్ధ వహించాలని డాక్టర్ల ట్రాన్సఫర్లు ఆపాలని ప్రభుత్వాన్ని ఎం ఆర్ పి ఎస్ నాయకులు తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు.

## జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న మితఅయ్యాళ్ వార్ పురోహితులు




భద్రాచలం జులై 16 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంతర్జాతీయ కష్ట చైతన్య సంఘం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు పట్టణం శనివారం పేట లునానీ పార్క్ ఇస్కాన్ మందిరం నుండి శ్రీజగన్నాథ ం ద : య ా ( త మహోత్సవంనిర్వహించారు. శ్రీజగన్నాథ రథయాత్ర మహో త్సవానికి తిరుప్పానియ నిర్వహలు త్రికో ణ శ్రీనివాస్ ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్రం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నిత్య వైష్ణవ మితఅయ్యాళ్ వార్, దాసుల అర్చక,పురోహితుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పందిళ్ళ పల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తొమ్మి ది మంది అర్చక,పురోహితులు చెవుల. వెంకటరమణ,చెవుల.నారాయణ,కరక గూడెం మండలం,గుర్రం వెంకటదాస్, తాళ్లూరి రాందాసు,రావికంపాడు గ్రామం చంద్రు గొండ మండలం,దాసిం మహేష్, తోకల సందీప్ దాసు,కొత్తగూడెం పట్టణం అడిగొప్పల అనీష్ మంచిర్యాల,శఠగోపం జానకి భజన కళాకారుని రేగు బల్లి దు మ్ముగూడెం మండలాల నుండి జగ న్నాథ రథయాత్ర మహోత్సవానికి తిరుపతి నుండి వచ్చిన లీల పారాయణ స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తీర్థ, అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## రామగుండం ఏరియా-1 క్వార్టర్ కౌన్సిలింగ్



నిజం చెపుతా%శీ%, రామగుండం జులై 16.గోదావరిఖని రామగుండం ఏరియా- 1 లోని, శివాజీ నగర్ హనుమాన్ నగర్, గాంధీ నగర్ లలో.. నివాసముంటున్న సింగరేణి ఉద్యోగులకు స్థానిక ఆర్. సి .ఓ .ఏ క్లబ్ నందు క్వార్ట్ ర్ అలాట్ మెంట్ కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ రోడ్డు వెడల్పు కింద పోతున్న, పలు క్వార్టర్లకు స్పెషల్ క్వార్టర్ కౌన్సిలింగ్ ద్వారా.. వారికి నచ్చిన క్వార్టర్ లను కేటాయించడం జరుగుతుంది. ఇటీ క్వర్ట్ ర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా, హౌస్ అలాట్ మెంట్ కమిటీ అధికారుల సమక్షంలో.. నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌస్ అలట్ మెంట్ కమిటీ ఎస్. ఓ. టు. జి ఏం,ఎం రామ్మోహన్, సర్వే అధికారి ప్రభాకర్, సీనియర్ పిఓ హనుమంతరావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి, వీరారెడ్డి, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరిఖని నుండి తమిళనాడు అరుణాచలం దేవస్థానానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు సౌకర్యం

రామగుండం జూలై 16, నిజం చెపుతాం. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని ఆర్టీసీ డిపో నుండి తేదీ: 21-7- 2024 గురు పౌర్ణమి పురస్కరించుకొని,భక్తుల సౌకర్యార్థం కరీంనగర్ రీజియన్ లోని గోదావరిఖని డిపో నుండి ,తమిళనాడు లోని, అరుణాచల పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగినది. తేదీ: 19-7-2024. శుక్రవారం రాత్రి 7 గంటల కు గోదావరిఖనిలో బయలుదేరి, ఈ బస్సు అదే రోజు రాత్రి గంటలు 8 గంటల 45 నిమిషాలకు, కరీంనగర్ నుండి బయలుదేరుతుంది. కరీంనగర్ నుండి అరుణాచల పుణ్యక్షేత్రానికి వెళ్ళు క్రమంలో భక్తులు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక దేవస్థానము మరియు శ్రీ మహాలక్ష్మి టెంపుల్ మరియు గోల్డెన్ టెంపుల్ వేలూరు,దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ బస్సు తేదీ: 20-7-2024 శనివారం రాత్రి 08.00 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది.అరుణాచలం గిరి ప్రదక్షణ మరియు దర్శనం అనంతరం తేదీ:21 -7 -2024 రోజు సాయంత్రం 05.00 గంటలకు బయలుదేరి తిరుగు ప్రయాణంలో.. శ్రీ జోగులాంబ దేవస్థానము, అలంపూర్- గద్వాల మీదుగా తేదీ: 22-7- 2024 సాయంత్రం 06.00 గంటలకు కరీంనగర్ గోదావరిఖనికి చేరుకుంటుంది. ఈ ప్రత్యేక బస్సులో.. గోదావరిఖని-కరీంనగర్ నుండి అరుణాచలం వరకు చార్జీల వివరములు.గోదావరిఖని నుండి: పెద్దలకు:4,850 రూపాయలు. పిల్లలకు:4,050 రూపాయలు.కరీంనగర్ నుండి: పెద్దలకు:4,500 రూపాయలు. పిల్లలకు:3,800 రూపాయలు.ఈ సర్వీసు సంబంధించి ముందస్తు రిజర్వేషన్ కోసం మా వెబ్ సైట్ %ఱఙఙ.ంతీఙశీఅశ్రీఱఅవ.ఱఅ% లో సర్వీస్ నెంబర్69999 ఎంపిక చేసుకొని ముందస్తు రిజర్వేషన్ చేసుకోగలరని మనవి.

## రామగుండం: ఎన్ టీ పి సీ -టౌన్ షిప్ లో ముసుకు దొంగల హల్ చల్





రామగుండం జూలై 16, నిజం చెపుతాం. పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,ఎన్ టి పి సీ-టౌన్షిప్ లో మూసుకు దొంగలు ఇనుప రాడ్లతో.. సంచరిస్తూ... హాల్ చల్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన ఓ అధికారి ఇంటి ముందున్న సీసీ కెమెరాలో రికార్డయినా వీడియో వైరల్ అవుతుంది. టౌన్ షిప్ భద్రతా సిబ్బంది, పోలీసులు, రంగంలో దిగి ఎంక్వయిరీ ప్రారంభించారు. సంస్థకు సంబంధించిన గట్టి భద్రతా చర్యలు ఉన్నప్పటికీ ఇలాంటివి జరగడం వలన అధికారులు భయాందోళనకు గురి అవుతున్నారు. గతంలో వరుస దొంగతనాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా భద్రతా సిబ్బంది పోలీసులు తగిననిగా ఉంచాలని కోరుతున్నారు.

## రేషన్ కార్డుతో లింకు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

**- ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి**
**- బిఆర్ఎస్ ములుగు జియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న**



మంగపేట,(ములుగు) జులై,16(నిజం న్యూస్)రేషన్ కార్డుతో లింకు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి.ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి ఎన్నికల అప్పుడు ఎటువంటి షరతులు చెప్పకుండా అందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు రేషన్ కార్డుతో లింకు పెట్టి రైతులను ఇబ్బంది పెట్టడం సరైనది కాదని బిఆర్ఎస్ జిల్లా ముఖ్య నాయకులు భూక్య జంపన్న అన్నారు.ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) ప్రమాణికంగా పంట లోన్లు మాఫీ చేస్తామని వెల్లడించింది. ఈ క్రమంలో ప్రభుత్వం రిలీజ్ చేసిన రుణమాఫీ మార్గదర్శకాలపై బి ఆర్ఎస్ ములుగు జియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. మంగళవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీకి ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) ప్రమాణికంగా తీసుకుంటామని ప్రభుత్వం చెప్పిందని.. మరీ రేషన్ కార్డులు లేని రైతుల పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసినవి మార్గదర్శకాలు కాదని, రైతులను మభ్యపెట్టేందుకు ప్రభుత్వ ప్రయత్నాలని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు పంట రుణాలే మాఫీ చేయనట్టు కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరి రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల్లో చెప్పారని.. ఇప్పుడు మాత్రం కొందరికే రుణమాఫీ పరిమితం చేస్తున్నారని భూక్య జంపన్న అసహనం వ్యక్తం చేశారు.

## రామగుండం నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి




రామగుండం జూలై 16, నిజం చెపుతాం. రామగుండం నియోజకవర్గంలోని,అధికారులందరూ.. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల ఉండాలని, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం రోజున కురుస్తున్నటువంటి భారీ వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని పలు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని వర్షపు నీరు నిలవకుండా.. తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన రామగుండం శాసనసభ్యులు, రాజ్ ఠాకూర్ అన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.**
**- రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.**




ఏటూరునాగారం (ములుగు)జూలై 16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:దోమల నివారణకు రెగ్యులర్ గా ఫాగింగ్ చేపట్టాలి.పెండింగ్ పన్నులు వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల వ్యాప్తినీ అడ్డుకట్ట వేయవచ్చని, పారిశుధ్య నిర్వహణను అత్యధిక ప్రాధాన్యతతో చేపట్టాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పారిశుద్ధ్యంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలను క్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా, రోడ్లపై ప్లాస్టిక్ కనిపించకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం వార్డ్ అధికారులు, సానిటేషన్ సూపర్ వైజర్ లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య నిర్వహణ చేసేలా పర్యవేక్షించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ఉంటే ఎక్కువ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటాయని అన్నారు.జిల్లాలో పారిశుధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగటం లేదని, అనేక ప్రాంతాల్లో రోడ్డుపై నీరునిల్వఉండటంగమనించామని అన్నారు. గ్రామాలలో ఫాగింగ్ రెగ్యులర్ గా చేయాలని, వర్షం పడిన తర్వాత నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని ఆమె సూచించారు. నీరు నిల్వ ఉండటం ద్వారా దోమలు పెరిగి వ్యాధిగ్రస్తులు అవుతారనే అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లతో సమన్వయం చేసుకొని ప్రజలకు పారిశుధ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో నీరు నిల్వ అధికంగా ఉండే వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలాల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్ లను నేరుగా తనిఖీ చేసి పరిసరాలు పరిశుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, వంట చేసే ప్రాంతాలలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలని, ఫుడ్ పాయిజనింగ్, సీజనల్ వ్యాధులు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని మండల పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో ఉదయం 7 గంటలకు పర్యటిస్తూ డ్రై డే నిర్వహించాలని అన్నారు.జిల్లాలో ప్లాస్టిక్, చెత్త అధికంగా ఉండటానికి వీలు లేదని, జిల్లాలో ఉన్న డ్రైయిన్ లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. సెగ్రిగేషన్ షెడ్ పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను సూచించారు. జిల్లాలో ఉన్న ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకటనారాయణ, ఎంపీడీవో లు ఎంపీ ఓలు,పంచాయతీ సెక్రెటరీలు, టెక్నికల్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే డా మురళి నాయక్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 16,( నిజం న్యూస్)ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత గూడూరు మండల అభివృద్ధికి గాను 20 కోట్ల రూపాయలు మంజూరు చేపించానని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర భూక్యా మురళీ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు 20 లక్షల 20 వేల320/-రూపాయలబికల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.బి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సేద్యం చేయని కొండలు , గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు రైతు బంధు తీసుకున్నారని , కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా పై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటీ రైతుల నుంచి సలహాలు సూచనలు తీసుకొని రైతులకు లబ్ధి చేకూరే విధంగా రైతు భరోసా , ఇన్ ఫుట్ సబ్సిడీ , కౌలు రైతులకు రైతు బంధు తదితర విషయాల పై ఒక క్యాలెండర్ ను ఏర్పాటు చేసి ,దానిప్రకారంఅందజేస్తామన్నారు. వికలాంగులకు దసరా నుంచి పెంచిన పెన్షన్ ను అందజేస్తామని ,నియోజకవర్గానికి 3500 ఇందిర ఇండ్ల ను పూరి గుడిసెల్లో నివసించే నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని , వీటి తర్వాత మహిళలకు 2,500 , కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం తదితర సంక్షేమ పథకాలను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు వివిధ విభాగాల నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుసంధా పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళా మణులు లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రెండు లక్షల రుణమాఫీకి రేషన్ కార్డ్ నిబంధన ఎత్తివేయాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.**



కురవి,నిజంచెపుతాం,జూలై,16:రైతుల రెండు లక్షల రుణమాఫీకి రేషన్ కార్డ్ నిబంధన పెట్టడం తో అనేకమంది రైతులకు నష్టం జరుగుతుంది కాబట్టి వెంటనే ఆ నిబంధన ఎత్తివేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.కురవి మండల కేంద్రం సిపిఐ కార్యాలయం నుండి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడం మూలంగా అర్హులైన అనేకమంది రైతు కుటుంబాలు రకరకాల కారణాలతో వేరుపడి కుటుంబాలుగా చలామణి అవుతున్నారని వారందరికీ రేషన్ కార్డు ఉండాలి అనే నిబంధన తెలంగాణ ప్రభుత్వం పెట్టడం మూలంగా తీవ్ర నష్టం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు.

## కురవిలో ఈనెల 18న సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు




**- విజయ సారధి, సిపిఐ జిల్లా కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 16,( నిజం న్యూస్)పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఈనెల 18న కొరవి మండల కేంద్రంలో మహ బాద్ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శిబివిజయసారధి పిలుపునిచ్చారు.డోర్నకల్ మండల కేంద్రం లో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి విజయసారధి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాలన గావిస్తున్న బిజెపి మతతత్వవిధానాలతో,విద్వేషపూరిత, విభజన రాజకీయాలు చేస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలతో జాతి సంపదను కొద్దిమంది వ్యక్తులకు దోచిపెడుతుందని విమర్శించారు.రాజ్యాంగ సంస్థలైన ఈడి సిబిఐ లాంటి సంస్థలను ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేయడానికి ఉసిగొలుపుతూ, ప్రజాస్వామ్య విలువలనుతుంగలోతొక్కుతుందని,రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగించడాన్ని నిరసిస్తూ రాబోయే రోజులలో సిపిఐ పార్టీని మరింత బలవపేతం చేయడానికి, క్షేత్రస్థాయిలో ప్రజలను ప్రజా ఉద్యమాలకు సమీకరించడానికి కురవిలో పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశాలనునిర్వహిస్తున్నామని వీటి విజయవంతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.రైతు ఋణ మాఫీ లో రేషన్ కార్డు నిబంధన వలన గత ప్రభుత్వం నాలుగేళ్లు గా కొత్త రేషన్ కార్డ్సఇవ్వనందున అట్టినిబంధనసడలింపుచేయాలని కోరారు .సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, నెల్లూరి నాగేశ్వర్ రావు,డోర్నకల్ మండల కార్యదర్శి తురక రమేష్,కే ప్రబెష్,జన్ను స్వామి, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రినిడి అడిక్షన్ సెంటర్ ను సందర్శించిన మంచిర్యాల డిసిపి



రామగుండం జూలై 16, నిజం చెపుతాం మంగళవారం రోజున రామగుండం కమిషనరేట్ మంచిరాల జోన్ డిసిపి ఏ. భాస్కర్ మంచిర్యాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించి, ఆవరణను పరిశీలించి, సూపరింటెండెంట్, ఆర్ఎంఓ,డ్యూటీ వైద్యులతో ..మాట్లాడి అన్ని శాఖల,ప్రభుత్వం మత్తు పదార్థాల నిర్మూలనకు వ్యతిరేకంగా.. తీసుకుంటూ చర్యల్లో భాగంగా ముఖ్యంగా పునరావాస కేంద్రం ( రీ హ్యాబిటేషన్ సెంటర్ ) పనితీరును అడిగితెలుసుకొన్నారు. ఆసుపత్రి ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్కు సూచించారు.అదే విధంగా ఆసుపత్రిలో నిర్వహింస్తున్న పోలీస్ అవుట్ పోస్ట్ విధులు నిర్వహిస్తున్న అధికారులను 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సి.సి.టి.వి. కెమెరాల నిర్వహణ గురించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడము జరిగింది.డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ పాల్గొన్నారు.

## ప్రయివేటు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



ఏటూరునాగారం జూలై16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ ములుగు ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యఏటూరు నాగారం లోని ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాషా హాస్పిటల్ ఏటూరు నాగారం ప్రైవేటు లో తనిఖీ చేయడం జరిగింది.తనిఖీ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులకు ఆసుపత్రిని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో పేర్కొన్న దాని ప్రకారంగా నడపాలని ఆదేశించారు. పేషంట్ కేస్ షీట్ ను ఇన్ పేషెంట్లకు తప్పనిసరిగా పేషెంట్ కు సంబంధించిన, వ్యాధికి సంబంధించిన సమాచారాన్నిపొందుపరచాలని, ఆసుపత్రి బెడ్స్ స్థాయిని అనుమతి తీసుకున్న దాని ప్రకారం మాత్రమే ఉపయోగించాలని, పేషంట్స్ కు సంబంధించిన సేవలకు వాటి యొక్క ప్రైస్ లిస్ట్ రిసెప్షన్ కౌంటర్ వద్ద ప్రదర్శించాలని, ఆస్పత్రి ఆవరణలో కానీ ఆసుపత్రిలో కానీ పరిశుభ్రత పాటించాలని,మలేరియా డెంగు టైఫాయిడ్ లాంటి సంక్రమణ వ్యాధులకు సంబంధించిన రోగనిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్ అని తేలిన వారు లేదా చికిత్స కొరకు వచ్చిన వారి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలుపాలని ఆదేశించారు. వీటికి సంబంధించి పాషా హాస్పిటల్ ప్రైవేటు ఏటూరునాగారం వారికి నోటీసు అందజేయడం జరిగింది. అనంతరము ఎలాంటి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఆరాధ్య ప్రైవేట్ హాస్పిటల్ ఏటూరు నాగారం ను తనిఖీ నిర్వహించారు.వారికి నోటీసు జారీ చేయడం జరిగింది .జిల్లాలో ఎవరైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతి లేకుండా ఆస్పత్రులు లేదా రోగనిర్ధారణ పరీక్షల కేంద్రాలు నిర్వహించినట్లయితే తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం శిక్షలకు గురి అవుతారని హెచ్చరించారు. ఆసుపత్రులు నిర్వహించు వారు లేదా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారు ముందస్తుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ,దరఖాస్తులో పేర్కొన్న దాని ప్రకారంగా సరియైన డాక్యుమెంట్స్ సమర్పించి అనుమతి తీసుకున్న తర్వాతనే ఆసుపత్రి గాని లేదా రోగనిర్ధారణ పరీక్ష కేంద్రం గానీ నడపాలని లేనట్లయితే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఈనెల 21న "అందరి టీవీ" ఆధ్వర్యంలో టాలెంట్ షో.

**- పట్టణంలోని కొత్త బజారు బస్టాండ్ పక్కన ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఈ టాలెంట్ షో జరుగును.**
**- వయస్సు తో నిమిత్తం లేకుండా ఈ టాలెంట్ షోలో పాల్గొనవచ్చునని అందరి టీవీ స్టాప్ రిపోర్టర్ సీతారాం నాయక్ తెలిపారు.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 16,( నిజం న్యూస్). మహబూబాబాద్ టౌన్ మహిళలుగోరింటాకు పండగ ఘనంగా జరుపుకున్న సందర్భంగా మహబూబాద్ టౌన్ మహిళలు "అందరి టీవీ" చక్కటి పాట కంపోజ్ చేసి మహిళలకు గిఫ్టుగా పంపించడం జరిగింది. 21వ తారీఖున "అందరి టీవీ" టాలెంట్ షో కి వయసుతో సంబంధం లేకుండా ఈ టాలెంట్షోలోపాల్గొనవచ్చును. మహబూబాద్ కొత్త బజార్ బస్టాండ్ సమీపంలో నీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఈ టాలెంట్ షో "అందరి టీవీ" ఆధ్వర్యంలో జరుగుచున్నది. టాలెంట్ ఉన్న ప్రతి ఒక్కరు "అందరి టీవీ" టాలెంట్ షో లో పార్టిసిపేట్ చేయండి. మీ టాలెంట్ ని చూపించుకోండి. మంచి అవకాశం "అందరి టీవీ" తరపున వచ్చింది. కాబట్టి అందరూ సద్వినియోగం చేసుకోవాలని "అందరి టీవీ"మహబూబాబాద్ స్టాఫ్ రిపోర్టర్ సీతారాం విజ్ఞప్తి చేశారు.

## నిమ్మగడ్డ సుబ్బారావు మరణం గుంటూరుపల్లిలోతీరని లోటు



వరంగల్ ప్రతినిధి జూలై 16నిజం న్యూస్ వరంగల్ సంగెం బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర పార్టీ నాయకులు వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు ఆరోగ్యం బాగా లేనందువలన చికిత్స పొందుతూ కొద్ది సేపటి క్రితం మరణించడం జరిగింది.ఇట్టి దహన కార్యక్రమాలు రేపు ఉదయం స్వగ్రామం గుంటూరు పల్లి గ్రామంలో సంగెం మండలం అంతక్రియలు జరుగుతాయని.బిఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలపడం జరిగింది

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**- టిఆర్ఎస్ పార్టీ తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు సామెల్ రాజు.**




మహేశ్వరం, జూలై 16 నిజం, న్యూస్ ప్రతినిధి:అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని టీఆర్ఎస్ పార్టీ తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు సామెల్ రాజు అన్నారు. సోమవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ముట్టడి సందర్భంగా పోలీసుల అక్రమ అరెస్టులను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు నిర్బంధాలు ఇలాగే వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ నాయకుల పై కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు.

## ప్రజాస్వామ్య విలువ లేకుండా పాలన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**- నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ.**

మహేశ్వరం, జూలై 16 నిజం, న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్య విలువలు అడుగంటి పోతున్నాయని, విలువలు లేకుండా పాలన చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ అన్నారు. సోమవారం ఖిల్ల మైసమ్మ దేవాలయం ఆవరణలో బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ పాటించకుండా చెక్కులను పంపిణీ చేయడానికి వ్యతిరేకిస్తూ మంగళవారం గ్రీన్‌హిల్స్ కాలనీలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా సేవలందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని కాంగ్రెస్ నాయకులు అవమానించారని, ప్రజాస్వామ్యంలో ఓటమిపాలైన కిచెన్నగారి లక్ష్మారెడ్డి ని ప్రోటోకాల్ లేకున్నా ప్రభుత్వ కార్యక్రమాల్లో స్టేజి పైకి పిలిచి చెక్కులు పంపిణీ చేయించడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని,



ప్రజాపాలనలో కాంగ్రెస్ నాయకులు తెచ్చిన మార్పు ఇదేనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిత్యం అత్యాచారాలు, దోపిడీలు జరుగుతుంటే ఈ ప్రభుత్వం కళ్లు మూసుకొని పరిపాలన చేస్తుందని విమర్శించారు. నిరుద్యోగులంతా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం వారిని నిర్దక్షిణంగా అనగదొక్కేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్న ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణలో సంపద సృష్టించి దేశంలోని నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వెంటనే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి, బడంగ్ పేట కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సురకంటి అర్జున్, బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, బడంగ్ పేట కార్పొరేటర్ ఏనుగు రామ్ రెడ్డి, నాయకులు ఆకుల అరవింద్, కొంద్ర శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

**- రేవంత్ మిత్రమండలి నాయకులు..**



మాడ్గుల జులై 16( నిజం చెపు తాం): ఋణమాఫీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకాలు విడుదల చేయడంతో రేవంత్ మిత్రమండలి నాయకులు జింకల భాస్కర్, హుస్సేన్,సూదిని గోవింద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు శాసనసభ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రెండు లక్షల రుణమాఫీ పై ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేయడంతో రేవంత్ మిత్రమండలి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా రైతుబంధుపై రైతుల అభిప్రాయ సేకరణ పూర్తయిన వెంటనే ఎకరానికి 7500 / రూపాయలు రైతు ఖాతాలో జమ చేసి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని రేవంత్ మిత్రమండలి నాయకులు తెలిపారు.

## ఫోటో కాల్ రగడ విడ్డూరంగా ఉంది

**- గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు.**

**- మాజీ ఎంపీపీ రఘు మా రెడ్డి.**

మహేశ్వరం, జూలై 16 నిజం, న్యూస్ ప్రతినిధి:మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫోటో కాల్ రగడపై మాజీ ఎంపీపీ రఘు మా రెడ్డి అసహనం వ్యక్తపరిచారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు కూన యాదయ్య, వత్తుల రఘుపతి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, శివగంగ దేవాలయ చైర్మన్ ఆల్లె కుమార్ తో కలిసి ము ఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక మంత్రిగా నీవు మహేశ్వరం, మహేశ్వరం నియోజకవర్గంలోనే గాక రంగారెడ్డి జిల్లాలోనే ఏవన్ షోగా వ్యవహరించారని ఆయన అన్నారు. నీవు ఉన్నన్ని రోజులు ఏ ఒక్క కిందిస్థాయి నాయకులను ఎదగనీయకుండా కట్టిపెట్టారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలకు మతాలకు సముచిత న్యాయం కల్పించబడుతుందన్నారు. ఆర్కె పురంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి, కేఎల్ఆర్ పాల్గొనటాన్ని ఆయన స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అడ్డుపడుతున్నందున మీరు కక్ష రాజకీయాలకు తెరలేపుతున్నారని



ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దయతోనే నేడు ఈ స్థాయికి ఎదిగారని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. మీరు ఎన్ని ఎత్తులు వేసిన మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ కు మేమంతా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. నాయకులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసే రకం నీదని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి అమ్ముడుపోయిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీకి, మహేశ్వరం నియోజకవర్గంలో నీకే దక్కిందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శిస్తే ఇకపైన సహించేది లేదని అన్నారు. గడీల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని ప్రజలు ప్రజాపాలనలో సంతోషంగా ఉన్నారని అన్నారు. బోనాల పండుగలను పురస్కరించుకొని నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ దేవాలయాల అభివృద్ధికి 20 కోట్ల రూపాయలను మంజూరు చేయించి నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఏది అని అడుగుతున్నారు కానీ గతంలో మూడు ఎకరాల భూమి, దళిత బందు ఏమైందని ఎందుకు అడగలేదని సభ్యులు ముక్తకంఠంతో నిలదీశారు. గతంలో బడంగ్పేట్ మేయర్ విషయంలో ఫోటో కాల్ పాటించకుండా మేయర్ ను అవమానించిన చరిత్ర నీకు ఉందని అన్నారు. నియోజకవర్గంలో రాజకీయ లబ్ధి పొందేందుకే ఫోటో కాల్ రగడ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఒక కొత్త రాజకీయాలకు తెర లేపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన యాదయ్య, ఒత్తుల రఘుపతి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్, ఆంధ్యా నాయక్, ఇంద్రకంటి నరసింహ గౌడ్, మురళీధర్ రెడ్డి, గద గూటి జంగయ్య, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు నందిగామ నరసింహ, ఉపాధ్యక్షుడు వత్తుల నారాయణ, బురమోని నరసింహ యాదవ్, రాజు నాయక్, పాండు నాయక్, కృష్ణా నాయక్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విప్రో కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**- బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్.**






మహేశ్వరం, జూలై 16 నిజం, న్యూస్ ప్రతినిధి:విప్రో కంపెనీలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్ అన్నారు. మంగళవారం చలో విప్రో కంపెనీ చేపట్టిన సందర్భంగా ఆయన మహేశ్వరం మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్ ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానికులు ఉద్యోగాల కోసం వెళితే ఏదో రకరకాల కారణాలు చెప్పి వెనక్కి పంపుతున్నారని ఆయన మండిపడ్డారు. గత మూడేళ్లుగా కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ఏ కారణం లేకుండా తొలగించేస్తున్నారని అన్నారు. కంపెనీలో పని చేస్తున్న కార్మికులను దశల వారీగా తొలగించే కుట్రలను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తొలగించిన కార్మికులను వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని లేకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు పంతు నాయక్, పాండు నాయక్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఫరీద్ నాయకులు నరేష్, సాయి, రాజు, రఘు, చింటూ, విక్రమ్, గణేష్, చందర్, రాఘవేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై మార్గదర్శకాలతో ఏజేన్సీ గిరిజనేతరుల రైతుల్లో ఆందోళనలు

**- షరతులు వర్తించవని రైతుల్లో ఆందోళన**

**- బ్యాంకులకు ఫార్మాట్ విడుదల చేయని ప్రభుత్వం**

**- ఏజేన్సీ మండలాల్లో అందరి రైతులకు పంట రుణ మాఫి వర్తించేనా**

బయ్యారం:జులై.16.(నిజం చెపుతాం )పంటలు పండించేందుకు బ్యాంకులలో రైతులు తమ భూములను తాకట్టుపెట్టి తీసుకున్న పంట రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, మండలంలోని గిరినేతరుల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ పై ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలలో షరతులు విధించడంతో షరతులకు దూరంగా ఉన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివిధ బ్యాంకుల ద్వారాకొంత మంది రైతులు పాసు పుస్తకాలతో రుణాలు తీసుకున్నారు.మరికొంతమంది ఏజేన్సీ యాక్టుతో పహాణి లపై అప్పులు పొంది వాటిని వడ్డీలు కడుతూ అసలు అలానే బ్యాంకు లలో పేరుక పోయినట్లు సమాచారం. ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా చేసుకుంటామని తెలిపింది. కొంతమంది గిరిజనేతర రైతులు తమ బంగారం తాకట్టు పెట్టి ,తమ వ్యవసాయ సాగు భూముల పహాణి నకలు ఇచ్చి బ్యాంకు రుణం పొంది వారి వ్యవసాయ సాగు చేశారు.వీరికి ప్రభుత్వం నుండి రుణ మాఫీ క్లారిటీ లేదు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏజేన్సీ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నకు ఇక్కడి రైతులు సామాన్య ఓటర్ లు మునుపెన్నడు లేని విదంగా ఓట్ల రూపంలో రైతులు బ్రహ్మ రథం పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే,అన్ని రకాల పంట రుణాలు మాఫి అవుతాయని ఆశ పడ్డారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలుగా మాఫి కోసం ఏజేన్సీ రైతులు ఎదురు చూస్తున్నారు. నేతలు వచ్చే నెల ఆగస్టు 15 నాటికి రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని 2018 డిసెంబర్ 12వ తేదీ నుంచి





2023 డిసెంబర్ 9వ తేదీ వరకు పంట రుణాలు తీసుకున్న వారికి వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. పంట రుణాలు పొందిన రైతుల వివరాలను పంపించాలని బ్యాంకర్లకు ఫార్మాట్ విడుదల చేసి ఆదేశించింది. రెండు లక్షల లోపు రుణాలు పొందిన రైతుల వివరాలు జిల్లాలో ఏ శాఖ అధికారుల వద్ద సమాచారం లేకపోవడం శోచనీయం. 2018 డిసెంబర్ 12వ తేదీ నుంచి వాణిజ్య , ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల్లో, సహకార బ్యాంకులు, సొసైటీలో ఎవరు ఎంత రుణాలు తీసుకున్నారు వివరాల లెక్క తీయాల్సి ఉంది స్వల్పకాలిక రుణాలు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ఈకోణంలో కూడా వివరాలను బ్యాంకర్లు బయటకు తీయాలి .కాగా రుణమాఫీకి రేషన్ కార్డు లింక్ చేయడంతో జిల్లాలో రేషన్ కార్డు ఉన్న రైతులకే రుణమాఫీ వర్తించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జిల్లాలో గల 17 మండలాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న రైతులు 1,50 లక్షల మంది ఉన్నారు. దీనిలో 5 మండలాలు కొత్తగూడ ,గంగారం ,గూడూరు, బయ్యారం ,గార్ల ,ట్రైబల్ యాక్ట పరిదిలో ఉన్నాయి , సుమారుగా 60 నుండి 70 వేల మంది గిరిజన, గిరిజనేతర మధ్య , చిన్న ,సన్న కారు రైతులు ఉన్నారు. వీరిలో రేషన్ కార్డులతో పాటు రుణాలు ఎంత మంది తీసుకున్నారన్న వివరాలను తీయాల్సి ఉంది. ఎక్కువగా చిన్న సన్నకారు రైతులకే రుణమాఫీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి వివరాల సేకరణకు ప్రతి బ్యాంకుకు ఒక నోడల్ అధికారిని నియమించగా ప్రభుత్వం ఇచ్చిన ప్రొఫార్మాలో డేటాను నమోదు చేయాల్సి ఉంది ఖచ్చితమైన డేటా ఇవ్వకపోతే వారిపై కఠినంగా ఉంటామని ప్రభుత్వం హెచ్చరించింది.ఇలాంటి పరిస్థితుల్లో గిరిజనేతరుల రైతులలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ఏజేన్సీ లో సాగు భూముల పట్టాలు లేని వారికి రుణ మాఫీ వర్తిస్తుందో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన కమిటీ ప్రకటించిన జిల్లా అధ్యక్షురాలు అరుణతార

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జూలై 16 (నిజం చెపుతాం న్యూస్)కామారెడ్డి జిల్లా నూతన కమిటీని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే అరుణతార నియమించినట్లు తెలిపారు జిల్లా ఉపాధ్యక్షుడిగా శంకరి విట్టల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాలకుంట రాము కృష్ణ పటేల్ వెంకట్ కోశాధికారిగా బసవ రెడ్డి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నవీన్ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మరో 22 మందిని నియమించినట్లు జిల్లా అధ్యక్షురాలు పేర్కొన్నారు



## లిఫ్ట్ ఇరిగేషన్ కమిటీని రద్దు చేయాలి



లోకేశ్వరం, జూలై 16 (నిజం చెబుతాం)లోకేశ్వరం మండలం లోని గడ్ చందా గ్రామంలోని లక్ష్మీనరసింహ లిఫ్ట్ ఇరిగేషన్ కమిటీని వెంటనే రద్దు చేయాలని గడ్ చందా గ్రామ రైతులు మంగళవారం నిర్మల్ కేంద్రంలోని డీసీఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. లిఫ్ట్ ఇరిగేషన్ కమిటీ మాహ సభా సమావేశాలు నిర్వహించకుండా, సొసైటీ ఖాతాను నిర్వహించకుండా, వారికి ఇష్టం వచ్చిన విధంగా డబ్బులు వసూలు చేస్తూ డబ్బులను వారి అవసరాలకు వినియోగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్లు బాగానే ఉన్నా వాటికి రిపేర్ చేయాలని రైతుల డబ్బులను వృధా చేస్తున్నారని అన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం.. చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి

**- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే వారే లేరా?**

**- వర్షపు నీరు నిల్వతో ప్రమాదాలతో పాటు ప్రజలకు, వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బంది**

**- అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ సమస్య కనిపించడం లేదా?**

**- మా సమస్య కాదులే అని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదా?**

చేవెళ్ల, జూలై 16 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ ముందు ఉన్న జాతీయ రహదారి చెరువును తలపిస్తుంది. గత కొన్ని నెలల నుంచి ఆ రోడ్డు గుంతలతోనే దర్శనమిస్తుంది. ఈ విషయాన్ని పలువురు చాలా సార్లు సోషల్ మీడియా ద్వారా వైరల్ చేసినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ఆదివారం రోజు నుంచి చిన్నగా కురుస్తున్న వర్షానికి జాతీయ రహదారిపై నీరు నిలిచి చెరువును తలపిస్తుంది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షానికే నీరంతా ఆ పెద్ద గుంతలో చేరడంతో, ఈ రోడ్లలో ప్రయాణం చేయాలంటే నరకం అనుభవిస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోకాళ్ల లోతు నీరు నిలువ ఉంటోందని వాపోతున్నారు. దీంతో ఈ మార్గంల్లో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇదే జాతీయ రహదారిపై అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎంతోమంది నిత్యం తమ తమ వాహనాల్లో ప్రయాణిస్తూ ఉంటారు. కానీ ఎవరు మాత్రం పట్టించుకోవడం లేదు, ఎందుకంటే ఈ సమస్య మాది కాదులే అని అనుకుంటున్నారో ఏమో మరి, నాయకులకు, అధికారులకు ప్రజాప్రతినిధులకు పట్టింపు కూడా లేకపోవడం స్థానిక ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ జాతీయ రహదారిపై వర్షపు నీరు ఎప్పటికీ ఇలాగే ఉండాలా? తొలగించే పరిష్కార మార్గం లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు, ప్రజా



ప్రతినిధులకు సామాన్య ప్రజలు పడే ఇబ్బందులు పట్టావా? ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా? ప్రజలు ఇబ్బందులు పడి ప్రమాదాల భారిన పడుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోరా? అంటే అవుననే సమాధానమే వస్తున్నట్లు కన్పిస్తుంది. నెలల తరబడి వర్షపు నీరు నిల్వ ఉండి, ప్రజలకు వాహనదారులకు ముఖ్యంగా బతుకుదెరువుకోసం వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారస్తులు వారి షాపుల వద్ద నీరు నిల్వ ఉండి వ్యాపారాలు జరగక ఎన్నో ఇబ్బందులు పడుతున్నా ఎవరికీ పట్టింపు లేదా? అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ జాతీయ రహదారి నుండి నిత్యం వేల మంది ప్రజలు ప్రయాణిస్తుంటారని అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చేయాలని మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై వర్షపు నీరు నిల్వకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇంతలో కొత్త రోడ్డు ఎలాగో వేయరు, కనీసం పాడైన రోడ్లకు మరమ్మతులైనా చేపట్టాలని కోరుతున్నారు.

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ పక్కన కుంగిన రోడ్డు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 16, ( నిజం న్యూస్) ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు జరుగుతున్నాయి, కురుస్తున్న వర్షాలకు పిల్లర్ల పక్కన నీరు చేరి రోడ్డు కుంగింది మంగళవారం ఉదయము రెండున్నర అడుగుల లోతు రోడ్డు కుంగిందని అంటున్నారు, వివరాల్లోకెళ్తే ఉప్పల్ జిహెచ్ఎంసి డి ఆర్ ఎస్ ట్రాఫిక్ అధికారులు రంగంలోకి దిగి ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా గోయి మూసే ప్రయత్నం చేస్తున్నారు ముఖ్యంగా ఎలివేటెడ్ కారిడార్ పనులలో లోపల వల్లే ఇలా జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఉప్పల్ నుండి వరంగల్ కు ప్రధాన రహదారి కాబట్టి నిత్యము వాహనాలు తిరుగుతుంటాయి భవిష్యత్తులో కూడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిపుణుల చేత రోడ్డును సర్వే చేయించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు, అధికారులు రోడ్డున తవ్వి రెండున్నర ఫీట్ల నుంచి పై వరకు రోడ్డును పూడ్చి ఎలాంటి ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా రోడ్డును మరమ్మత్తు పనులు చేస్తాము అని అన్నారు

## ఘనంగా ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు



చందుర్తి జులై 16(నిజం న్యూస్):బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుక చందుర్తిలో ఘనంగా జరిగింది. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్ మాట్లాడుతూ "ఉమ్మడి కరీనగరం జిల్లా లో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషిచేసి, అనేకమంది జాతీయవాదులను పార్టీలో ఉన్నత స్థాయిలో ఉంచిన ఘనత ప్రతాప రామకృష్ణదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిత్రం తిరుపతి, పెరుక గంగరాజు, బందెల వెంకటేశం,గడికొప్పుల జీవన్, అంబాల శ్రీకాంత్, చింతకుంట సాగర్, మార్త రాజు, మెంగని రాజేందర్, పంచరుపుల దివ్యాసాగర్, మోతుకూపల్లి తిరుపతి, బొల్లు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్, జాయింట్ సెక్రటరీగా జక్కుల అన్వేష్



తంగళ్లపల్లి, జూలై 16, నిజం చెపుతాం)బీ నేషనల్ హ్యూమన్ రైట్స్, జస్టిస్ మూమెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లా, జాయింట్ సెక్రటరీగా జక్కుల అన్వేష్ నియాకమయ్యారు. ఈ సందర్భంగా అన్వేష్ తన నియమాకానికి సహకరించిన నేషనల్ హ్యూమన్ రైట్స్, జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హమీద్, జాతీయ అధ్యక్షుడు మొహమ్మద్ అర్షద్ ఖాన్, జాతీయ చీఫ్ సెక్రటరీ, సయ్యద్ షబ్బీర్ అలీ మదాని లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట అవగాహన ర్యాలి




రాజన్న సిరిసిల్ల, జూలై 16, (నిజం చెపుతాం) అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా13వ వార్డులో మహిళా అభి వృద్ధి, శిశు సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో భాగంగా తల్లి దండ్రులకు, బాలలను అంగన్వాడి సెంటర్లో చేర్పించండి అని, వార్డులో ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ శైలు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లను బాలల సంరక్షణ, పౌష్టికమైన ఆహారం, నాణ్యమైన వారికి సంబంధించిన విద్యను బోధించడంలో అంగన్వాడి కేంద్రం కేంద్రాలను తికర్ణ శుద్ధితో ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు పర్యావేక్షిస్తున్నారని, వీటిని అందరూ వినియోగించు కోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్ లక్కిరెడ్డి రజిని, ఆశ వర్కర్ వర్షా, అంగన్వాడి పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాజా మాజీ ఎంపీపి, ఎంపీటీసీలకు ఆత్మీయ సత్కారం



తంగళ్లపల్లి, జూలై 16, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ లో మండల తాజా మాజీ ఎంపిపి పడిగెల మానస రాజు, ఎంపీటీసిలకు ఆత్మీయ సత్కారం చేసి శాలువాలు, మేమొంటోలు అందజేసి సత్కరించిన సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఈ సందర్భంగా మాజి ఎంపిపి మానస రాజు మాట్లాడుతూ, విరమణ పదవికే కాని ప్రజా సేవకు కాదని, పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్యాక్స్ చైర్మన్ లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు వేణు గోపాల్ రావ్, మాజీ సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, కందుకూరి రామ గౌడ్, సద్ద రోజ, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మండలంలోని తాజా మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు



వేములవాడ,జూలై 16,(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జన్మదినం సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బుద్ధ విగ్రహాన్ని ఆయనకు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, రేగుల మల్లికార్జున్, కుమ్మరి శంకర్, గోపు బాలరాజు, సగ్గు రాహుల్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు మాట ఇచ్చాం నెరవేరుస్తాం

**- త్వరలోనే రైతులకు రుణమాఫీ**
**- రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వాక్యాలు అర్థరహితం**
**- రేషన్ కార్డుంటేనే రైతు రుణ మాఫీ వర్తిస్తుందని జరుగుతున్న ప్రచారం సరైనది కాదు**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ,జులై 16,(నిజం చెపుతాం) రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వాక్యాలపై ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రెస్ నోట్ విడుదల చేసారు.రుణ మాఫీకి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఒక యూనిట్గా పరిగణిస్తుంది.అర్హులైన రైతు కుటుంబాలందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుంది. ఈ విషయంలో అనుమానాలు,అపోహలకు తావు లేదు.గతంతో పోలిస్తే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అదనపు నిబంధనలేమీ విధించలేదు. ఒక్కో రైతు కుటుంబం యూనిట్గా రుణమాఫీ వర్తిస్తున్నందున, ఆ కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డుల డేటాబేస్ ను ప్రభుత్వం వినియోగిస్తుంది.గతంలో 2014, 2018లో లక్ష రూపాయల రుణ మాఫీకి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలనే కొత్త ప్రభుత్వం కూడా పాటించింది..గత ప్రభుత్వం మభ్యపెట్టినట్లుగా దాచిపెట్టినట్లుగా కాకుండా,అందరికీ అర్థమయ్యేలా రుణమాఫీ విధి విధానాల ఉత్తర్వులను జారీ చేసింది.గత ప్రభుత్వం 2020 మార్చి 17న జారీ చేసిన రైతుల రుణ మాఫీ జీవోలోనూ ఇదే విషయాన్ని ప్రస్తావించింది. అప్పటి జీవో నెం. 148లోని సెక్షన్ (బి) ఆరో నిబంధనలో అందుబాటులో ఉన్న డేటా బేస్ ఆధారంగా రైతుల కుటుంబాన్ని నిర్ధారించటంతో పాటు, ఒకటికి మించి లోన్లు తీసుకున్న వారిని గుర్తించి బ్యాంకులు ఇచ్చిన జాబితా తుది పరిశీలన జరుగుతుంది అని స్పష్టంగా ప్రస్తావించింది.కుటుంబాలను నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర అప్పుడైనా ఇప్పుడైనా రేషన్ కార్డుల డేటాబేస్ తప్ప మరొకటి అందుబాటులో లేదు.ఆ విషయాన్ని గత ప్రభుత్వం దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టింది. కానీకాంగ్రెస్ ప్రభుత్వం ఆ విషయాన్ని కూడా ప్రజలకు తెలియజేసేలా పారదర్శకతను పాటించింది.అంత మాత్రాన రేషన్ కార్డుంటేనే రైతులకు రుణ మాఫీ వర్తిస్తుందని జరుగుతున్న ప్రచారం సరైనది కాదు. రుణమాఫీకి రైతుకుటుంబం యూనిట్ గా పరిగణిస్తున్నందున ఆ కుటుంబాన్ని నిర్ణయించడానికి మాత్రమే రేషన్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని రైతులందరూ గుర్తించాలి.రాష్ట్రంలో ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులున్నాయి. ఈసారి రుణమాఫీ పథకం దాదాపు 30 లక్షల మంది రైతులకు వర్తిస్తుందని వ్యవసాయ శాఖ ఇప్పటికే బ్యాంకులు ఇచ్చిన డేటా ఆధారంగా అంచనా వేసింది.గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దేశమందరి దృష్టిని ఆకర్షించేలా భారీ మొత్తం ఈ పథకానికి రూ.31 వేల కోట్ల నిధులు కేటాయించింది.దీంతో రాష్ట్రంలో దాదాపు 30 లక్షల రైతు కుటుంబాలు రుణ విముక్తి పొందుతాయి.రేషన్ కార్డు లేని అర్హులైన రైతు కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అలాంటి రైతులెవరైనా ఉంటే వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆన్లైన్ పోర్టల్ ద్వారా లేదా మండల స్థాయిలో ఏర్పాటు చేసే హెల్ప్ లైన్ సెంటర్లలో ఫిర్యాదు చేయాలి. 30 రోజుల్లో అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి అర్హులైతే రుణమాఫీ అందిస్తారు.రుణమాఫీపై సమగ్రమైన ఫిర్యాదుల పరిష్కార విభాగాన్ని వ్యవసాయ శాఖ ఏర్పాటు చేస్తుంది. దీని ద్వారా తమ రికార్డులలో పొరపాట్లు ఉంటే రైతులు వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది.జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి, డివిజన్, మండల వ్యవసాయాధికారులు ఫిర్యాదుల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరి ఫిర్యాదును పరిష్కరించేందుకు సిద్దంగా ఉంది.గత ప్రభుత్వం కటాఫ్ తీసుకున్న 12 డిసెంబర్ 2018 నుండి తీసుకున్న పంట రుణాలన్నింటినీ ప్రభుత్వం ఈసారి రైతు రుణమాఫీ పథకం పరిధిలోకి తెచ్చింది. అంతకు ముందు తీసుకున్న రుణాలకు కూడా వర్తింపజేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లు అర్థరహితమైనవి.పీఎం కిసాన్ పథకం నిబంధనలతో రాష్ట్రంలోని రైతుల్లో ఎక్కువ మంది రుణమాఫీ అర్హత కోల్పోతారనే ప్రచారంలోనూ వీసమెత్తు నిజం లేదు.నిజానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్) పథకం వ్యవసాయమే ఆధారంగా జీవించే అర్హులైనరైతులకు వర్తిస్తుంది.కేవలం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ చైర్మన్లు,రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు, రూ. 10 వేలకు మించి పెన్షన్ అందుకునే రిటైర్డ్ ఉద్యోగులు, అధిక ఆదాయం ఉండిఐటి పన్ను కట్టేవారు మాత్రమే పీఎం కిసాన్ పథకం నుంచి కేంద్ర ప్రభుత్వం మినహాయించింది.పీఎం కిసాన్ మినహాయింపులను రాష్ట్ర ప్రభుత్వం వద్ద డేటా లభ్యంగా ఉన్నంత వరకు ఆచరణాత్మకంగా అమలు చేస్తుందని తాజా రుణమాఫీ పథకం నిబంధనల్లో ఉంది.వాస్తవానికి ఇప్పటివరకు ప్రభుత్వం వద్ద ప్రభుత్వ ఉద్యోగుల డేటా తప్ప మిగతావేవీ అందుబాటులో లేవు. దీంతో సీఎం కిసాన్ నిబంధనలతో అర్హులైన రైతులెవరూ ఈ రుణమాఫీకి దూరం అయ్యే పరిస్థితి లేనే లేదు.గతంలో పదేండ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసింది. పదేండ్లలో రెండుసార్లు కలిపినా కేవలం రూ. 28 వేల కోట్లు రుణమాఫీ చేసింది. 2014లో రూ.16 వేల కోట్లు మాఫీ చేసింది. 2018లో దాదాపు రూ.12 వేల కోట్లు మాఫీ చేసింది.2014 నుంచి 2018 వరకు విడతల వారీగా నాలుగేండ్లు రైతుల ఓట్లు గుర్తుకు వచ్చినప్పుడు దఫదఫాలుగా రుణమాఫీ నిధులు ఖాతాల్లో వేసింది.దీంతో రైతులపై వడ్డీ భారంతో పాటు కొత్త రుణాలు తీసుకోలేక ఇబ్బందులు పడ్డారు.2018లో రెండోసారి లక్ష రూపాయల రుణమాఫీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఎన్నికల ఏడాది వచ్చేంతవరకు రుణమాఫీ చేయకుండా మోసం చేసింది. చివరకు రూ.8579 కోట్లు రైతులకు చెల్లించకుండా ఎగ్గొట్టింది. దాదాపు 12 లక్షల మంది రైతులను మోసం చేసింది.

## పెద్ద మొత్తంలో ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు పక్కదారి...?



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జూలై 16 (నిజం చెపుతాం న్యూస్)కొన్ని చోట్ల ప్రభుత్వ ఉద్యోగుల చేతివాటం...?ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల దగ్గర ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు...?నిరుపేద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి పాత పుస్తకాలతోనే సర్దుబాటు...!జిల్లాలో అధికారుల పర్యవేక్షణ కరువు...,!జిల్లా అధికారులు స్పందిస్తారా మౌనంగానే ఉంటారా....!తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పుట్ట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేస్తూ ఉంటుంది... అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి పాఠ్యపుస్తకాలను మొదట జిల్లా విద్య శాఖ ఆఫీసుకి తర్వాత మండలల్లో ఉండే ఎంఈఓ ఆఫీసులకు అందజేస్తుంది.... తరువాత ఎంఈఓ ఆఫీసులో నుంచి... గ్రామాలలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యని బట్టి పాఠ్యపుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుల గారికి పంపిణీ చేస్తారు... అన్ని గ్రామాలలో ఉన్నటువంటి పాఠశాలలకు పుస్తకాలు చేరిన తర్వాత... అక్కడి ఉపాధ్యాయులు విద్యార్థులకు వాటిని పంపిణీ చేస్తారు... కానీ ఇక్కడ కొంతమంది ఉపాధ్యాయులు ఆ ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి ఉచితమైన పుస్తకాలను... కొంతమంది బయట వ్యక్తులకి ఇవ్వటం జరుగుతోంది... కొత్త వాటిని బయట వ్యక్తులకు ఇచ్చి... వారి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకి క్రితం సంవత్సర విద్యార్థుల నుంచి తీసుకున్నటువంటి పాత పుస్తకాలను ఇస్తున్నారు...! జిల్లాలలో కొన్ని పాఠశాలలో ఇలాగే కొనసాగుతుంది...విద్యాశాఖ నుంచి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం దీనికి ముఖ్య కారణం....! కొన్ని పుస్తకాలను ఉచితంగా ఇస్తున్నప్పటికీ మరికొన్ని పుస్తకాలను డబ్బులకి అమ్ముకుంటున్నారు....! ఈ పుస్తకాలను ప్రైవేటు పాఠశాలలో వ్యతిరేకిస్తున్నాయి...! ప్రభుత్వం నుంచి ఏదైనా ఎంక్వైరీ జరిగితే మా పాఠశాలకు ఇబ్బంది కలుగుతుంది నీ ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను తీసుకున్నా తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేస్తున్నారు...! కానీ విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు...! ఈ పాఠ్యపుస్తకాల యొక్క వివరాలు తెలియాలంటే ఏ పాఠశాలకి ఎన్ని బుక్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు వాటి యొక్క లెక్కల్ని మొదట ప్రభుత్వం చూస్తూ....ఎన్ని విద్యార్థులకి ఇచ్చారు చూస్తే.... తప్పు చేసిన వారు దొరికిపోతరు...పాఠ్యపుస్తకాలు పక్కదారి పట్టకుండా నిజమైన అర్హుల నిరుపేద విద్యార్థులకు అందాలని విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ జరపాలని మా తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం తరపున కలెక్టర్ గారి నీ కోరుతున్నాను...!

## ఉద్యోగుల బదిలీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

**- స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 16 ( నిజం న్యూస్)జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ఆయన జిల్లాస్థాయి ప్రభుత్వ కార్యాలయాలకు మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు, ఖాళీల వివరాలు, బదిలీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు నాలుగేళ్ల పాటు ఒకే చోట పనిచేస్తున్నట్లయితే వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలని ఆదేశించారు. రెండేళ్లకు పైబడి విధులు నిర్వహిస్తున్న వారికి బదిలీ ఆప్షన్ ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలోని డి ఆర్ డి ఏ, జిల్లా పరిషత్, సాంఘిక సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, విద్యాశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఆసుపత్రి, రెవిన్యూ శాఖ, సర్వే ల్యాండ్ శాఖలకు మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న వారు, భర్తీ చేయాల్సిన ఖాళీ పోస్టులు, బదిలీ పై వెళ్లే ఉద్యోగుల వివరాలను ఆయా శాఖల జిల్లా అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. డిఎం సివిల్ సప్లై, నీటి పారుదల శాఖ, ఎస్సీ కార్పొరేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, సబ్ రిజిస్టర్, జిల్లా ట్రెజరీ, పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు సమీక్షకు హాజరు కాకపోవడంపై అదనపు కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సమీక్షకు హాజరుకాని ఆయా శాఖల జిల్లా అధికారుల నుంచి క్యాడర్ స్ట్రెంత్ వివరాల నివేదికను తెప్పించాలని కలెక్టరేట్ ఏవో నర్సింగరావు కు ఆయన సూచించారు. జోనల్, మల్టీ జోనల్ ల పరిధిలోకి వచ్చే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీవో నెంబర్ 80 ప్రకారం బదిలీలు, ఆప్షన్ల కు సంబంధించి కౌన్సిలింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కృష్ణమాచారి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సుదర్శన్, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో పావని, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, ఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు కుక్ కామాటి వాచ్ మెన్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీలు

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**



భద్రాచలం జూలై 16( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం:గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ వారి 80 జీవో ప్రకారము భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో, పనిచేయుచున్న జూనియర్ అసిస్టెంట్లు, డ్రైవర్లు,రికార్డ్ అసిస్టెంట్లు, నాలుగో తరగతి ఉద్యోగులు,కుక్, కామాటి, వాచ్ మెన్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీలు చేయడం జరిగిందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ తెలిపారు.మంగళవారం పిఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరములో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశానుసారం,అధికారుల కమిటీ నాలుగవ తరగతి ఉద్యోగుల కమిటీ సభ్యుల సమక్షంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న జూనియర్ అసిస్టెంట్లు, డ్రైవర్లు, రికార్డ్ అసిస్టెంట్, నాలుగో తరగతి ఉద్యోగులు, కుక్, కామాటి, వాచ్మెన్లకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 శాతం సిబ్బందికి బదిలీలు చేయవలసి ఉండగా 81 మందిని బదిలీ చేశామని, ఈ బదిలీల ప్రక్రియలో భార్యాభర్తలు,వికలాంగులు మెడికల్ పరంగా, వితంతు మహిళలకు ముందుగా ప్రాధాన్యత ఇచ్చి కౌన్సిలింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ బదిలీలలో జూనియర్ అసిస్టెంట్ లు15 మందికి 09 మందిని,రికార్డ్ అసిస్టెంట్లు 14 మందికి 09 మందిని, ఆఫీస్ సబార్డినేట్లు 24 మందికి15 మందిని,కుక్,కామాటిలు 34 మందికి గాను 19 మందిని వాచ్మెన్లు 16 మందికి గాను 12 మందిని డ్రైవర్లు 02 ఇద్దరికీ కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేశామని ఆమె తెలిపారు.ఈ బదిలీల ప్రక్రియ ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, సిబ్బంది అందరూ సంతృప్తి చెందేలా బదిలీలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఏ టి డి వో నరసింహారావు, చంద్రమోహన్, రాధమ్మ, పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది రమణమూర్తి, నారాయణ, రంగయ్య, అశోక్, సురేష్, శ్రీధర్ ,శేఖర్ ,రమణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో 1177 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం




వేములవాడ,జులై 16,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1177 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కుమారుని జన్మదినోత్సవం సందర్భంగా వేములవాడ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ శారద దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు అక్కుల సుశీల గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కుమారులు రవికుమార్, రామ్ కుమార్, శ్రీనివాస్ కుమార్ కూతుళు సుభాషిణి సునందిని సుహాసిని సునందిని కోడళ్ళు భూలక్ష్మి విజయలక్ష్మి రమాదేవి మరియు కుందన్ కుమార్ మరియు మనవాళ్లు మనవరాలు, జన్మదినోత్సవం సందర్భంగా వేములవాడ మరియూ హన్మకొండ. వాస్తవ్యులు టి. రాజేందర్ గారు శాశ్వత అన్నదాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు గారైన రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొట్టె మనోహర్, బండి చంద్రమౌళి, పొలాస రాజేందర్, పాత సంతోష్, డాక్టర్.కళా అశోక్, చల్లా సత్తయ్య, పసుల శ్రీనివాస్, గొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్నారని ముందస్తు సమాచారంతో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 16, ( నిజం న్యూస్)డీపీ ఈవో మల్కాజిగిరి సూచనల మేరకు ఏ ఈ ఎస్ మల్కాజిగిరి పర్యవేక్షణలో, మంగళవారం 16.07.2024 సాయంత్రం 05:40 పి ఎం ఎస్ హెచ్ ఓ ఉప్పల్ సిబ్బందితో కలిసి ఒరిస్సా బార్డర్లో నుంచి అక్రమంగా తీసుక వచ్చి హైదారాబాద్లో ఉప్పల్, నాచారం మల్లాపూర్ లో అమ్మకానికి తీసుక వస్తున్న గంజాయిని మాల బస్తి, భరత్ నగర్, ఉప్పల్ లో గంజాయిని అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులని పట్టుకున్నారు %ా%1: మహమ్మద్ అబ్దుల్ ముజీబ్ %ా/శీ%. ఇమమ్ముడిం, %=/శీ%. మాల బస్తి, భరత్ నగర్, ఉప్పల్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా %ఁా%2: ఏ. శంకర్ %ా/శీ%. సాంబయ్య, %=/శీ%. ధర్మపురి కాలనీ, ఉప్పల్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలి వాలా ఇంటిని తనిఖీ చేయగా (13.116) కేజీల గంజాయి, (1) మొబైల్ ఫోన్ మరియు హొండా డియో బైక్ %చీ. యా 07 జీవీ% 8639లి వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చెయ్యడం జరిగింది.

**కేసులో పాల్గొన్న అధికారులు,**
**1. బి. ముకుంద రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్**
**2. బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లి**
**3. శ్రీనివాసులు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్**
**4. పి. నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్**
**5. ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.**

## బాలాజీ పేట గ్రామంలో అంగన్వాడీ సెంటర్ బడి బాట కార్యక్రమం



బయ్యారం:జులై.16(నిజం చెపుతాం )బయ్యారం మండలం బాలాజీ పేట గ్రామంలో మంగళవారం నాడు అంగన్వాడి, ఆషా కార్యకర్తలు బడి బాట కార్యక్రమం నిర్వహించారు.టీచర్ సరోజ మాట్లాడుతూ... అంగన్వాడి బడి బాట ముఖ్య ఉద్దేశం... ప్రభుత్వం నుండీ పిల్లలకు లభించే పౌష్టిక ఆహారం సక్రమంగా అందించడం,పిల్లలను ప్రైవేటు బడిలకు పంపకుండా వుంచడం కోసమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బి సరోజ,వసంత ,పద్మ,సురాంబ,రాణి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని బస్టాండ్ ఏరియాలో ట్రాఫిక్ జామ్ కాకుండా.. పటిష్టమైన చర్యల కోసం అవగాహన




రామగుండం జులై 16, నిజం చెపుతాం.మంగళవారం రోజున గోదావరిఖని బస్టాండ్ చౌరస్తాలో.. ఏసీపీ జానీ నర్సింహులు మరియు ట్రాఫిక్ సిఐ రాజేంద్రప్రసాద్ వారి సిబ్బంది, అందరూ కూడా సంపూర్ణంగా ట్రాఫిక్ ట్రాఫిక్ నియంత్రణ మరియు ట్రాఫిక్ జామ్ కాకుండా.. చేపట్టు చర్యల గురించి పరిశీలించడం జరిగినది. రెగ్యులర్ కానిస్టేబుల్ తో పాటు, మరొక కానిస్టేబుల్ని అదనంగా నియమించుదామని ఏసీబీ తెలిపారు. ఆటో డ్రైవర్ల అందరికీ కౌన్సిలింగ్ ఇచ్చి వారి యొక్క ఆటోలను సక్రమ పద్ధతిలో పెట్టుకోవాల్సిందిగా.. మరియు అందరు యూనిఫామ్ ధరించవలసిందిగా పలు సూచనలు ఇవ్వడం జరిగినది. పట్టణ ప్రజలకు పోలీస్ విజ్ఞప్తి ఏమనగా మీరు టిఫిన్ సెంటర్ గాని చాయ్ కి గాని ఇతరత్రా సామాగ్రి కోసం వచ్చిన వారి యొక్క వాహనములని సక్రమ పద్ధతిలో పార్కు చేసుకోవాల్సిందిగా మనవి .మీరు సక్రమ పద్ధతిలో పార్కు చేసుకోట్లయితే ఫోటోలు తీసి ఫైన్లు వేయడం జరుగుతుంది. కాబట్టి ఆర్థికంగా మీరు ఇబ్బంది పడకూడదు అని మనవి.సీ ఐ ట్రాఫిక్, రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి కేటీర్ రూ 5లక్షలు



చెన్నరావుపేట జూలై 16(నిజం న్యూస్ )పదహారు చింతల్ తండలో ప్రేమోన్మాది దాడిలో గాయపడిన గిరిజన కుటుంబాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు పార్టీ తరపున ఐదు లక్షల సహాయంతో పాటు చదువు బాధ్యత తనదేనని చెప్పారు మానవ దృక్పథంతో బాధిత కుటుంబానికి 50 .లక్షలు అందించాలని విజ్ఞప్తి చేశారు దానికి పాల్పడిన నిందితులు నాగరాజును కఠినంగా శిక్ష%శీ%చాలని డిమాండ్ చేశారు

## వర్షాకాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు




రామగుండం జూలై 16 నిజం చెపుతాం.ఆర్ జీ -వన్ ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా హాస్పిటల్ డివై, డాక్టర్. ఆర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో.. జీడికే -11 ఇంక్లైన్ గని వద్ద కాంట్రాక్టు కార్మికులకు హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ,వైద్య పరీక్షలు చేయించుకున్నారు. తదానంతరం వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆరోగ్య అధికారి డాక్టర్. ఎన్. సుమన్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో అనారోగ్యాల బారిన పడకుండా, తీసుకోవలసిన జాగ్రత్తలు, వివిధ జ్వరాల వాటి లక్షణాలు, చికిత్స గురించి డాక్టర్ సుమన్ వివరించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ,నీరు నిలవకుండా.. చూసుకోవాలని సూచించారు. లేదంటే వీటి ద్వారా దోమలు ఎక్కువగా వృద్ధి చెంది వాటి ద్వారా చికెన్ గునియా, డెంగ్యూ వంటి వ్యాధులు, విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని వారు తెలిపారు. వర్షంలో బయటకి వెళ్లవలసి వచ్చినప్పుడు రెయిన్ కోట్ ,గొడుగు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తాజా పళ్ళు, కూరగాయలు బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలి అని ఆయన వారికి వివరించారు.

# హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి విశిష్టత

హిందువుల తోలి పండుగ తొలి ఏకాదశి విజూలై 17 (నిజం చెపుతాం న్యూస్): వైరా భద్రాద్రి కొత్తగూడెం ఆనందంతో పాటు ఆరోగ్యంహిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి ఈ పర్వదినంతోనే మన పండగలు మొదలవుతాయి వరసగా వినాయక చవితి,దసరా, దీపావళి,సంక్రాంతి పండగలు వస్తాయి హైందవ సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముంది దీన్ని 'శయనైకాదశి' అని,హరి వాసరం'పేలాల పండగ' అని కూడా పిలుస్తారు తొలి ఏకాదశి సందర్భంగాఈ పండగ విశిష్టత, పూజా విధానం గురించి తెలుసుకుందాంఒక ఏడాదిలో 24 ఏకాదశుల్లో వస్తాయి వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని 'తొలి ఏకాదశిగా'గా పిలుస్తారు పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే ప్రబోధినీ ఏకాదశి ఆయన తిరిగి మేల్కొంటాడు.ఈ నాలుగు నెలల్ని చాతుర్మాసాలుగా వ్యవహరిస్తారు తొలి ఏకాదశి నుంచి 4 నెలల పాటు చాతుర్మాసదీక్షను ఆచరిస్తారు ఈ నాలుగు నెలలు స్వామివారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణగాథ ఒకటి ప్రాచుర్యంలో ఉందిపూజకు పూజ ఆరోగ్యానికి ఆరోగ్యం .ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవించే కాలం కూడా ఇదే కాబట్టి ఈ కాలంలో ఆరోగ్య పరిరక్షణా నియమాలు ఆచరించాలి అందువల్ల ఈ కాలంలో పెద్దలు వ్రతాలు, పూజలు




ఆచరించాలని నిర్దేశించారు అంటే తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్య పరంగానూ మనకు మేలు చేస్తుందన్నమాటకృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు బ్రహ్మ వరంతో దేవతలను, రుషులను హింసించాడని మరో కథ ప్రాచుర్యంలో ఉంది ఆ రాక్షసుడితో శ్రీమహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి,అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించి,ఆ రాక్షసుణ్ని అంతం చేసిందట ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా తాను విష్ణుప్రియగా లోకంచేత పూజలు అందుకోవాలని కోరుకుందటనాటి నుంచి ఆమె'ఏకాదశి' తిథిగా వ్యవహారంలోకి వచ్చింది అప్పటి నుంచి సాధువులు,భక్తులు'ఏకాదశి' వ్రతం ఆచరించి విష్ణుసాయుజ్యం పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి అంబరీషుడు,మాంధాత, తదితర పురాణ పురుషులు ఏకాదశి వ్రతాన్ని ఆచరించినట్లు రుషులు చెబుతారు.ఏకాదశి పర్వదినాన ఏం చేయాలి?ఏకాదశి రోజున ఉపవాసం ఉండాలి ఆ రోజురాత్రంతా జాగరణ చేయాలి ఈ సమయంలో విష్ణుసహస్రనామ పారాయణ,విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం లాంటివి చేయాలి మరుసటి రోజైన ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి తొలి ఏకాదశి రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని చెబుతారు.తొలి ఏకాదశి నాడు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి అంతేకాకుండా మనకు జన్మనిచ్చిన పూర్వీకులను పండగ రోజున గుర్తు చేసుకోవడం మన బాధ్యత వాతావరణ పరిస్థితుల్లో మార్పు వచ్చే కాలం కాబట్టి మన శరీరం ఆరోగ్యపరంగా అనేక మార్పులకు లోనవుతుంది గ్రీష్మ రుతువు ముగిసిన తర్వాత వర్ష రుతువు ప్రారంభమయ్యే కాలంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి ఈ సమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుంది అందువల్ల ఈ రోజున ఆలయాల్లో,ఇళ్లలో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా వస్తోంది.శిష్టత

## ప్రభుత్వాలు మారినా..మారని మా బతుకులు..

**- ఏఐటీయూసీ లో చేరిన గ్రామ సంఘ సహాయకులు(విఓఏ ).**

**- సెర్ప్ లో పనిచేస్తున్న గ్రామ సంఘ సహాయకుల(విఓఏ) సమస్యలు పరిష్కరించాలి- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరటి ప్రసాద్ డిమాండ్.**

**- ప్రభుత్వాలు మారినా..మారని మా బతుకులు.!**

**- కనీస వేతన చట్టం అమలు చేయాలి**

**- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలి.**

,కరకగూడెం జులై 16 ( నిజం న్యూస్ ): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) లో ఎన్నో ఏళ్ల నుంచి పని చేస్తున్నటువంటి విఓఏ(గ్రామ సంఘ నాయకులు)ల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంది ఏ ప్రభుత్వం మారినా గ్రామ సంఘ సహాయకుల బతుకులు మారడం లేదు.వివరాలలోకి వెళ్తే ఈరోజు కరకగూడెం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రామ సంఘ నాయకులు(వివోఏ) యూనియన్ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్




పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మహిళలతో సంఘాలను ఏర్పాటు చేసి వారితో సమావేశాలు ఏర్పాటు చేసి పొదుపు సంఘాల ఏర్పాటు పాటుపడి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయుటలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నటువంటి వివోఏ ల బ్రతుకులు ఆర్థికంగా దిగజారిపోయాయి ఎందుకంటే వారు చేస్తున్న పనికి వారికి ఇచ్చే జీతానికి పొంతన లేకుండా పోయింది ఎన్ని ప్రభుత్వాలు మారిన వారి జీవితాల్లో వెలుగు నింపే జ్యోతి లేకుండా పోయింది. ఈ వివోఏ లదే కీలక పాత్ర ఉంటుంది అదే కాకుండా వీరికి ఆన్లైన్ పనులు కూడా అప్పుజెప్పడం జరుగుతుంది ఈ ఆన్లైన్ పనులు ప్రభుత్వం చేపించుకుంటుంది కానీ వారికి ఎటువంటి ఎటువంటి మొబైల్ ఫోన్లు గాని రీచార్జ్ గాని టిఏ,డిఏలు గాని ఇచ్చిన దాఖలాల లేవు వారి సొంత డబ్బులతోనే రీఛార్జ్ చేయించుకొని ఈ ఆన్లైన్ పని చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇన్ని పనులు చేస్తున్న వారికి ఇచ్చే జీతం మాత్రం 5000 రూపాయలు మాత్రమే ఈ రోజుల్లో పెన్షన్ తీసుకునే వాళ్లకే 4000 ఇస్తున్నారు కానీ గ్రామస్థాయిలో ఇంత కష్టపడి పనిచేస్తున్న వారికి ఇచ్చే జీతం మాత్రం 5000 ఈ జీతం తో కుటుంబ పోషణ ఎంత భారంగా మారుతుంది అనేది జగమెరిగిన సత్యం అందుకే కార్మికుల, శ్రామికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం అనే చట్టాన్ని రూపొందించారు. కానీ ఈ చట్టాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నాయి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వాల తీరు మార్చుకోకుండా ఇలాగే చేస్తే భవిష్యత్తులో ఉద్యమాలు చేసి మా హక్కులను కాపాడుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వేల్పుల మల్లికార్జున్, లక్ష్మీ కుమారి, గద్దం వెంకటేశ్వర్లు,బిక్షం, కరకగూడెం సిపిఐ మండల కార్యదర్శి సతీష్, కరకగూడెం గ్రామ సంఘ నాయకుల మండల అధ్యక్షురాలు ముత్యాల రమాదేవి,కలం సాంబమూర్తి, నర్సింగ్ వెంకన్న, గోగ్గల సురేష్, కొమరం పాపారావు, సామ్రాజ్యం, సునీత తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- వరదలపై అధికారులతో సమీక్షించిన ఆర్డిఓ దామోదర్ రావు**

భద్రాచలం జూలై 16 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గోదావరి వరదల సమయంలో ముంపునకు గురి అయ్యే మండలాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి, ప్రాణ నష్టం జరగకుండా సురక్షిత ప్రాంతాలకుతరలించడానికి గోదావరి ముంపు ప్రాంతాలలో విధులు నిర్వహించే అధికారులు తీసుకోవలసిన ప్రత్యేక జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. మంగళవారం నాడు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల స్పందన దళం సారథ్యంలో గోదావరి వరదల సమయంలోతీసుకోవలసిన జాగ్రత్తలపై, ఏడు మండలాల తాసిల్దారులు, సెక్టరల్ అధికారులు పోలీస్ శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలకు ముంపునకు గురి అయ్యే మండలాలు మరియు గ్రామాలలో వరదలు ఎక్కువైనప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జాతీయ విపత్తుల స్పందన దళం తరపున ఏడు మండలాలలో విధులు నిర్వహించే వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై మరియు అప్రమత్తంగా ఉండడానికి అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజలను వరద తాకిడికి గురికాకుండా చూడడానికి ఈ అవగాహన సదస్సులో సలహాలు ,సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. గోదావరి వరదలు గ్రామాలలో రాకముందే ముందు జాగ్రత్త చర్యగా తీసుకోవలసిన కార్యాచరణ మరియు వరదలలో గ్రామాలు మునిగితే తీసుకోవలసిన చర్యలపై ఈ విపత్తుల దళం అధికారులకు



సహాయ సహకారాలు అందిస్తారని ఆయన అన్నారు. వరద తాకిడికి గురి అయ్యే మండలాలలో ఈ అవగాహన సదస్సులు నిర్వహించడానికి సంబంధిత తాసిల్దారులు ప్రత్యేక తేదీలు నిర్వహించి గోదావరి వరదల విధులకు కేటాయించిన సిబ్బందిని ఎవరైనా సదస్సులో పాల్గొనే విధంగా చూడాలని ఆయన అన్నారు. ప్రజలు కానీ, పశు సంపద కానీ వరదల వల్ల నష్టపోకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నందున తప్పనిసరిగా జాతీయ విపత్తుల స్పందన దళం నిర్వహించే అవగాహన సదస్సులో వారు ఇచ్చే సలహాలు సూచనలను తూచా తప్పకుండా పాటించి మన యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ విపత్తుల స్పందన దళం కమాండర్ భూపేందర్ కుమార్ ,ఏడు మండలాల తాసిల్దారు ,సిఐలు, ఎస్సైలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్ని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

తొర్రూర్ జులై 16(నిజం న్యూస్) తొర్రూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ భవనం యందు మదర్ తెరిసా మండల సమాఖ్య 15వ వార్షిక మహాసభ మండల సమాఖ్య అధ్యక్షురాలు అనూష ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మండలంలోని మహిళలందరినీ ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలందరినీ కోటేశ్వరాలను చేయాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఇందిరమ్మ మహిళ శక్తి అనే కార్యక్రమాన్ని తీసుకొని ఆ కార్యక్రమం ద్వారా వివిధ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోని మహిళలందరినీ కోటేశ్వరరావు గా చేయడానికి సంకల్పించా సంకల్పించారని తెలియజేస్తూ, తదు అనుగుణంగా నియోజకవర్గంలోని మహిళలందరినీ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతూ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొంటూ వారు ఎల్లవేళలా తమను సంప్రదించవచ్చని తెలిపినారు అదేవిధంగా ఈ సందర్భంగా తొరూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘ సభ్యులకు 20 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను పంపిణీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సబ్ సిబ్బంది బ్యాంక్ అధికారులు, వివిధ గ్రామాల మహిళా సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## మానవత్వం పరిమళించిన వేళా



చేవెళ్ల, జూలై 16 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ ఆరీఫ్ ఓ ప్రైవేట్ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే రెండున్నర ఏళ్ల తన కూతురు అలిజా ఫాతిమా బ్రెయిన్ ట్యూమర్ సమస్యతో బాధపడుతున్న కారణంగా కుటుంబ సభ్యులు హైదరాబాద్ నగరంలోని గ్లేన్ ఫీల్డ్ మల్లారెడ్డి బ్రెయిన్ అండ్ హార్ట్ ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు ఆపరేషన్ చేశారు. ఆసుపత్రిలో ఇప్పటి వరకు ఇరవై తొమ్మిది లక్షల రూపాయల బిల్లు అయ్యింది. అప్పటికే కుటుంబ సభ్యులు తమ వద్ద ఉన్నటువంటి తొమ్మిది లక్షల రూపాయలను ఆసుపత్రి యాజమాన్యంకు చెల్లించారు. ఆసుపత్రిలో ఇంకా ఇరవై లక్షల రూపాయలు చెల్లించవలసి ఉండడంతో ఆ పేద కుటుంబ సభ్యులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న చేవెళ్ల సీనియర్ పాత్రికేయులు (ఆంధ్రప్రభ) బేగరి గోపాల్ సోషల్ మీడియా (వాట్సాప్ గ్రూప్) ద్వారా విషయాన్ని షేర్ చేశాడు. బాధిత పాప తండ్రి మహమ్మద్ ఆరీఫ్ కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా తోచిన సాయం చేసి, ఆ పాపకు పునర్జన్మను ప్రసాదించేలా మానవత్వం చాటాలని కోరారు. దీంతో సోషల్ మీడియాలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన నాయకులు, పాత్రికేయులు, ఇతరులు వెల్లువల సాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి, తమ వంతు సాయం చేసి, మనుషుల్లో మానవత్వం బ్రతికే ఉందని నిరూపించారు. బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న అలిజా ఫాతిమా పూర్తి ఆరోగ్యంగా త్వరితగతిన కోలుకోవాలని అందరూ కాక్షించారు. అదేవిధంగా ఇంకా ఎవరైనా సాయం చేయదలచిన 8919899983, 9989704383 నంబర్లకు ఫోన్ పే, గోగుల్ పే చేసి మానవత్వం చాటాలని కోరారు.

## బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, జూలై 16,(నిజం చెపుతాం)దశాబ్ది బోనాల ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేసే బోనాల చెక్కుల కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి లో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.శేరిలింగంపల్లి లోని శ్రీ విజయ గణపతి స్వామివారిని, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బోనాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,నిర్వాహకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.

# జాతీయ ఫైలేరియా నియంత్రణలో భాగంగా బోదవ్యాధి నివారణ కు వైద్యాధికారులకు ఒకరోజు శిక్షణ.

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్, బి ,కళావతి బాయ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై16,(నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణం లోని ఐఎంఏ భవనం నందు జాతీయ ఫైలేరియా నియంత్రణలో భాగంగా బోధ వ్యాధి నివారణ కొరకు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం కొరకు 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, వాటి ఉప కేంద్రాల సిబ్బంది, వైద్యాధికారులకు మంగళవారం సన్నాహక ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి ప్రారంబించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, ఫైలేరియా వ్యాధి ముఖ్యంగా మురికి నీటిలో పెరిగే క్యూలెక్స్ దోమ వల్ల ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుందని పరిసరాల పరిశుభ్రత మురుగునీరు నిల్వ ఉండకుండా చూడడం దోమలు పెరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని పూడ్చివేయడం, ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించి దోమల పెరుగుదలను అరికట్టాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలియజేశారు. ఫైలేరియా వ్యాధిని నియంత్రించడానికి తప్పకుండా డీఈసీ ట్యాబ్లెట్లుమింగించాలని అన్నారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ శిక్షణ జిల్లాలోని కోమట్లగూడెం,గంగారం,కొత్తగూడ,బయ్యారం, ముల్కనూరు, గంధంపల్లి, పీహెచ్సీలో పరిధిలోని వైద్యాధికారులకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు, హెచ్ఈఓస్, సూపర్వైజర్స్, ఎం ఎల్ హెచ్ పీ ల కి,ఒకరోజు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని సిబ్బంది అందరూ మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ కుమార్ జోనల్ మలేరియా ఆఫీసర్ పాల్గొని సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ మధ్యకాలంలో చేసిన సర్వేల ఆధారంగా ఫైలేరియా వ్యాధికి కారణమైన మైక్రోఫైలేరియా ఆనవాళ్లను ఐదు సంవత్సరాల పిల్లల్లో గుర్తించడం జరిగిందని, జిల్లాలో పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని, ప్రతి గ్రామంలో తేదీ 10-08-2024 నుండి 25-08-2024, వరకు డిఇసి టాబ్లెట్లను, ఆల్బెండజోల్, ఐవర్ మెక్టిన్, మింగించడం జరుగుతుందని, పేర్కొంటూ ముఖ్యంగా డీఈసీ టాబ్లెట్లు, రెండు సంవత్సరాలు లోపు పిల్లలకి ఇవ్వకూడదని, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ఇవ్వకూడదని, దీర్ఘకాలపు వ్యాధులు ఉన్న వారికి కూడా ఈ టాబ్లెట్లు ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో, డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు డిప్యూటీ డైరెక్టర్ మలేరియా, నాగయ్య అడిషనల్ డైరెక్టర్, ఎన్సీ వి బి డి సి ,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ శిరీష, హెల్త్ఎడ్యుకేటర్ పురుషోత్తం, కె.వి.రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, ఫాహీముద్దీన్,వైద్యాధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య గోదావరిఖని నిర్మాణం కోసం ప్రత్యేక విజన్




DEATH REPORT - RAMAGUNDAM MUNCIPAL CORPORATION

| CAUSE OF DEATH | 2019 | 2020 | 2021 | 2022 | 2023 | | LAST 5 YEARS | |
|---|---|---|---|---|---|---|---|---|
| ACCIDENTS + SUICIDES | 73 | 79 | 67 | 95 | 84 | | 398 | 7.2 % |
| ILLNESS | 715 | 764 | 671 | 622 | 541 | | 3313 | 60.1 % |
| NATURAL | 273 | 280 | 535 | 408 | 310 | | 1806 | 32.7% |
| | 1061 | 1123 | 1273 | 1125 | 935 | | 5517 | |

రామగుండం జులై 16, నిజం చెపుతాం.అమాయకంగా కనిపించే నా గోదావరిఖని లో చావులు అగమ్యగోచరంగా ఉంటాయి.అత్యధిక మంది తుదిశ్వాస ఒకేలా ఉంటుంది. నల్లని నా గోదావరిఖని కంట వెచ్చగా జారిన కన్నీటి బొట్లు ఎన్నో ... దశాబ్దాలుగా గుండెలు పిండేసే గుండె బాధితులు ఎందరో .. ఐదోతనం కోల్పోయిన తల్లులు - అమ్మ నాన్నలకు దూరమైన పిల్లలు .. ఎంతకాలం రాసుంటే అంతకాలం బతుకుతామనే వైరాగ్యం. తగ్గిపోతున్న గోదావరిఖని కార్మికుల ఆయుష్షు రేఖకు కొత్త ఉపిరినిద్దామనే సంకల్పం నాలో బలంగా ఉంది . ప్రతీ ఇంటిని వైద్య సిబ్బంది సందర్శించి రోగులను మరియు దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి , ప్రత్యేక ప్రణాళిక తో హెల్త్ క్యాంపులు నిర్వహించి వివిధ ఆరోగ్య పరీక్షలు చేసి,మందులు అందించి,అవసరమైతే ఆసుపత్రికి పంపించడం లాంటివి చేస్తూ ... హెల్త్ క్యాంపులు ఇక్కడ నిర్వహించడమే కాదు వారి ఆరోగ్యం బాగు అయ్యేంత వరకు చెయ్యి పట్టుకొని నడిపించాలన్నది నా ప్రయత్నం. ఒక వైపు వైద్య సేవలు అందిస్తూనే,మరో వైపు వారి జీవన విధానంలో తీసుకోవాల్సిన మార్పులు,ఆయా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన నివారణా చర్యలపై ప్రివెంట్ కేర్ మీద కూడా.. డాక్టర్లు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని బలంగా కోరుకుంటున్నాను.

# సీపీఐ మండల కార్యదర్శిగా బందు మహేందర్



తొర్రూరు జూలై 16(నిజం న్యూస్) తొర్రూరు మండలం కేంద్రంలోని లయన్స్ భవనులో నిన్న జరిగిన మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో నూతన కౌన్సిల్లో మరియు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది సిపిఐ తొర్రూరు మండల కార్యదర్శిగా బందు మహేందర్ , సహాయ కార్యదర్శిగా పెరబోయిన కిరణ్ కుమార్ లను సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ్ సారధి, తమ్మెర విశ్వేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొర్రూరు మండల కార్యదర్శిగా ఎన్నికవ్వడం చాలా సంతోషకరమని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కార్మికుల ప్రజా సమస్యల పైన పోరాటాలకు ప్రత్యేక పోరాటాలు నిర్వహిస్తామని స్థానిక, రాష్ట్ర, జాతీయ పిలుపుల మేరకు పని చేస్తూ ప్రజా పోరాటాలు ముందుంటామని మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మా ఎన్నికకు సహకరించిన నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

# కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడికి పాల్పడ్డ వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

**- సిరోలు గ్రామానికి చెందిన అడిగే నాగరాజు అతని కుటుంబ సభ్యుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**
**- వికలాంగుడి నైనా తనపై భౌతిక దాడి చేసిన వారిపై వికలాంగుల చట్టప్రకారం కేసు నమోదు చేయాలి.**
**- జిల్లా ఎస్పీకి బాధితులు ఫిర్యాదును అందజేశారు.**
**- బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న డిమాండ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 16,( నిజం న్యూస్). మహబూబాబాద్ జిల్లాలోని సీరియల్ గ్రామానికి చెందిన అడిగే నాగరాజు అతని కుటుంబం వికలాంగుడినైనా తనపై దాడి చేసిన ఆ కుటుంబం పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని, వికలాంగుల చట్ట ప్రకారం కూడా కేసు నమోదు చేయాలని మాందటి రాజేష్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీని కలిసినిందుతులనుచట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు చేసిన బాధితులు. సీరోల్ గ్రామంకు చెందిన అడిగే నాగరాజు అతని కుటుంబ సభ్యులుపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. వికలాంగుడి నైనా తనపై భౌతిక దాడి చేసిన వారిపై వికలాంగుల చట్టం ప్రకారం కేసు నమోదు చేయమహబూబాబాద్ జిల్లా ఎస్పీ ని కలిసి మాల కులం పేరుతో దుషిస్తూ ఇంటి మీదకి వెళ్లి భౌతిక దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులను అదేవిదంగా వికలాంగుడిని దుషిస్తూ భౌతిక దాడి చేసిన వ్యక్తిని ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం, అదేవిదంగా వికలాంగుల చట్టం ప్రకారం కఠినంగా సదురు వ్యక్తులను శిక్షించాలంటూ సీరోల్ బాధితులు ఫిర్యాదు చేశారు. సీరోల్ గ్రామంకు చెందిన అడిగే నాగరాజు కుటుంబంకు సంబందించిన వ్యక్తులు అధికార పార్టీకి చెందిన దొరల అండతో అదే గ్రామానికి చెందిన ఎస్సీ మాల కులానికి చెందిన మందడి రాజేష్ ని మాల లం.... మా దారికి కంచె వేసిన గొడవ నీకు ఎందుకురా నువ్వు ముదిరాజ్ ల కు పుట్టినవారా? అంటూ కర్రలు, గొడ్డలి తీసుకోని అసభ్యకర పదజాలంతో దుసిస్తూ, ఇంటి మీదకు వచ్చి భౌతిక దాడికి ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని అన్నారు. అదేవిదంగా వికలాంగుడు అయినా బెజ్జనబోయిన సైదులును కుంటి ల%శీ%.... అంటూ అతనిపై భౌతిక దాడి చేసి ఉద్దేశ్యపూర్వకంగా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులుపై చట్ట పరమైన చర్యలు వెంటనే తీసుకోవాలి. అని పోలీస్ అధికారులను బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న బాధితులు ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు అని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఘటనలకు సంబందించి పూర్తి విచారణ చేసి నిందుతులపై చర్యలు తీసుకోవాలి అని సంబందించిన పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇవ్వటం జరిగింది అని అన్నారు. ఈ సందర్బంగా బహుజన సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న మాట్లాడుతూ, మందడి రాజేష్ అనే వ్యక్తిని అడిగే నాగరాజ గతంలో కూడా మందడి రాజేష్ అనే వ్యక్తిని మాల కులం పేరుతో అసభ్య కరంగా దూసిస్తూ తనసొంతం వ్యవసాయం భూమికి నష్టం చేకూరుస్తూ భూమి కోల్పోయెలా ఎస్సార్ ఎస్పి కాలువ పోయేవిదంగా కుట్ర పూరితంగా చట్ట వ్యతిరేకంగా చర్యలకు పాల్పడటం జరిగింది. అని అన్నారు. బెజ్జనబోయిన సైదులు వికలాంగుడు తను దారి వెంట నారుమడికి నీళ్లు పెట్టడానికి వెళ్తుంటే దారి మధ్యలో అడ్డగించి కుంటి లం... నీకు దారి ఎక్కడిదిరా అంటూ నీకు దారి ఉంటే కాగితాలు తీసుకోనిరా అంటూ సంపుత నా కొడుకా అంటూ అతని కుడి చేతిపై కర్రతో భౌతిక దాడి చేయడం జరిగింది అని అన్నారు. భౌతిక దాడికి పాల్పడిన వ్యక్తి పై వికలాంగుల చట్టం ప్రకారం పోలీసులు చర్యలు తీసుకోవాలి. అని సీరోల్ పోలీస్ స్టేషన్ లో సంఘటనలు జరిగిన సుమారు పది రోజుల క్రితం బాధితులు ఫిర్యాదు చేశారు అని అన్నారు. కానీ స్థానిక పోలీస్ అధికారులు ఇప్పటి వరకు సదురు వ్యక్తుల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయలేదుఅనిఅన్నారు. అదేవిదంగా వికలాంగుల చట్టం ప్రకారం కేసు నమోదు చేయకుండా నిందుతులకు పరోక్షంగా సహకరిస్తు పోలీసు అధికారులు తమ విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు చాలా బాధాకరమని, చట్టవిరుద్ధమైన చర్యలు అని అన్నారు. జరిగిన ఘటనలకు సంబందించిన పూర్తి విచారణ చేయకుండానే సాక్షాలు చెల్లవని నిర్ధారణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సాక్షాలు ఏ చట్టం ప్రకారం ఎందుకు పనికి రావో సమాధానం చెప్పాలని స్థానిక పోలీస్ లను ప్రశ్నించారు. చట్టం ముందు అందరు సమానం అని చట్టం అందరికి సమానం రక్షణ కల్పిస్తుందని భారత రాజ్యాంగం చట్టాలు దిశా నిర్దేశం చేస్తున్నాయి అని అన్నారు. కానీ స్థానిక%శీ%గా ఉన్న అధికార రాజకీయ పార్టీలకు చెందిన దొరలకు సంబందించిన వ్యక్తులపై కేసులు పెడితే నిర్లక్ష్యంగావ్యవహరిస్తూ,పోలీస్ స్టేషన్ కు విచారణ చేయడానికి కూడా పిలువకుండా కేసులు కూడా నమోదు చేయడం లేదు అని అన్నారు. ఇతర పార్టీలకు సంబందించిన వ్యక్తులపై, సాధారణ వ్యక్తులుపై దొరలు ఒత్తిడి మేరకు వెంటనే విచారణ చేస్తూ తప్పు ఉన్నా లేకున్నా కేసులు నమోదు చేస్తూ పోలీస్ లు చట్టాన్ని పక్ష పాతదోరనితో ఏక పక్షంగా వ్యవహరిస్తూ చట్టాన్ని పోలీసులు దుర్వినియోగం చేస్తున్నారని ఇట్టి చర్యలను బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పూర్తిగా కండిస్తున్నామని అన్నారు. నిందుతులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ, అదేవిదంగా వికలాంగుల చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలనీ పిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్థానిక పోలీస్ లు తీసుకున్న చర్యలు శూన్యం అని అన్నారు. ఈ ఫిర్యాదుల పై ఇంతవరకు స్థానిక పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోలేదో బాధితులకు, ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్ని%శీ%చ్చారు. పోలీస్ అధికారులు నిర్లక్ష్యానికి ఈ కేసులు నిదర్శనం అని అన్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు వెంటనే స్పందించి చట్ట పరమైన చర్యలు తీసుకొనేలా చొరవ తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు . లేనిపక్షంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బాధితులకి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాము. అని అవసరమైతే ధర్నా కూడా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జనబోయిన సైదులు, మందడి రాజేష్,సహదేవ కమలాకర్, లింగన్న, నరేష్,మహేష్, శ్రీకాంత్,సంపత్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లావత్ తండా (మాధవపురం) లో ఘనంగా సిత్ల పండుగ వేడుక





మహబూబాబాద్ బ్యూరో జూలై 16 (నిజం న్యూస్) మహబూబాబాద్ మండల ఇస్లావత తండా (మాధవపురం) నందు మాజి సర్పంచ్ ఇస్లావత్ వెంకన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోడ కృష్ణ , మాజీ ఉప సర్పంచ్ రంగమ్మ రవి నాయిక ల ఆధ్వర్యంలో సిత్ల పండగను ఘనంగా నిర్వహించారు తండాలో ఉన్న అందరూ ఆడపడుచులు పాల్గొని మొక్కులు చెల్లించారు తండాలో గొడ్డు గోదా బాగుండాలని మొక్కినారు వర్షాలు సమృద్ధిగా కురావలని 7 గురు తల్లులను మొక్కినారు ఈ కార్యక్రమంలో తండా నుండి అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఇస్లావత్ లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు

# ముదిరాజ్ లను బీసీ(ఏ)లోకి పునరుద్ధరించాలి

**- తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు**

మహాదేవపూర్ (భూపాలపల్లి) జూలై 16 (నిజం చెపుతాం)ముదిరాజ్ లను బీసీ(ఏ) లోకి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముదిరాజ్ మహాసభనాయకులు మహాదేవపూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో, తహసిల్దార్ ప్రహల్లాద్ రాథోడ్ కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ ప్రాంతములో 2014 ఆగష్టు 18-19 తేదీలలో చేసిన సకుటుంబ సర్వే ప్రకారం తెలంగాణ జనాభాలో ఎక్కువ సంఖ్య కలిగిన జనాభాగా వెనుకబడిన తరగతులలో దాదాపు 1 మరియు మొత్తము జనాభాలో 13% నుండి 14%గా పేర్కొనబడినదనీ, ముదిరాజ్ జనాభాలో మత్స్యవృత్తి, తోటల పెంపకం,ఇతర వృత్తులపైన జీవనం కొనసాగిస్తున్నా మిగతా వారు ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికములో దుర్భరమైన జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. 2023 జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో "అభయహస్తం" లో హామీలు మా వర్గాలలో కొంత విశ్వాసాన్ని కలుగజేశాయని, ప్రభుత్వము అధికారములోనికి వచ్చి 6 మాసాలు పూర్తయిన సందర్భంగా మా సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. తెనుగోళ్లను బి.సి. "డి" నుండి బి.సి. ఏ. లోకి పునరుద్ధరణ చేసీ తక్షణమ్మే బీసీ ఏ. లోకీ మార్చడం జరగాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమస్యను రాష్ట్ర బి.సి కమీషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున కమిషన్ కు తగిన ఆదేశాలు జారీ చేసి, పై హామీని అమలు చేయాలని తెలిపారు. ముదిరాజ్ కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ ను ఏర్పాటును ప్రకటించినందున ధన్యవాదాలు తెలియజేశారు. చెరువులు,కుంటలపై, మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరు చేసి,75% సబ్సిడితో పథకాలు చేపట్టాలి, మరియు తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ను ఏర్పాటు చేసి, నిధులుకేటాయించాలని, దానికి ఒక ముదిరాజ్ ను మాత్రమే చైర్మన్ గా నియమించాలన్నారు. తెనుగు/ముత్తరాశి/ముదిరాజ్, ఐన మేము వెనుకపడి ఉన్నామని అందువల్ల అభయహస్తంలో పేర్కొన్న పై నాలుగు హామీలతో పాటు ఈ క్రింది వాటిని కూడా ముదిరాజ్ ల అభివృద్ధి కోసం పరిగణలోకి తీసుకోవాలని,తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటీవ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలక మండలిని నియమించాలని,50 సంవత్సరములు నిండిన చేనేత కార్మికులకు, గౌడ కులస్తులకు ఇచ్చినట్లుగానే మత్స్యకారులకు కూడా ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. విద్యలో ఎంతో వెనుకబడి ఉన్న కారణముగా ముదిరాజుల కోసం ప్రభుత్వము ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100% మత్స్యకారులకు చేరే విధముగా పంపిణీ చేసి, లేదా దానికి సమానమైన నగదును సొసైటీలకు అందచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర కార్యదర్శి అశోక్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గడ్డం స్వామి,సదయ్య, రాజమౌళి, గడ్డం దుర్గయ్య, తిరుపతి , జాడి గట్టయ్య,జోడు శ్రీనివాస్, రమేశ్,సీనియర్ జర్నలిస్ట్ రేగుల భాస్కర్ ముదిరాజ్. అధిక సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# కురవిలో నూతన బస్టాండులో సిసి రోడ్డుని నిర్మించాలి






**- నూతన బస్టాండ్ లో విద్యుత్ కాంతి,మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలి.**
**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు.**

కురవి,నిజంచెపుతాం,జూలై,16:మంగళవారం ఎస్ఎఫ్ఐ కురమండలి కమిటీ ఆధ్వర్యంలో. మండల కేంద్రంలో ఉన్నటువంటి నూతన బస్టాండ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ....గత కొన్ని సంవత్సరాలుగా అందుబాటులోకి రాని బస్టాండు. సంబంధిత అధికారులు స్పందించి,పది రోజుల క్రితమే అందుబాటులోకి తెచ్చినారు. కానీ నిన్న,మొన్న కురిసిన వర్షానికి బస్టాండ్ బురదమయంగా మారిపోయి కొన్ని బస్సులు కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులకు గురికాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. కావున విద్యార్థులు,స్కూళ్లకు,కాలేజీలకి పోయే సందర్భంలో విద్యార్థులు మరియు సామాన్య ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరియు బస్సులు గుడి సెంటర్లో ఆగడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి,ట్రాఫిక్కు అంతరాయం జరుగుతున్నది. కావున నూతన బస్టాండ్ కు తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వతమైన పరిష్కారం చేయవలసిందిగా అధికారులను కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొలిపాక వీ ం ం ద ం . , న ా య ం క ు ల ు శరత్,కార్తీక్,వినయ్,ప్రవీణ్,రవీందర్,అనిల్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు..

# 108 నియోనేటల్ వాహనం యొక్క అవగాహన కార్యక్రమం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 16(నిజం న్యూస్ )భూపాలపల్లి లోని సింగరేణి హాస్పిటల్ సూపరింటెండ్ డా.పద్మజ మేడం గారిని భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ కలిసి వారికి నూతనంగా ఏర్పాటు చేసినటువంటి నియోనేటల్ వెహికల్ మరియు పార్థివ వాహనం గురించి అవగాహన కల్పిస్తూ మరియు నియోనేటెల్ వాహనం గురించి వివరిస్తూ పుట్టిన శిశువు నుండి మూడు సంవత్సరాల వయసు ఉన్న పిల్లల వరకు ఏదైనా అత్యవసర చికిత్స కోసం లోవర్ హాస్పిటల్ నుండి హైయర్ హాస్పిటల్ కి నియోనటల్ వెహికల్ ఉపయోగించుకోవాలని సింగరేణి హాస్పిటల్ వారికి తెలియజేయడం జరిగింది. అత్యవసర ప్రాథమిక చికిత్స అందిస్తూనే హైఏర్ హాస్పిటల్ లో చేర్చే వెసులుబాటు ఉంటుంది అని భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ తెలియజేయడం జరిగింది. ఇందులో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సతీష్ మరియు పైలెట్ రాజశేఖర్ పాల్గొన్నారు.



# స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి




**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్.కార్యదర్శి వెలుగు శ్రావణ్.**

బయ్యారం:జులై.16.(నిజం చెపుతాం )ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించడం జరిగింది. విద్యార్దులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షుడు మాగం లోకేష్, కార్యదర్శి వెలుగు శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాలల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించడానికి విద్యార్దులకు పిడీ ని నియమించాలని డిమాండ్ చేశారు. కళాశాల ఆవరణలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విదంగా ప్రభుత్వ జూనయర్ కళాశాలలో దూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్దులకు మద్యాహ్న భోజనం లేకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యాహ్న భోజన పతకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేష్,వికాస్, ఉదయ్, ప్రదీప్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రిన్సిపాల్ గారికి సన్మానించిన పేరెంట్స్ కమిటీ



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జులై 16(నిజం న్యూస్):-తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల నారాయణఖేడ్ కు నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ లింగారెడ్డి గారికి సన్మానించడం జరిగింది.కష్టకాలంలో ఉన్న ఈ గురుకులంను మీరు సరైన గాడీలో పేట్టి మా పిల్లలకు న్యాయం చేయాలని మేము కోరగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మీ కష్టాన్ని వమ్ము చేయకుండా ఈ హాస్టల్ ని తిర్చిదిద్ది, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి నావంతు కృషి చేస్తానని,మీ సాహయ సాకారాలు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ బంగారాజు, నర్సాపూర్ శంకర్,సంజీవ్, నర్సింహులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

**- స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి**



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిది జులై (16) నిజం చెపుతాం నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం పరిధిలో నారాయణ ఖేడ్ మార్గం లో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు డ్రంకెన్ డ్రైవ్ కేసు లు నమోదు చేయడం జరిగిందని సిర్గాపూర్ ఏస్ ఐవెంకట్ రెడ్డి తెలిపారు.డాక్యుమెంట్స్ లేని కారణంగా అట్టి వాహనాలను సీజ్ చేసాం. మరియు .మండల ప్రజలకు ముక్య గమనిక, ఎవరైనా మద్యం సేవించి బండి నడిపిస్తే జైలు కు పంపించడం జరుగుతుందని ఎవరు కూడా తాగి నదిపియవద్దని ఏదైనా జరగరానిది జరిగితే తమ కుటుంబానికి కి గానీ,తన కు గానీ ఇబ్బంది అవుతుందని , అదేవిధంగా ఆర్.సి లైసెన్స్, ఇన్సూరెన్స్ కూడా తప్పక కలిగివుండాలి. ఇది ఏ ఒక్కటి లేకున్నా వాహనం సీజ్ చేస్తాం అని ఎస్ఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## మహిళలపై జరిగే నేరాలపై అవగాహన

**- మహిళ ఉద్యోగస్తులు వేధింపులకు గురైతే షీ టీం పోలీసులకు సమాచారం ఇవ్వాలి.**




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 16 (నిజం న్యూస్)జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళ సాధికారత కేంద్రంలో సోమవారం షీ టీం పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో మహిళల పై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగరీత్యా వారు పని చేస్తున్న దగ్గర మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన, లైంగిక వేధించిన, సోషల్ మీడియా ద్వారా ఫోటోలను మార్ఫింగ్ చేసి వేధించిన, వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ లో అసభ్యకరంగా మెసేజ్లు చేసిన, మహిళ ఉద్యోగుల తో అసభ్యకరంగా ప్రవర్తించిన అట్టి వ్యక్తుల సమాచారం షి టీమ్ పోలీసులకు సెల్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని షి టీమ్ పోలీసులు బాలరాజ్ తెలిపారు. అట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో జిల్లా పరిధిలో షి టీమ్ పోలీసులు పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బలరాజ్, సమీన, చెన్నయ్య, భరోసా టీమ్ రాధిక, దేవి మహిళా సాధికారత సంస్థ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఖాసీం సాబ్ సవారీ ఊరేగింపు



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 16 (నిజం న్యూస్) నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో మొహరం భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. ఆదివారం రాత్రి మొహర్రం సందర్భంగా ఖాసీం సాబ్ సవారీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.సవారీ సందర్భంగా భక్తులు అర్ధరాత్రి వరకు ఉత్సాహంగా కుల మతాలకు అతీతంగా కేరింతలు కొడుతు అలాయి ఆడారు.అలాగే మహిళలు ఖాశీం సాబ్ ను కీర్తిస్తూ పాటలు పాడుతూ బొడ్డెమ్మ లు ఆడారు.గురువారం తెల్లవారుజామున పూలతో విశేషంగా అలంకరించిన ఖాషీం సాబ్ సవారీ పిరును సాహెబ్ ఖాసిం మోసి గ్రామవీదుల్లో ఊరేగించి మసీదుకు చేర్చారు.పీరును తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

# విలేకరులు ట్రేడ్ యూనియన్ లపై అవగాహన పెంచుకోవాలి

**- టియుడబ్ల్యూజె అధ్యక్షులు విరాహత్ అలీ**
**- మీడియా అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల సమస్యలపై లోతైన అధ్యయనం జరుగుతోంది**
**- త్వరలోనే ఆరోగ్య కార్డులు**
**- ఇళ్ల స్థలాల సమస్యలకు త్వరలో పరిష్కారం**
**- అంగట్లో దొరుకుతున్న అక్రిడిటేషన్లను అరికట్టాల్సింది మన బాధ్యతే,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 16,( నిజం న్యూస్ )విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ లపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ సూచించారు. మంగళవారం యూనియన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శాఖ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే జర్నలిస్టుల పక్షాన పోరాటం చేస్తున్న కే.శ్రీనివాస్ రెడ్డి కి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ఆశాజనకంగా ఉందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా విలేకరుల సమస్యలపై నిత్యం చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ వైఫల్యం వల్ల ఆరోగ్యకారులు లేకపోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల, జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా జర్నలిస్టులతో నగరంలోనే మేడ్చల్ జిల్లా పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇప్పటికే జిల్లా కమిటీ తమ దృష్టికి తీసుకువచ్చిందని విరహత్ అలీ తెలిపారు. వీటి పరిష్కారానికి మీడియా అకాడమీ చైర్మన్ తో చర్చించి పరిష్కార మార్గం చూపిస్తామని స్పష్టం చేశారు.

**టియుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం...**

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోడుప్పల్ కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఒకటవ తరగతి విద్యార్థినిపై డాన్స్ టీచర్ లైంగిక దాడిని ఖండించిన డాక్టర్ శిల్పారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 16, ( నిజం న్యూస్) సోమవారం బోడుప్పల్లో కిరణ్ అంతర్జాతీయ పాఠశాలలో డాన్స్ టీచర్ గా పని చేస్తున్న వ్యక్తి ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని పై లైంగిక దాడిని జరిగిన విషయాన్ని మంగళవారం బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి పాఠశాలలో పర్యటించి పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల రక్షణకై ఉండాల్సిన సిసి కెమెరాలు సెక్యూరిటీ గాని ఉండకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు.ఆడపిల్లల విషయంలో తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు కూడా పాఠశాల యాజమాన్యం తీసుకోకపోవడంతో నే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని... ఇటువంటి సంఘటనలు ఇకపై జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాలు తప్పనిసరి చేసి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని పోలీస్ స్టేషన్ల ద్వారా సమీక్షించాలని డిమాండ్ చేశారు..ఇదివరకే గత ప్రభుత్వంలో బంజారాహిల్స్ లో ఇలాంటి సంఘటన జరిగిందని.. ఇకపై జరగకుండా ఈ ప్రభుత్వం అయినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి బాధ్యున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇకపై ప్రైవేట్ పాఠశాలల్లో తల్లిదండ్రులతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆ కమిటీ ద్వారా పిల్లలకు సంబంధించిన సమస్యలను వెంటనే స్కూలు యాజమాన్యాలకు చేరవేసేలా ఉండాలని.. పాఠశాలలో పిల్లలతో నేరుగా పనిచేసే స్పోర్ట్స్ మరియు డాన్స్ వంటి టీచర్లను ఎంపిక చేసే ముందు వారి వ్యక్తిగత వివరాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని. పిల్లలు డాన్స్, ఆటలు ఆడే ప్రదేశాలలో పాఠశాల యాజమాన్యం అబ్జర్వర్లను ప్రత్యేకంగా నియమించాలని అప్పుడే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటాయని అన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి



వెల్గటూర్ జులై 16(నిజం చెపుతాం ) ఉమ్మడి వెల్గటూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పిట్టల రాయమల్లు 42, వ్యక్తి గతంలో ఉపాధి నిమిత్తం సింగపూర్ దేశం కి వెళ్లి పది సంవత్సరాలు ఉండి ఇంటికి వచ్చి పంచర్ షాప్ పెట్టుకొని పనిచేసుకొని జీవిస్తున్నాడు.. రాయమల్లు యొక్క తండ్రి పిట్టల లక్ష్మయ్య గత పది సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడు. అతని తల్లి మానసిక పరిస్థితి సరిగా ఉండదు. వారి యొక్క తల్లిదండ్రుల పరిస్థితి గురించి రాయమల్లు తరచు ఆలోచిస్తూ మానసికంగా బాధపడుతూ ఉండేవాడు ఇంట్లో ఒకడే ఉంటూ తనతో తానే మాట్లాడుకుంటూ నాకు ఎవరూ లేరు అనుకుంటూ తన భార్యతో చెబుతూ బాధపడుతూ ఉండేవాడు మంగళవారం ఉదయం రాయమలు నిద్రలేచి భార్య అయిన స్వరూప నిద్రలేపగా స్వరూప వెళ్లి బయట పనిచేసుకుంటుండగా రాయమల్లు ఇంటి లోపలికి వెళ్ళినాడు. ఆ తర్వాత స్వరూప వెళ్లి ఇంట్లో చూడగా ఉదయం 6:15 నిమిషాలకి ఇంటిలోని ఫ్యాన్ కి నైలన్ త్రాడుతో రాయమల్లు ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు కీర్తన 10 సం. ప్రణితి 4 సం.ఉన్నారు. మృతుడి భార్య పిట్టల స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు...

## రైతు రుణమాఫీ,విడుదల చేసిన జీవో ఒట్టి మాటే-వైయస్సార్

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతులకు భేషరతుగా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలే**
**- రైతులకు రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ చేస్తామని ఆదేశించడం దుర్మార్గమైన చర్య**
**- మీరు ఏదైతే క్యాట్ జీవో తేదీ 12/ 12 /2018 అని చెప్పారు అది కాకుండా తెలంగాణ రాష్టం ఏర్పడిన తేదీ నుండి 02/06/2024 తేదీని పరిగణంలోకి తీసుకొని రుణమాఫీ చేయగలరు**
**- గత పది సంవత్సరాల నుండి తెల్ల రేషన్ కార్డులు జారీ చేయనందున రైతుల కుటుంబాలలో ఒకే ఒక్కరికి రుణమాఫీ ఒకే ఒక్కరికి రుణమాఫీ చేస్తామనటం సరికాదు**
**- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం మేరకు ఎటువంటి షరతులు విధించకుండా రైతులకు రుణమాఫీ చెయ్యాలి**
**- రీ షెడ్యూల్ చేయించుకున్న రైతులకు కూడా రుణమాఫీ చెయ్యాలి**
**- లేకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే మీ ప్రభుత్వాన్ని కూడా కర్రు కాల్చి వాత పెట్టడం కాయం,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 16, ( నిజం న్యూస్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ విధివిధానాలపై,జీవో విడుదలపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతులకు భేషరతుగా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చెయ్యాలనిరైతులకు రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ చేస్తామని ఆదేశించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.మీరు ఏదైతే క్యాట్ జీవో కింద తేదీ 12/ 12 /2018 అని చెప్పారో అది కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తేదీ నుండి 02/06/2024 తేదీని పరిగణంలోకి తీసుకొని రుణమాఫీ చెయ్యాలని.గత పది సంవత్సరాల నుండి తెల్ల రేషన్ కార్డులు జారీ చేయనందున రైతుల కుటుంబాలలో ఒకే ఒక్కరికి రుణమాఫీ ఒకే ఒక్కరికి రుణమాఫీ చేస్తామనటం సరికాదు అన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం మేరకు ఎటువంటి షరతులు విధించకుండా రైతులకు రుణమాఫీ చెయ్యాలని.రీ షెడ్యూల్ చేయించుకున్న రైతులకు కూడా రుణమాఫీ చెయ్యాలి లేకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే మీ ప్రభుత్వాన్ని కూడా కర్రు కాల్చి వాత పెట్టడం కాయం మీడియా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కప్పర గళ్ళ కరుణాకర్, రాష్ట్ర నాయకులు గొంగల్లా బాలేష్, పోచారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండె నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరారెడ్డి, ఉపాధ్యక్షులు చామకూర సత్యనారాయణరెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ యువమోర్చా అధ్యక్షులు విక్రాంత్ రెడ్డి, బిజెపి నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు,

## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 16,( నిజం న్యూస్)మంగళవారం చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది,అనంతరం కేటీఆర్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దంపతులతో మాట్లాడుతూ మన ప్రభుత్వం లేదని బాధపడాల్సిన అవసరం లేదని అనునిత్యం ప్రజలతో ప్రజా సంబంధాలు మెరుగు పరుచుకుంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందాలని అన్నారు, కేటీఆర్ ని కలిసిన వారిలో ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,శ్యామ్ తదితరులు ఉన్నారు,

## ప్రభుత్వ న్యాయవాదిగా విగ్నేశ్వర్ రెడ్డి



**- వేం నరేందర్ రెడ్డి ని కలిసిన పరమేశ్వర్ రెడ్డి, విఙ్ణేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 16,( నిజం న్యూస్ ) రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోదరుడు మందుముల విఙ్ణేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు.విఙ్ణేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిగా హైకోర్టులో సేవలు అందించనున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి మందుముల విఙ్ణేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి తనకు గొప్ప అవకాశం ఇచ్చారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు విఙ్ణేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా, ప్రభుత్వ నిర్ణయాలకు కట్టుబడి పని చేస్తానన్నారు.

## రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చెయ్యాలి

**- ఎన్నికల ముందు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని మాటిచ్చారు.**
**- తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్.**



సంగారెడ్డి నిజం చెపుతాం జులై 16ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాశక్తి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రైతు రుణా మాఫీ విషయంలో ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ చేస్తమనడం సరైంది కాదని,ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని అందరూ బ్యాంక్ లో అప్పు తెచ్చుకోండి అని చెప్పి ఇప్పుడేమో రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ చేస్తామని చెప్పడం సరైంది కాదని, పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో పన్నెండు లక్షల మందికి రేషన్ కార్డులు జారీ కాలేదు. వారంతా పేద,మధ్యతరగతికి చెందిన కుటుంబాలకు చెందిన వారు.వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేసి ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలుపుకోవాలని లేని పక్షంలో ప్రజలు తిరుగుబాటు చేస్తారని ఆయన అన్నారు.అంతే కాకుండా రైతుల పక్షాన తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అసెంబ్లీ ముట్టడి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్,రాష్ట్ర కార్యదర్శి వీరేష్,జిల్లా అధ్యక్షులు రవి,ఇంచార్జి బ్రహ్మచారి,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రషీద్ పట్టణ అధ్యక్షులు పవన్ తదితరులు పాల్గొన్నారు.